# మిత్రుల మిషనరీ సమాచారం

fmpb

Volume 15 Issue 4 ఏప్రిల్ 2025


## సిలువ వద్దకు మరింత దగ్గరగా




క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు. గలతీ 5:24

# ప్రథమ పంక్తి

## సిలువ పాదాల చెంత



1820 మార్చి 24 వ తారీఖున న్యూయార్క్ మహానగరంలోని బ్రూస్టర్ నందు జన్మించిన ఫ్యాన్నీ క్రాస్బీ, హార్వర్డ్ విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుల సంతతికి చెందిన వ్యక్తి. కంటి సంబంధిత మెరుగైన వైద్యం పొందలేని కారణంతో కంటి చూపు కోల్పోయిన ఈమె,రక్షణానంతరం ఎన్నో వేల అద్భుత క్రైస్తవ కీర్తనలు రచించి ప్రఖ్యాతి పొందారు. రక్షించబడడానికి ముందు, ఎన్నో సంవత్సరాలు పాటు విశ్వాసం గురించిన అనేక ప్రశ్నలతో తలమునకలవుతూ ఉండేది, ఫ్యాన్నీ.

ఒకరోజు ఆమె ప్రియ స్నేహితురాలైన థియోడార్ క్యాంప్, ఆమెను ఒక ప్రార్థనా కూడికకు ఆహ్వానించింది. మొదట్లో అందుకు ఆమె కొంచెం తటపటాయించినప్పటికీ, ఆరోజు రాత్రి చనిపోతున్న తన స్నేహితుడు ఒకతను ఫ్యాన్నీకి కలలో కనబడి- “పరలోకంలో నీవు నన్ను కలుస్తావా” అని ప్రశ్నించాడు. అందుకు బదులుగా ఫ్యాన్నీ దేవుని చిత్తమైతే కలుస్తాను అని చెప్పింది”. ఇదే మాటను ఆమె చనిపోతున్న తన నానమ్మ గారితో కూడా చెప్పిన సంగతి ఆమె హృదయంలో ప్రతిధ్వనించింది. ఆ కలలోని స్నేహితుడు, పరలోకంలో తన్ను కలుస్తాననే మాటను నిలబెట్టుకోమని చెప్పడం, ఆమెకు పదేపదే జ్ఞప్తికి వస్తూ ఉంది.

ఆరోజు తెల్లవారగానే ఫ్యాన్నీ తన స్నేహితురాలితో కలిసి ప్రార్థనా కూడిక వెళ్లడం జరిగింది. ఆ ప్రార్థన కూడికల మూడు రోజుల్లో, వేర్వేరు దైవ సేవకులు ఆమె కొరకు ప్రార్థించారు. ఆయినా ఆమెలో ఎటువంటి మార్పు రాలేదు. మూడవ రోజున దేవుని బలిపీఠం వద్ద ప్రార్థించినా ఆమెలో ఏ మార్పూ కలుగలేదు. అయితే, గాయక బృందం వారు “ఎట్ ద క్రాస్, ఎట్ ద క్రాస్ వేర్ ఐ ఫస్ట్ సా ది లైట్” (సిలువ చెంతనే, సిలువ చెంతనే నేను మొదట వెలుగు కంటిని) అనే కీర్తనని పాడుతూ ఉండగా, ఆమె ఒక్కసారిగా “హల్లెలూయ” అని బిగ్గరగా ఏడ్చి, రక్షణ పొందింది. రక్షించబడిన తరువాత ఆమె వేలాది (5500-9000) క్రైస్తవ కీర్తనలను రచించింది. వాటిలో ఎక్కువ శాతం- సిలువ, ఆత్మల రక్షణ నేపథ్యంలోనే వ్రాయటం జరిగింది.

ఫ్యాన్నీ, ఎన్నడూ భౌతికంగా సిలువను చూడకపోయినప్పటికీ, విశ్వాసం అనే కన్నులతో సిలువ ఇచ్చే రక్షణానుభవాన్ని స్థిరంగా పొందుకుంది. క్రీస్తు చిందించిన రక్తం మరియు సిలువ శక్తి ఎన్నడూ వృధా కాదు అనే సత్యాన్ని ఫ్యాన్నీ గాధ మనకు తెలియజేస్తుంది. ఫ్యాన్నీ జీవితం వలె, వేలామంది జీవితాలను మార్చగల శక్తి సిలువకు ఇంకా ఉంది. ఎప్పుడైతే మనం సిలువ చెంతకు చేరతామో, అప్పుడు మనం కూడా లోతైన మార్పును అనుభవించగలుగుతాం.

శ్రమలకాల తరుణంలో, మనం తరచుగా సిలువ యొక్క విశిష్టత గురించి ధ్యానిస్తూ ఉంటాం. అయితే, మనం సిలువ చెంతకు ఎంత దగ్గరగా వచ్చాం? అలా దగ్గరగా రాకుండా చేసే అడ్డుబండలు మనకు ఏమున్నాయి? మనలోని ఏ పాపభరిత భారాలు సిలువ చెంతకు మనం వెళ్లే మార్గానికి అడ్డుబండలుగా నిలుస్తున్నాయి?. గలతీ 5:24లో మనం - “క్రీస్తు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోనూ సిలువ వేసియున్నారు” అని చూడగలం. క్రీస్తు, లోకంపైన సాతానుపైన శరీరాశలపైనా విజయం సాధించాడు. అసలు సిలువ అంటేనే విజయానికి చిహ్నం. క్రైస్తవులమైన మనం సిలువ చెంతకు చేరాలి, మనల్ని కృంగదీస్తున్న పాపభరిత భారాల్ని- ఈ ప్రాపంచిక మోహాల్ని, స్వార్థ ప్రియత్వాన్నీ శరీరయిచ్ఛలను అనుదినం ఆ సిలువ వద్ద సిలువ వేయాలి. అలా చేయగలిగినప్పుడు క్రీస్తు సిలువ ద్వారా అందుబాటులో ఉంచిన జయజీవితాన్ని మనం కూడా వారసత్వంగా పొందగలం.

నీ హృదయంలో నీవు ఎంతటి భారాన్ని మోస్తున్నావో కదా! ఆ భారాన్ని సిలువ పాదాల చెంత పెట్టు, దేవుని కృపలో విశ్రాంతి తీసుకో! అలాగే, శాంతి సమాధానాలు లేక తిరుగులాడుతున్న అనేక మందిని మనం సిలువ మార్గంలోనికి నడిపిద్దాం!

– మెర్సీ సెల్విన్, సమాచార విభాగం

దేవుడు మనయెడల తన
ప్రేమను వెల్లడిపరచుచున్నాడు.
ఎట్లనగా మనమింకను
పాపులమై యుండగానే క్రీస్తు
మనకొరకు చనిపోయెను.
రోమా 5:8

దేవుడు, మన విమోచనార్థం
సిలువ యొద్ద తన హృదయాన్ని
రక్తమాంసాలతో చుట్టి
మేకులతో కొట్టడానికి
వదిలేశాడు. - ఇ. స్టాన్లీ జోన్స్

సిలువను గూర్చిన వార్త,
నశించుచున్న వారి
కి వెఱ్ఱితనము గాని
రక్షింపబడుచున్న మనకు
దేవుని శక్తి. 1 కొరింథీ 1:18

నీవు సిలువపై చూసినప్పుడే,
యేసుకు ఒక్క ఆత్మ ఎంత విల
ువైందో నీకు తెలుస్తుంది.
- మదర్‌థెరిస్సా

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



వ్యక్తిగతంగా..

క్రీస్తు లో నాకు ప్రియులైన మీ అందరికీ మన ప్రభువు రక్షకుడైన యేసుక్రీస్తు వారు నామంలో శుభాలు తెలియజేస్తున్నాను.

సర్వశక్తిమంతుడైన దేవుని చిత్తం, ఆయన దైవిక నడిపింపుల ప్రకారం ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక అవ్వడం ద్వారా మీ అందరి గౌరవాభిమానాలకు పాత్రుడినయ్యానని నేను భావిస్తున్నాను. ఈ విజయాన్ని నేను నా వ్యక్తిగత విజయంగా కాక, మన అందరి సమిష్టి విజయంగా భావిస్తున్నాను. దేవుని పిలుపు, చిత్తాల ప్రకారమే మిషనరీ పరిచర్యలో భాగమైన ఈ బాధ్యతాయుత పదవిలో నిలబడ్డానని నేను స్థిరంగా నమ్ముతున్నాను. 2 దిన 2:11 లో- "యెహోవా తన జనమును స్నేహించి నిన్ను వారి మీద రాజుగా నియమించి ఉన్నాడు" ను గుర్తు చేసుకుంటూ.. కృతజ్ఞతతో నిండిన హృదయంతో, లోతైన దీక్షతో ఈ బాధ్యతను స్వీకరించి, మన ప్రభువువైన దేవుని శక్తి బలాల పై విశ్వాసం ఉంచుతూ, ఘనంగా ఆయనకూ మన సంస్థకు, దేశానికీ సేవ చేయగలవాడును. ఈ గొప్ప దైవిక ఉద్యమంలో, మీ నిరంతర ప్రార్థనలు, ఇతోధిక సహాయ సహకారాల ను నిరంతరం కొనసాగిస్తూ నాకు బాసటగా ఉంటామని మీరందరూ పంపిన సందేశాలు, ఫోను సంభాషణలు, ఈమెయిళ్లను బట్టి నేను ఎంతో ప్రోత్సహించబడ్డాను. కదల్చజాలని మీ అందరి ప్రార్థనా నిబద్ధత నన్నెంతో ప్రేరేపిస్తోంది. దేవుని పట్ల, మన మిషను పట్ల లోతైన కృతజ్ఞత కలిగి, ఆయన సంపూర్ణ కృపపై ఆధారపడుతూ మన పరిచర్య కొరకు ధృఢ చిత్తంతో శాయ శక్తులా సేవ చేయగలవాడనని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

## విశ్వాసం, నిరీక్షణ, ప్రేమలే - క్రైస్తవ జీవన అంతర్భాగాలు

ఒలింపిక్ క్రీడల శీర్షిక యైన- "అత్యధిక వేగంగా, అధికోన్నతంగా, అతి బలంగా -మనందరం కలిసి వెళదాం" కు ఏకరూపకంగా మనం మన ఆత్మీయ ప్రయాణంలో విశ్వాసంలో మరింత ముందుకు, నిరీక్షణలో మరింత ఎత్తుకు, ప్రేమతో క్రీస్తు ఏకశరీరంగా మరింత బలంగా కొనసాగుదాం. హెబ్రీ 10: 22-25 వచనాల్లో హెబ్రీ గ్రంథకర్త , క్రొత్త నిబంధన యొక్క సంపూర్ణ వెల ుగులో, దివ్యమైన, ఆధిక్యతాధికారం క్రింద మనందరం జీవించడానికి, దేవుని దృష్టి కోణం లోని మూడు ప్రాథమిక బాధ్యతల గురించి తెలియజేశారు.

## 1. దేవుని పట్ల మన బాధ్యత - విశ్వాసంతో దేవుని దగ్గరకు చేరుదాం

యేసుక్రీస్తు ద్వారా మాత్రమే తండ్రియైన దేవుని దగ్గరకు మనం చేరగలం, అదే మన మొదటి పిలుపు. కొత్త నిబంధన ప్రకారం, యేసు క్రీస్తు ద్వారా తండ్రి వద్దకు చేరడానికి నిరాటంకమైన, సంపూర్ణమైన ప్రవేశం మనకు కలిగింది. అయితే, మనల్ని సృష్టించిన సృష్టికర్తతో లోతైన సంబంధం కలిగి ఉండటానికి మనం జీవితాంతం ప్రయత్నిస్తూ ఉండాలి. "విశ్వాస విషయంలో సంపూర్ణ నిశ్చయత కలిగి యదార్థమైన హృదయముతో మనం దేవుని సన్నిధానమునకు చేరుదము" అని హెబ్రీ 10:22 మనకు జ్ఞాపకం చేస్తూ ఉంటుంది. యేసుక్రీస్తు నందు

నమ్మిక కలిగి, పాప క్షమాపణ కృపాతీర్పుల విషయమై దేవుని వద్దకు ప్రవేశం కలిగి, ఆయన సన్నిధిలో పవిత్రంగా నిలబడాలనే బాధ్యత మనం కలిగి ఉన్నాం.

## 2. ఈ ప్రపంచం పట్ల మన బాధ్యత - మన నిరీక్షణను గట్టిగా పట్టుకుని ఉండటం

పాపక్షమాపణ ద్వారా కలిగిన నిరీక్షణలో స్థిరంగా నిలబడి ఉండటమే మన రెండవ పిలుపు. అస్థిరత, నిరాశలతో నిండి ఉన్న ఈ ప్రపంచంలో మనం జీవిస్తున్నాం. అయినప్పటికీ దేవుని వాగ్దానాలపై స్థిరంగా నిలబడి ఉండేందుకు మనం పిలవబడ్డాం. హెబ్రీ గ్రంథకర్త- హెబ్రీ 10:23 లో- "మన నిరీక్షణ విషయమై మనమొప్పుకొనిన దాన్ని నిశ్చలముగా పట్టుకుందాము" అని తెలియజేస్తున్నాడు. అంటే, కష్టనష్టాలకు ఎదురొడ్డి ఎటువంటి అనుమానం, సంకోచాలకు తావియ్యక, నిశ్చలంగా నిలిచి ఉండడమన్నమాట. నిరీక్షణా దీపికలగా వెలుగొందే స్థిరమైన, బలమైన విశ్వాసులుగా ఈ ప్రపంచం మనల్ని చూడవలసి ఉంది. ఇటువంటి స్థిరమైన నిశ్చయతే సువార్తీకరణను ప్రజ్వలింపచేస్తుంది మరియు నశించిపోతున్న వారిని క్రీస్తు రక్షణ మార్గంలోకి నడిపిస్తుంది.

## 3. తోటి విశ్వాసుల పట్ల మన బాధ్యత - ఒకరినొకరం ప్రేమతో ప్రోత్సహించుకోవాలి

చివరిగా, ఒకరినొకరం ప్రేమతో హెచ్చించుకుంటూ బలపరుచుకోవాలి. నిజమైన విశ్వాసం స్వకేంద్రితంగా ఉండక , దయా సేవా క్రియలతో పొంగిపొర్లుతూ ఉంటుంది. హెబ్రీ గ్రంథకర్త దీని గురించి తెలియజేస్తూ- "కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక, ఒకరినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి ఎక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రి 10:24-25) అని హెచ్చరిస్తున్నాడు. గతకాల హెబ్రీ ధర్మశాస్త్ర ఆచారాలైన స్వీయ పరిశుద్ధతకు భిన్నంగా, క్రొత్త నిబంధన స్వార్థరహితంగా- తోటి విశ్వాసుల పట్ల దయ ప్రేమలు కలిగి ఒకరినొకరు బలపరచుట కొరకు చురుకుగా వ్యవహరించమని తెలియజేస్తుంది.

## మనమందరం - కలిసి

లేఖన భాగాలలో తరచుగా కనిపించే "మనం" అనే పదం క్రీస్తు శరీరమైన మనమందరి సమిష్టి బాధ్యతను గుర్తు చేస్తూ ఉంటుంది. ఈ ఆత్మీయ ప్రయాణంలో ఒంటరిగా కాక, సమిష్టిగా ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ, ఒకరినొకరం బలపరుచుకుంటూ ముందుకు కొనసాగడానికే మనం పిలవబడ్డాం. ఐక్యంగా ఉన్నప్పుడే, మనం బలపడగలం మరియు సమిష్టిగా ఉన్నప్పుడే, దేవుని మిషన్ పరిచర్యను సుసంపూర్ణం చేయగలం.

» విశ్వాసంలో దేవునికి దగ్గరవుదాం - తద్వారా ఆయన లోతైన బంధంలో ఎదగగలుగుతాం
» నిరీక్షణని స్థిరంగా పట్టుకుందాం- తద్వారా నిశ్చలమైన సాక్ష్యంలో నిలిచి ఉంటాం.
» ప్రేమతో ఒకరినొకరం ప్రోత్సహించుకుందాం- తద్వారా క్రీస్తు శరీరం బలపడుతుంది.

ఒలింపిక్ క్రీడల శీర్షిక యైన- "అత్యధిక వేగంగా, అధికోన్నతంగా, అతి బలంగా -మనందరం కలిసి వెళదాం" తో పోల్చుకుంటూ, మనం మన క్రైస్తవ మిషను, జీవితాలలో బలపడాలంటే, మనమందరం కలసి సమిష్టిగా కృషి చేయవలసి ఉంది. సంఘ పరిచర్య అనేది వ్యక్తిగత ఉద్యమం కాదు, అది సమిష్టి పిలుపు. మనమందరం కలిసి - దేవుడ్ని ఆరాదిద్దాం, సేవిద్దాం, ప్రపంచ దేశాలకు ఆయన నామాన్ని ప్రకటిద్దాం.

మధురైలో నిర్వహించబడిన మాజీ మిషనరీల ప్రార్థనా సదస్సులో పాల్గొని ప్రభువు పరిచర్య లో అవిశ్రాంతికరంగా పరిచర్య చేసి, ,విశ్వాసంలో స్థిరమైన యోధులుగా నిలిచిన వారందరినీ కలవడం నాకెంతో ఆధిక్యత, ఆశీర్వాదకర అనుభవం అయ్యింది. వారి సాక్ష్యాలు అత్యధిక ప్రోత్సాహకర వనరులయ్యాయి. ఇక్కడ నమోదైన సూచనలు, సలహాలు ఎన్నో అనుకూలతలతో మమ్మల్ని ముంచివేయగా, ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్న సూచనను

మేము ఎంతో సంతోషంగా స్వీకరించాం. కార్యనిర్వాహక కమిటీ వారి "ఒకసారి మిషనరీ అయితే ఎల్లప్పుడూ మిషనరీయే" అనే నినాదాన్ని ఉటంకిస్తూ మన మాజీ మిషనరీలు ఆయా మిషను ఫీల్డ్‌లలో ప్రోత్సాహకర పాత్రను కొనసాగించవలసిందిగా వారిని ప్రేరేపించాను. వీరందరినీ మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుంటూ ఉండగలరు.

శ్రమల కాల ధ్యాన సమయంలో 1000 గంటల ప్రార్థనను ఉద్దేశపూర్వకంగా ప్రణాళికరించి, అన్ని మొబిలిజేషన్ ప్రాంతాల్లోనూ, మిషన్ ఫీల్డ్‌లలోనూ చక్కగా అమలు చేయడం జరుగుతుంది. ఇలా చేయడం ద్వారా మన దేశం, మన పరిచర్య కొరకు ఎడతెగని ప్రార్థనలు చేసే ఒక యత్నంగా దీనిని ప్రణాళికరించాం. ఈ ప్రార్థనల కొరకు, ప్రత్యేకమైన ప్రార్థనావనరులని సిద్ధం చేసి, ఆయా జిల్లా కేంద్ర ప్రార్థనా విభాగాల వద్ద అందుబాటులో ఉంచాం. దేవుని బలమైన ప్రకంపనల కొరకు, ఈ విజ్ఞాపనా ప్రార్థనలలో మాతో కలిసి ప్రార్థించమని మిమ్మల్నందరినీ కోరుతున్నాను.

## నిర్వహించబోతున్న ప్రార్థనా సదస్సులు- మీ ప్రార్థనలకై విజ్ఞప్తి

4 ప్రాముఖ్యమైన కూడికలుకై సిద్ధపాట్లు జరుగుతున్నాయి:

» **కేరళ రాష్ట్ర వార్షిక సదస్సు** - 2025 ఏప్రియల్ 25-27 వరకు, కోజికోడ్ నందు.

» **సిజిఆర్ ఓరావన్ పరిచర్యా రజతోత్సవ వేడుకలు** - 2025 ఏప్రియల్ 25-27 వరకు, పతల్‌గావ్ నందు.

» **తమిళనాడు మరియు పాండిచ్చేరి మొబిలైజేషన్ సిబ్బంది మరియు నాయకుల కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం** - 2025 ఏప్రిల్ 25-27 వరకు, కొడైకెనాల్ నందు.

» **తమిళనాడు మరియు పాండిచ్చేరి వార్షిక సదస్సు** - మే 15-18 వరకు, డానిష్ పేట లోని బేతేలు నందు.

నశించిపోతున్న ఆత్మల పట్ల మనకున్న భారాన్నీ, మిషన్ ఫీల్డ్‌లలో అనేకమంది పనివారి అత్యావశ్యక అవసరతను గూర్చి ఎంతో శక్తివంతంగా ఒకరితో ఒకరం పంచుకోవడానికి ఈ సదస్సులు వేదికలుగా నిలవబోతున్నాయి. ఈ ప్రార్థనా కూడికల ఏర్పాట్ల గురించి, అక్కడ పరిశుద్ధాత్మ దేవుడు శక్తివంతంగా పనిచేయునట్లు, తద్వారా దైవరాజ్యానికి మనం ఘనమైన పంటను సమకూర్చగలుగునట్లు ప్రార్థించగలరు.

## చివరిగా,

"అత్యధిక వేగంగా, అధికోన్నతంగా, అతి బలంగా -మనమందరం కలిసి వెళదాం" అనే ఒలింపిక్ క్రీడల శీర్షిక , కేవలం ఒక శీర్షిక మాత్రమే కాదు. అది విశ్వాసం, నిరీక్షణ, ప్రేమ అనే క్రైస్తవ విశ్వాస జీవిత యాత్రను ప్రతిబింబిస్తూ ఉంది.

» **విశ్వాసపూర్వకంగా దేవునితో మాట్లాడు** - అనుదినం దేవునికి దగ్గరవుతావు

» **నిశ్చయమైన నిరీక్షణతో ప్రపంచానికి సాక్షిగా ఉండు** - నీ పిలుపు విషయంలో స్థిరంగా నిలబడు

» **క్రైస్తవ సహవాసంలో ఒకరియందు ఒకరం ప్రేమ, సేవాతత్పరత కలిగి ఉందాం** - తద్వారా ఒకరినొకరం బలపరచుకుంటూ ప్రోత్సహించుకుందాం.

నేను ఈ బాధ్యతలో నా ప్రయాణాన్ని ప్రారంభిస్తూ ఉండగా, మీ అందరి ప్రార్థనలను హృదయపూర్వకంగా కోరుతున్నాను. దైవరాజ్య విస్తరణ కొరకు మనందరం కలిసికట్టుగా పనిచేస్తూ ఉండగా - దేవుడు మనకు తన జ్ఞానాన్ని, శక్తిని, వివేచనను అనుగ్రహించును గాక! మీ నిరంతర ప్రార్థనలు, ఇతోధిక సహాయ సహకారాలు అమూల్యమైనవి. దేవుని కృప ద్వారా ఆయన ఉద్దేశాలు ఘనమైన రీతుల్లో సుసంపూర్ణం అవుటను మనం చూడగలమని నమ్ముతున్నాను. ఐక్యత, విశ్వాసం, నిబద్ధతలతో ఆయన మహిమార్థం ముందుకు కొనసాగుదాం.

ఆయన సేవలో ఆనందిస్తూ



**రెవ. విజయ్ ప్రసన్న ఐజక్**

# సిలువ చెంతకు నడుపు

## యెరుషలేము నుండి గొల్గొతాకు పయనం

సిలువ వేయబడి తిరిగి లేచిన ప్రభువును, సంఘమంతా అర్థవంతమైన దృక్కోణంలో చూసుకుంటూ పవిత్ర ఆరాధనా సమయాన్ని కలిగి ఉండే రోజులు ఈ శ్రమల కాల ధ్యాన దినాలు. రోజురోజుకూ ప్రతిచోటా శ్రమలు, హింసలు ఎదుర్కొంటున్న క్రైస్తవులకు, భారతీయ సంఘానికి మిషన్‌లకూ, సిలువ రోజురోజుకూ మరింత సత్యవంతమవుతూ ఉంది. సిలువ గురించి సిగ్గుపడక, సిలువపై మృతి చెందిన క్రీస్తు శక్తితో మనపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవటానికి దేవుడు మనకు శక్తిని అనుగ్రహించును గాక. క్రీస్తు సిలువ, ఇంకా విశ్వాసానికి కేంద్రంగానే ఉంటూ ఉంది. ఈ సిలువ వద్దే పాపం ఓడించబడింది, కృప కుమ్మరించబడింది, విశ్వసించిన వారందరికీ విమోచన అందుబాటులోకి వచ్చింది. సిలువ కేవలం ఒక చారిత్రక ఘట్టం మాత్రమే కాదు, అది విశ్వాసికి అనుదిన పిలుపు. క్రీస్తు చెంతకు చేరాలి, ఆయన పాదాల వద్ద సమస్తాన్నీ సమర్పించుకోవాలి, ఆయన బలియాగశక్తిలో జీవించాలనుకునే హృదయాన్ని, లీడ్ మీ టు ద క్రాస్ (సిలువ చెంతకు నన్ను నడిపించు) అనే కీర్తన ఆకర్షిస్తుంది.



క్రీస్తు, కల్వరి చెంతకు సాగే తుది సన్నాహకం, యెరుషలేము వద్ద ప్రారంభమవుతుంది. అది క్రీస్తు జీవితాన్ని, ఆయన త్వరలో ఏమవ్వబోతున్నాడు, ఆయన నిజంగా ఏమైయున్నాడు, అసలు ఈయన ఎవరో? (మత్తయి 21:10) అనే కోట్ల డాలర్ల విలువైన ప్రశ్నగా, మనల్నే అడిగినట్లు ఉంటుంది. యేసు, యెరుషలేముకు వస్తూ ఉండగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉంటుంది. చరిత్ర గతిని మార్చబోయే అంశానికి దుమ్ముతో కూడిన యెరుషలేము వీధులు సాక్షీభూత వేదికగా సిద్ధపడి ఉన్నాయి. దావీదు కుమారునికి జయము, హోసన్నా! (మత్తయి 21:9 ) అని సంతోష జయధ్వానాలు చేసిన అదే పట్టణం, ఇప్పుడు గలిబిలితో నిండిపోయింది. హోసన్నా అనగా "మమ్మల్ని రక్షించు" అని కూడా అర్థం. హోసన్నా అనే పదాన్ని భూకంపం వంటి భయంకర విపత్తుల సమయంలో వినియోగిస్తారు (8:24, 24:7, 27:51, 28:2) "వీనిని చంపివేసి మాకు బరబ్బాని విడుదల చేయుమని ఏకగ్రీవంగా కేకలు" వేసిన ఆ భయంకర పరిస్థితి కూడా భూకంపం లాంటిదే. యెరుషలేము వీధులన్నీ, కొందరి ఎగతాళ్లతోనూ, మరికొందరి ఏడ్పులతోనూ నిండి, ప్రపంచం ఎన్నడూ చూడని నిండు ప్రేమా బలియాగానికి సాక్ష్యమై నిలిచాయి. తనది కాని సిలువనుఎత్తుకుని, పాపమెరుగని దైవకుమారుడు యెరుషలేము వీధులలో గొల్గొతాకు నడుస్తున్నాడు. సమస్త మానవాళి యొక్క ప్రతీ వంశ, ఆయా భాషలు మాట్లాడే వారి యొక్క భారాన్ని ఆయన మోసాడు (ప్రకటన 7:9-10)

అది కేవలం శ్రమతో నిండిన బలియాగం కాదు, అది పాప పరిహారమనే బలియాగ మిషన్. మొదటి నుండి యేసు నశించిన దాన్ని వెదకి రక్షించడానికే వచ్చారు (లూకా 19:10). సిలువే ఈ బలియాగ మిషన్‌కు పరిపూర్ణ ముగింపు. తద్వారా, ఆ క్షణం నుండి విశ్వసించిన వారందరికి విమోచన స్థిరపరచబడింది.

### సిలువ మిషన్

నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను. అయినను మొత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితివిు (యెషయా 53:4- 5).

గెత్సెమనేలో జరిగిన నమ్మకద్రోహం నుండి, కల్వరి వైపు పడిన ప్రతి అడుగూ, ఆయన వదిలిన ఆఖరి శ్వాస వరకు ప్రతీది ఉద్దేశపూర్వకంగానే జరిగింది. ఆ పయనం, వ్యక్తిగత రక్షణ కోసం మాత్రం కాదు, సమస్త మానవాళి విమోచన కోసం జరిగింది.

**1. సమస్త మానవాళికి సువార్త** – యూదు నాయకులు ఆయన్ని నిందించారు, రోమీయులు ఆయనకు శిక్ష విధించారు. సిలువ భారంతో ఆయన అడుగులు తడబడుతున్నప్పుడు కురేనియుడైన సీమోను, సిలువ మోయడానికి ఆయనకు సహాయం చేశాడు ( లూకా 23:26). యేసు నడిచి వెళ్లిన గొల్గొతా దారిలో మనకు ప్రపంచ స్వభావ చిత్రం కనిపిస్తూ ఉంటుంది. యేసు కేవలం ఇశ్రాయేలీయుల కోసం మాత్రమే కాక, సర్వలోక పాపక్షమాపణ కోసం వచ్చారు (1 యోహాను 2:2). మనం కృప పొందునట్లు– ఆయన మేకులతో సిలువకు కొట్టబడి దేవుని ఉగ్రతని చవిచూశారు. సిలువపై ఆయన ఎంతో శ్రమ పొందుతున్నప్పటికీ, ఆయన హృదయం తన మిషన్‌యైన రక్షణపైనే కేంద్రీకృతమై ఉంది:

» ఆయన, శత్రువులు కొరకు ప్రార్థించారు: “తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను” (లూకా 23: 34)

» ఆయన చనిపోతున్న దొంగ పై కూడా కృపను విస్తరించారు: “నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు అని నిశ్చయముగా నీతో చెప్పుచున్నానెను’ (లూకా 23:43)

» ఆయన, తండ్రితో విడిపోవడమనే ఘోరత్వాన్ని భరించారు: నా దేవా, నా దేవా నీవు నన్నేల విడనాడితివి (మత్తయి 27:46 కీర్తన 22:1).

ఇంత శ్రమను భరిస్తూ కూడా ఆయన, సమాప్తమయ్యింది అని ప్రకటిస్తూ, తన తుదిశ్వాస విడిచారు ( యోహాను 19:30), అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను (మత్తయి 27:51). ఈ ఘటన యూదులకు మాత్రమేకాక, సమస్త మానవాళికీ దేవుని సన్నిధిలోకి నిరాటంకంగా ప్రవేశించే అవకాశానికి సూచనగా నిలిచింది. తద్వారా దేవునికి మనకు మధ్య ఉన్న మధ్య గోడ అనే విరోధం కూలిపోయింది (ఎఫెసీ 2:14). రక్షణ, కేవలం మందిరానికి మాత్రమే పరిమితం అవ్వక, భూమ్యంతాల వరకు విస్తరించింది. కారణం, అందుకు తగ్గ మూల్యం చెల్లించబడింది, క్రీస్తు యొక్క మిషన్ పరిపూర్ణమయ్యింది, విశ్వసించిన వారందరికీ రక్షణ ద్వారం తెరవబడింది. యేసు, ఊరికే చనిపోలేదు, ఆయన నీ స్థానంలో, నా స్థానంలో చనిపోయాడు. ఈ మాటే సువార్తకు కేంద్రబిందువు. సిలువ మార్గం, త్యాగభరిత ప్రేమా మార్గం.

**2. శిష్యత్వానికి, మిషన్‌లకూ పిలుపు** – మీ సిలువ ఎత్తుకొని నన్ను వెంబడించండి (లూకా 9: 23) అని యేసు తన అనుచరులతో అన్నాడు. అంటే, అది జీవితంలో ఒక్కసారి పాటించే నిర్ణయాత్మక విధిగా కాక, జీవితాంతం సంపూర్ణంగా సమర్పించుకునే విధిలోకి ఆయన సిద్ధపరుస్తున్నారన్నమాట. మొట్టమొదటి 3 దశాబ్దాలలో యేసుక్రీస్తు శిష్యుడుగా ఉండమంటే జీవితాన్ని పణంగా పెట్టడమే. మహాసభలకి, రాజులు యెదుటకు, అధికారుల యెదుటకు మిమ్మల్ని ఈడ్చుకు వెళ్తారు అని యేసు తన శిష్యుల్ని ముందుగానే హెచ్చరించారు (మత్తయి 10:17–18, లూకా 21:12). క్రీస్తు మరణం ముగింపు కాదు, అది సంఘ, మిషన్‌ల ఆవిర్భావానికి ఆరంభం. పునరుత్థానుడైన యేసు తన శిష్యులతో– “మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామమున వారికి బాప్తిస్మమియ్యుడి” (మత్తయి 28:19) అని వారికి  మిషన్ అనే గొప్ప ఆజ్ఞను ఇచ్చారు. సిలువ బలియాగం కేవలం వ్యక్తిగత రక్షణ కోసం చేసింది మాత్రం కాదు, అది సమస్త మానవాళి విమోచన కోసం చేసిన కార్యం. క్రీస్తు గొల్గొతా నుండి సిలువని మోసుకువెళ్లినట్లు, ఇప్పుడు మనం భూదిగంతాల వరకూ సువార్తను మోసుకు వెళ్ళాలి.

» **“వెళ్ళు” అని సిలువ ఇచ్చే పిలుపు** – “తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నాను” (యోహాను 20: 21)

» **ప్రచురించమని సిలువ మనల్ని బలవంతం చేస్తుంది:** నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ (1 కొరింథీ 9 :16)

» **శిష్యుల్ని చేయమని సువార్త మనకు ఆజ్ఞాపిస్తుంది:** ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు? (రోమా 10:14)

సిలువ మార్గం అంటే, మిషన్ మార్గం. క్రీస్తును నిజంగా వెంబడించమంటే, నశించుచున్న వారికి ఆయన చేసిన సిలువ బలియాగాన్ని ప్రకటించడమే.

## గొల్గొతా మరియు విశ్వవ్యాప్త మిషన్

ఇద్దరు దొంగల మధ్య యేసు సిలువ వేయబడిన కపాల స్థలం వద్ద ఒక దొంగ, నిన్ను నీవు రక్షించుకుని మమ్మల్ని కూడా రక్షించమని వెటకారంగా అంటూ యేసుని పరిహసించాడు. మరియొకడు, తన సొంత పాపాలను బట్టి పశ్చాత్తాపం పొంది యేసు వైపు తిరిగి, ఆయన్ని వేడుకున్నాడు. సిలువపై ఉండి కూడా యేసు, తన మిషన్‌ను కొనసాగించాడు. ఇక్కడ చనిపోతున్న వ్యక్తి అతని ఆఖరి క్షణాల్లో రక్షింపబడ్డాడు – తద్వారా విమోచనా కృప ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది అని రుజువవుతుంది.

ఆవిధంగానే, ఈ క్షణం మనకి సవాలు విసురుతోంది:

» అతి అసంభావ్య ప్రదేశాల్లో కూడా, నశించిపోతున్న వారిని మనం చూడగలుగుతున్నామా?

» ప్రపంచమంతా తిరస్కరించిన వ్యక్తికీ మనం క్రీస్తుని ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నామా?

» ఇంకా సువార్త వినని అనేకమంది కోసం శ్రమ పడడానికి మనం సిద్ధంగా ఉన్నామా?

మన ప్రతిస్పందన: మిషన్ అనే జీవితం

» యెరుషలేము నుండి గొల్గొతాకు యేసు చేసింది శ్రమల మార్గయానం కాదు. అది క్రీస్తు విమోచనా మిషన్ పయనమనే ప్రేమా మార్గం. ఇప్పుడైతే మనం మిషన్ అనే మార్గంలో ఆయన సందేశాన్ని మోసుకుంటూ భూదిగంతాలను చేరుకోవాలి.

» సిలువ వలన విమోచన లభించింది (ఎఫెసీ 1:7)

» విశ్వాసమూలంగా నీతిమంతులుగా తీర్చబడ్డాం (రోమా 5:1)

» నిత్యజీవమనే వాగ్దానం ఇవ్వబడింది (యోహాను 3:16)

**మన జీవితాల్లో సిలువని మోద్దాం:** క్రీస్తును వెంబడించడం అనే పిలుపుని పొందుకున్నామంటే, మనం సంపూర్ణంగా సమర్పించుకోవాలని అర్థం. అందుకే పౌలు- "నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడి ఉన్నాను. ఇకను జీవించువాడను నేను కాదు, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు (గలతీ 2:20) అని అన్నాడు. నిజమైన శిశ్యత్వం అంటే, స్వయానికి చనిపోవడం, ఆయన మహిమార్థం జీవించడం.

**నశించుచున్న వారి వద్దకు సువార్తను తీసుకుపోవాలి:** ఏవిధంగానైతే కురేనియుడైన సీమోను సిలువను మోయుటలో యేసుకు సహాయం చేశాడో, మనం కూడా క్రీస్తు సిలువని నశించుచున్న వారి వద్దకు తీసుకువెళ్లడానికి పిలవబడ్డాం. మిషన్, ఒక ఎంపిక కాదు; అది తప్పనిసరియైన క్రియ. " తెలుపబడని వానిని వారెట్లు నమ్ముదురు?" (రోమా 10:14)

**ఆయన మొదట వెళ్ళాడు కాబట్టి, మనమూ వెళ్లాలి:** యేసు, సమస్త మానవాళి కోసం శ్రమను భరించాడు. ఇంతకుముందు ఎన్నడూ సువార్త వినని వారికి సువార్త అందించడం కోసం మనం మన సుఖసౌఖ్యాలన్నిటినీ వదిలివేయడానికి సిద్ధంగా ఉన్నామా?

సిలువ వద్ద రక్షణను మాత్రమే కాదు, పిలుపునూ పొందగలం. ప్రపంచమంతా తన గురించి తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే యేసు గొల్గొతా అనుభవాన్ని భరించాడు. ఇప్పుడు ఆయన,"తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నాను" (యోహాను 20:21) అని మనతో అంటున్నారు.

దేవా, మమ్మల్ని సిలువ చెంతకు నడిపించు. మేము సిలవ శక్తినీ, సిలువ దర్శనాన్నీ కోల్పోకుండా భూదిగంతముల వరకూ సిలువు సందేశాన్ని తీసుకువెళ్లునట్లు సహాయం చెయ్యి!

**– రెవ విజయ్ పి ఇస్సాక్**
ప్రధాన కార్యదర్శి



# నానక్‌మట్టి ఫీల్డు

## దేవభూమి

ఉత్తరాఖండ్ గా నేడు పిలవబడుతున్న నాటి ఉత్తరాంచల్, ఇది నేపాల్ కు తూర్పుగాను ఉత్తరప్రదేశ్‌కు పశ్చిమంగానూ, హర్యానాకు అతి సమీపంలో ఉండే ఉత్తర భారత దేశ రాష్ట్రం. దీని రాజధాని డెహ్రాడూన్. 13 జిల్లాలు కలిగిన ఈ రాష్ట్రం, రెండు ప్రాంతీయ భాగాలుగా విభజించబడి ఉంటుంది. ఒక భాగాన్ని కుమావ్ అని, మరొక భాగాన్ని గర్హ్ వాల్ అనీ పిలుస్తూ ఉంటారు. ఉత్తరప్రదేశ్ ప్రజలను గర్హ్ వాలీలు మరియు కుమావ్ లు అని పిలుస్తూ ఉంటారు. ఈ రాష్ట్రంలో ఉన్న అనేక ప్రముఖ దేవాలయాల కారణంగా, ఈ రాష్ట్రాన్ని దేవ భూమి అని కూడా పిలుస్తూ ఉంటారు. ఈ రాష్ట్రంలో ఎటు చూసినా- కొండలు, డ్యాములు, నదులు, పచ్చని అడవులూ, అటవీ సంపద, జంతుజాలాలు కనిపిస్తూ కనువిందు చేస్తాయి.

ఎఫ్ఎంపిబి వారు 2005వ సంవత్సరంలో ఇక్కడ తమ పరిచర్యను ప్రారంభించారు. రెవ. మనోజ్ గారి కుటుంబం, మల్దన్ చౌర్ మిషను ఫీల్డ్‌ను స్థాపించారు. ప్రస్తుతం, మన మిషను పరిచర్య ఇక్కడి ఐదు మిషన్ ఫీల్డ్‌లకు విస్తరించి ఉంది. ఈ నెల ఇక్కడి నానక్‌మట్ట మిషన్ ఫీల్డ్ వివరాల ను తెలుపుతూ, ఇక్కడ జరుగుతున్న పరిచర్య కొరకై మీ ప్రార్థన, సహాయ సహకారాలను కోరుకుంటున్నాం.

## నానక్‌మట్ట

నానక్‌మట్ట, ఉత్తరాఖండ్ రాష్ట్ర ఉద్ధంసింగ్ నగర్ జిల్లాలో ఉంది. గతంలో ఈ ప్రాంతాన్ని ఘోరమట్ట అని పిలిచేవారు. అయితే, సిక్కుల గురువైన గురునానక్ గారు 16వ శతాబ్దంలో ఇక్కడి ఒక గురుద్వారాను సందర్శించడం కారణంగా ఈ ప్రాంత పేరు నానక్‌మట్టగా మార్చబడింది. ఈ ప్రాంతంలో రాయ్ సిక్కులు, తరు (బుక్సా) తెగలవారు నివసిస్తూ ఉంటారు. పంజాబీ, హిందీ మాట్లాడే రాయ్ సిక్కులపైనే మన పరిచర్య కేంద్రీకృతమై ఉంది. వీరు గుళ్ళకు బదులుగా గురుద్వారాలను కలిగి ఉంటారు మరియు వీరి మధ్య విగ్రహారాధన జరుగదు. వీరు గురునానక్ జయంతిని, వైశాకి దినాన్ని పర్వదినాలుగా జరుపుకుంటారు, వీరికి మరి యే ముఖ్యమైన పండుగలు లేవు.

115 గ్రామాలు, 2 ముఖ్యమైన పట్టణాలు కలిగిన నానక్‌మట్ట ప్రాంతంలో 10,000 కి పైగా రాయ్ సిక్కు ప్రజాసమూహాలు జీవిస్తూ ఉంటాయి. వీరందరికీ వ్యవసాయమే ముఖ్య జీవనాధారం. వీరిలో కొంతమంది మద్యపానం, మత్తు పదార్థాలు తయారీని జీవనాధారంగా కలిగి ఉన్నారు. మహిళలు, వ్యవసాయం, పశుపోషణ వంటివి చూస్తూ ఉంటారు. వీరి యువకులు- సైన్యం, ఫ్యాక్టరీల్లోనూ పనిచేస్తూ ఉంటారు. కొంతమంది సొంత వ్యాపారాలు కూడా కలిగి ఉన్నారు. ఈ తెగలోని 73% మంది పురుషులు, 58% మంది స్త్రీలు విద్యావంతులు. రాయ్ సిక్కు లలో రాజకీయ చైతన్యం కూడా బాగానే ఉంది. ఈ తెగలో గ్రామ పెద్దలే గ్రామానికి సంబంధించిన ముఖ్యమైన

నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు.

రాయ్ సిక్కుప్రజా సమూహంలో, క్రైస్తవులైన వారు ఎవ్వరూ లేరు. అయితే, గతంలో క్యాథలిక్ క్రిస్టియన్ సంస్థ వారు కొంత కాలం ఇక్కడ పరిచర్య చేసి ఉన్నారు. ప్రస్తుతం వారి పరిచర్య ఆగిపోయింది. నేటికీ రాయ్ సిక్కులు సువార్తకు చక్కగా ప్రతిస్పందిస్తూనే ఉన్నారు.

ఈ ప్రజా సమూహంలోని యవ్వనస్తులు, మత్తు పదార్థాల బానిసత్వం, గురువుల ఆరాధన -నడిపింపులలో మగ్గిపోతున్నారు. రాజకీయ అస్థిరత, రాజ్యాంగ విరుద్ధంగా ఆయుధాలు కలిగి ఉండుట, బాల్య వివాహాలు, విడాకులు ఇక్కడ సర్వ సహజమైన విషయాలు.

## మన పరిచర్య



శ్రీ రామస్వామి కుటుంబం

2021 జూన్ నెలలో మన మిషనరీలు శ్రీ రామస్వామి గారు, శ్రీ శివకుమార్ గార్లు ఈ ప్రాంతంలో పరిచర్యకై సర్వే నిర్వహించారు. 2021 ఆగస్టు 1వ తారీఖున శ్రీ శివ కుమార్ గారు, శ్రీమతి సుశీల మారక్ గార్ల ద్వారా ఈ మిషన్ ఫీల్డు అధికారికంగా దైవ పరిచర్య కై తెరవబడింది. వీరు కరపత్రాలు పంచుతూ ఉండగా, శ్రీ సత్వీర్ సింగ్ గారి భార్య 40 సంవత్సరాలుగా దురాత్మ చేత పీడించబడుతూ నిద్రలేని రాత్రులు గడుపుతున్న తన భర్త గురించి ప్రార్థించమని కోరారు. అప్పుడు మన మిషనరీలు 3 ఆదివారాలు వారి గృహానికి వెళ్లి , సత్వీర్ గారి కొరకు ప్రార్థించారు. దేవుడు, మూడవ ఆదివారం రోజున సత్వీర్ సింగ్ గారికి అద్భుత స్వస్థత ఇచ్చారు. ఆయన దురాత్మ బంధకాల నుండి విడుదల పొందారు. తత్ఫలితంగా శ్రీ సత్వీర్ సింగ్ గారు వారి భార్య బల్జిత్ కౌర్ గారు క్రీస్తు ని తమ సొంత రక్షకునిగా అంగీకరించి, తమ విశ్వాసాన్ని బహిరంగపరిచారు. ఆ విధంగా మీరు నానక్‌మట్ట ఫీల్డులోని మొట్టమొదటి విశ్వాసులయ్యారు. మీ అందరి ప్రార్థన ఇతోధిక సహాయ సహకారాలతో ఈ ప్రాంతంలో ఆత్మల పంట కోయబడుతూ ఉంది.

## ప్రార్థనామనవులు:



1. చట్ట వ్యతిరేకంగా ఆయుధాలు కలిగి ఉన్న వీరందరిలో కోపాగ్ని చల్లారిపోవుటకు.
2. మత్తుపానీయాలు, మత్తు పదార్థాల తయారీని జీవనోపాధిగా కలిగిన వీరందరి హృదయాలు మార్చబడుటకు, వీరందరికీ గౌరవంతో కూడిన ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలు లభించుటకు.
3. విడాకులకు సంబంధించిన అనేక సవాళ్ల చిక్కుముడులు వీడిపోయి, దృఢమైన -అందమైన కుటుంబాలు స్థాపించబడుటకు.
4. క్రైస్తవ పద్ధతుల్లో వివాహాలు నిర్వహించబడు తున్నప్పటికీ, గురుద్వారాల నుండి వచ్చిన పెద్దల ద్వారా గురుగ్రంథ్ లోని కొన్ని భాగాలను వల్లే వేయిస్తున్నారు. గురు ఆరాధన నుండి ఈ ప్రజా సమూహం విడుదల పొందుటకు తద్వారా క్రీస్తుయేసు లో సంపూర్ణ విశ్వాసం, ఆశీర్వాద అనుభవాలు పొందగలుగుటకు.
5. ఈ ప్రాంతంలో ఎక్కడా చర్చిలు లేకపోవడంతో, విశ్వాసులందరూ వారి వారి ఇళ్ల వద్దే చిన్న బృందాలుగా ఆరాధన, ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉన్నారు. ఇక్కడ చర్చి నిర్మాణాలకు

ఉన్న అవరోధాలన్నీ తొలగిపోవుటకు, చర్చిలు నిర్మించబడుటకు.

6. కొండ చిలువలు, ఏనుగులు, చిరుతపులులు వంటి క్రూర మృగాల నుండి మన మిషనరీలు, విశ్వాసులను దేవుడు నిరంతరం కాపాడుటకు.

7. క్రైస్తవ వ్యతిరేక మతమార్పిడి నిరోధక చట్టం, ధార్మిక కుహనావాదుల నుండి దేవుడు మన మిషనరీలను, విశ్వాసులను కాపాడుటకు.

8. ధార్మిక సంస్థల తీవ్రవాదుల వ్యతిరేకతలు, దాడులు ఆగిపోవుటకు

9. ఇక్కడి ప్రజలు క్రీస్తు లో వేళ్లూనుకున్న విశ్వాసాన్ని కలిగి ఉండి, యేసుని స్వేచ్ఛగా ఆరాధించగలుగుటకు.

10. చివరగా ప్రస్తుతం ఈ మిషన్ ఫీల్డ్‌లో పరిచర్య చేస్తున్న శ్రీ రామసామి జెరొమ్ గారిని, ఆయన భార్య శ్రీమతి రాజం గార్లను దేవుడు శక్తివంతంగా వినియోగించుకొనుటకు.

## మిషనరీ ప్రతిష్టాపన

మహారాష్ట్రలోని గోవత్లో పరిచర్య చేసే మన మిషనరీని మార్చి 16వ తారీఖున గుంటూరులోని పవర్ గాస్పల్ మినిస్ట్రీ నందు దైవ పరిచర్యకై ప్రతిష్టించడం జరిగింది




# FINANCE DEPARTMENT




**FMPB Bank Account details for sending the offering through online transaction**

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI** - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

**SBI** - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank** - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## QR Code
**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**

# ఏపి-దక్షిణ ప్రాదేశిక మిషనరీల సదస్సు




1 రెవ పి విజయ్ పి ఇస్సాక్ బెంగళూరు ఎఫ్ఎంపిబి

2 రెవ డా. సంపత్ విజయ్ కుమార్ (ఎస్ఐయుసి)అనంతపూర్

3 రెవ. జె.జాన్సన్ లూథరన్ చర్చి, తిరుపతి

4 రెవ కే ప్రశాంత్ కుమార్ ఎఫ్ఎంపిబి, గుంటూరు

2025 జనవరి 13-15 తేదిలలో నంద్యాలలోని గుడ్ షెఫర్డ్ స్కూలు నందు ఏపి-సౌత్ రీజినల్ మిషనరీ కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. “నేను ఏ పాటి వాడిని?” (2 సమూయేలు 7:18) ని శీర్షికగా కలిగిన ఈ ప్రార్థనా సదస్సును కర్మెల్ చర్చి వారు గుడ్ షెఫర్డ్ పాఠశాల వారూ నిర్వహించగా, దీనికి వివిధ సంఘాలు, పరిచర్యల నుండి 480 మంది హాజరయ్యారు. ఈ కూడికకు - గత, ఎఫ్ఎంపిబి దక్షిణ ప్రాంత కార్యదర్శి గారైన రెవ. విజయ్. పి. ఇస్సాకు గారు, “నేను ఏ పాటి వాడిని?” శీర్షిక ప్రారంభ వర్తమానికులు రెవ డాక్టర్ సంపత్ కుమార్ గారు (ఎస్ఐయుసి, అనుభవశీల పాస్టర్ గారు), రెవ. కె. ప్రశాంత్ కుమార్ (ఎఫ్ఎంబిపి గుంటూరు) మరియు జెబివి ప్రసాద్ (యవ్వనస్థుల శిబిర సమయాన్ని) గార్లు, వర్తమానికులుగా వ్యవహరించారు. ఈ ప్రార్థన సదస్సులో 13 మంది మిషనరీ ప్రతిష్టాపనలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సువార్త గేయాలు, మిషనరీ గోపి కృష్ణ గారి బృందం ద్వారా గిరిజన నృత్యాలు ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రార్థనా కూడిక ఫలితంగా 7 కొత్త ప్రార్థనా బృందాలు ఏర్పడ్డాయి. అలాగే 4 గురు క్రొత్త మిషనరీ దాతలు, 9 మంది చిన్నారుల దాతలు ముందుకు వచ్చారు. విచ్చేసిన విశ్వాసుల్లో అనేకమంది ఎఫ్ఎంపిబి కొరకు ప్రార్థిస్తామని నిర్ణయాలు తీసుకున్నారు. మరి కొంతమంది యవ్వనస్థులు తమ తమ బోర్డు పరీక్షలు పూర్తి చేసిన తర్వాత మిషనరీలు అవుతామనే తమ అభిలాషను వ్యక్తం చేశారు.

యవ్వనస్తుల కొరకు, మరి ముఖ్యంగా మిషను పట్ల తమకు ఉన్న పిలుపు గురించి ఇంకా అయోమయంలో ఉన్న వారికి, దేవుడు తన బలాన్ని, నడిపింపును అనుగ్రహించునట్లు దయతో ప్రార్థించగలరు. దేవునికే మహిమా ఘనత చెల్లును గాక!

**- ఎం. శ్రీధర్ & శ్రీమతి బిందు కాంతి**

నంద్యాల మొబిలైజేషన్







నివేదిక

# వృద్ధుల సదస్సు

2025 ఫిబ్రవరి 18-20 తారీకులలో మధురై లోని శరణ్‌తంగి లో ఉన్న "హిజ్ రెస్ట్- దైవశాంతి" ప్రాంగణంలో వృద్ధుల ప్రార్థన సదస్సు కలిగి ఉండటానికి, దేవుడు మానవ వనరుల విభాగం వారిని ప్రోత్సహించినందుకు దేవునికి వందనాలు తెలియజేస్తున్నాం. ఈ సదస్సుకు (లేట్) పి. శామ్యూల్ అన్నన్ గారి కుమారుడైన శ్రీ రిచర్డ్ గారు రవాణా సౌకర్యాలను కల్పించగా, ఇస్సాక్ ధనసింగ్ గారు, శ్రీ మురళీధరన్ గారు, శ్రీ ఎడ్వర్డ్ జెబసింగ్ గార్లు రవాణా -సౌకర్యాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆహ్వాన, వసతి-ఆహార సంబంధిత ఏర్పాట్లను శ్రీమతి గ్లాడీ సామ్ గారు చూశారు.

ఫిబ్రవరి 18న, కృతజ్ఞతా ఆరాధనతో ఈ కూడిక ప్రారంభమైంది. 19 తారీఖున రెవ. జాన్ బెర్లిన్ గారు ప్రారంభ వర్తమానం తీసుకోగా, ముఖ్య వాక్యోపదేశకులుగా డాక్టర్ సెల్విన్ గారు, రెవ జైపాల్ సిత్తర్ గార్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మన మాజీ ప్రధాన కార్యదర్శి గారు, చౌదరి ప్రజా సమూహం కోసం అనువదించబడిన కొత్త నిబంధన ఆడియో బైబిల్ ను దైవ మహిమార్థం ప్రతిష్టించారు. డాక్టర్ సెల్విన్ గారు, మాజీ- వృద్ధ పరిచారకులను గత పరిచర్య అనుభవాలను అందరితో పంచుకోమని ప్రోత్సహిస్తూ, భవిష్యత్తు పరిచర్య గురించి ఏవిధంగా సిద్ధపడాలో తెలియజేస్తూ వచ్చారు. రెవ జాన్ బెర్లిన్ గారు విచ్చేసిన మాజీ, వృద్ధ పరిచరాకులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఎంతో కలివిడిగా వారితో మమేకమయ్యారు. శ్రీ రిచర్డ్ గారు, సంథియ కార్యక్రమాన్ని నడిపిస్తూ, దైవ ప్రేమతో అందరి కీ పరిచర్య చేయమని విజ్ఞప్తి చేశారు.

ఫిబ్రవరి 20వ తారీఖున, ఉపాధ్యక్షులు శ్రీ శ్యాం పొన్నయ్య గారు వాక్యోపదేశాన్ని అందించారు. డాక్టర్ సెల్విన్ గారు, రెవ. జయపాల్ సిత్తర్ గార్లు మాజీ వృద్ధ పరిచారకులను, విశ్రాంతి కాలంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ పరిచర్యలో కొనసాగమని ఆహూతులందరినీ ప్రోత్సహించారు. రెవ. రూబెన్ శామ్యూల్ గారు, 'దైవ పరిచర్యకు వెయ్యి మంది' దర్శనం గురించి అనేక విషయాలు తెలియజేస్తూ, ప్రతీ మాజీ-వృద్ధ పరచారకుడు ప్రతీ సంవత్సరం ఒక యవ్వనస్తుణ్ణి దైవ పరిచర్యకు ప్రేరేపించాలని విన్నవించారు. నాటి ప్రధాన కార్యదర్శి గారైన రెవ. విజయ్ పి ఇస్సాక్ గారు మాజీ వృద్ధ పరిచారకుల పరిచర్యను ఎంతగానో ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో (లేట్) పి. శామ్యూల్ అన్నన్ గారి కుమారుడైన శ్రీ రేమండ్ గారు గుజరాత్ రాష్ట్రంలో తాను చేసిన పరిచర్య గురించిన అనేక జ్ఞాపకాలను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి మన కోశాధికార కార్యదర్శి గారు మరియు మధురై ప్రార్థన బృందం వారు విచ్చేసి, కుటుంబ బహుమతుల కొరకు విరాళాలను సేకరించారు.

సమీక్ష, సలహా సంప్రదింపుల సేకరణతో ఈ కార్యక్రమం ముగించబడింది. శ్రీ ఎడ్వర్డ్ జెబాసింగ్ గారి సహాయ సహకారాలతో, మీడియా విభాగం వారు మాజీ మిషనరీల జీవితాలు, వారి పరిచర్య గురించిన డాక్యుమెంటరీ కోసం అనేక ఫోటో, వీడియో వనరులను సమకూర్చుకోవడం జరిగింది. ఏర్పాట్లన్నీ ఎంతో ఘనంగా చేసిన మానవ వనరుల విభాగం వారికీ అలాగే, మాపై ఎంతో ఆదరాభిమానాలు చూపించిన శ్రీ రిచర్డ్ గారికి కూడా మా వందనాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం అంతటిలో తన సన్నిధిని ఉంచిన దేవునికి కృతజ్ఞతాస్తులు చెల్లిస్తున్నాం.

**– రెవ వి.పి జెబరాజ్ శామ్యూల్,**

మానవ వనరుల విభాగం కార్యదర్శి



# ఆడియో బైబిల్

## చౌదరి భాషలో

మన అనువాదకులైన శ్రీ క్రిష్టఫర్ థామస్ గారు, వారి సతీమణి శ్రీమతి వసంత వేంబు గార్లు క్రొత్త నిబంధనను చౌదరి భాషలోనికి అనువదించగా, బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు 2006వ సంవత్సరంలో దానిని ముద్రించడం జరిగింది. వీరు 2012 నుండి పాత నిబంధన గ్రంథాన్ని అనువదిస్తూనే, 2023లో కొత్త నిబంధనకు సవరణలు కూడా చేశారు. ఈ సమయంలో మన మొట్టమొదటి మిషనరీ రెవ హారిస్ హిల్టన్ గారి కుమారుడైన శ్రీ కాలేబ్ మార్టిన్ గారు బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు ఉపసంచాలకులుగా వ్యవహరిస్తూ ఉన్నారు. ఆయన వరల్డ్ క్యాసెట్ అవుట్ రీచ్ వారి సహాయ సహకారాలతో చౌదరి భాష- పరిశుద్ధ గ్రంథాన్ని ఆడియో రూపంలోకి తీసుకురావడం జరిగింది. 2025 మార్చి 19వ తారీఖున ఎఫ్ఎం పిబి వారు మధురైలో నిర్వహించిన, మాజీ మిషనరీల ఆత్మీయ ప్రార్థనా సమ్మేళనంలో, దేవుని మహా కృపలో మన మాజీ ప్రధాన కార్యదర్శి రెవ. జాన్ బెర్లిన్ గారు ఈ ఆడియో బైబిల్ ను దైవ మహిమార్థం ప్రతిష్టించారు.

– శ్రీ క్రిస్టఫర్ థామస్, చౌదరి బైబిల్ అనువాదకులు

# మిషనరీ ప్రతిష్టాపన




జార్ఖండ్ రాష్ట్ర సంతాల్ సాహిబ్ గంజ్ ప్రాంత, బెల్డిహ మిషను ఫీల్డుకు చెందిన శ్రీ శ్రీజల్ ముర్ము అనే విశ్వాసి, వ్యక్తిగతంగా ఒక మిషనరీకి దాతృత్వం వహించారు. ఈ ప్రాంతం నుండి మొట్టమొదటిసారిగా ఒక మిషనరీకి దాతృత్వం వహిస్తున్న వ్యక్తి ఈయనే. వీరు హిమాచల్ ప్రదేశ్ న్యూరా మిషను ఫీల్డు లో పరిచర్య చేస్తున్న శ్రీ ఎస్ ఇమ్మానియేల్ గారికి దాతృత్వం వహించారు. 2025 మార్చి 1వ తారీకున నిర్వహించిన వార్షిక దొరమ్ సభలో, ఈ మిషనరీ ప్రతిష్టాపనా కార్యక్రమం నిర్వహించబడింది. ఎంతో అద్భుతంగా జరిగిన ఈ మిషనరీ ప్రతిష్టాపనా కార్యక్రమాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాం. భవిష్యత్తులో ఎంతోమంది విశ్వాసులు, వారి కుటుంబాల వారూ ముందుకు వచ్చి అనేకమంది మిషనరీలకు దాతృత్వం వహిస్తారని భావిస్తున్నాం. దేవునికి స్తోత్రం.

**– రెవ. రాబిన్‌సన్ డివిజనల్ కార్యదర్శి**, ఉత్తర భారత మొబైల్ జోన్.

# పోషేర సంఘ చరిత్ర



## మోఖడ ఫీల్డు
## గోదావరి ప్రాంతం
## సెంట్రల్ జోను

*రచయిత: శ్రీమతి ఆజ్ఞస్ ఎడ్వర్డ్*

పోషేర గ్రామం, మహారాష్ట్రలోని థానే జిల్లా మోఖడ తాలూకాలోని అతిపెద్ద గ్రామం. కొంకణ్ ప్రాంతానికి చెందిన ఈ గ్రామంలో 987 కుటుంబాలు నివసిస్తున్నాయి. పోషేర గ్రామ జనాభా 4417 మంది. భారత రాజ్యాంగం పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం, పోషేర గ్రామాన్ని ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్ అనబడే గ్రామ పెద్ద పరిపాలిస్తాడు. ఈ గ్రామంలో షెడ్యూల్ తెగల వారు 94.63% మంది ఉండగా, షెడ్యూల్డ్ కులాలవారు 0.9% మంది మాత్రమే ఉన్నారు. వీరందరూ వ్యవసాయ భూముల యజమానులు లేక కౌలుదారులు లేక వ్యవసాయ కూలీల ుగా జీవనోపాధి కలిగి ఉన్నారు.

### ప్రారంభం

రెవ జాన్ బర్నబాస్ గారు, రెవ బర్ధన్ గారు ఈ ప్రాంతంలోని తెగలవారిని లక్ష్యంగా చేసుకుని 2006లో మోఖడ మిషను ఫీల్డును ప్రారంభించారు. వీరు బసవరాజ్, సన్మాత బసవరాజ్ అనే వారిని భాషా శిక్షణ కై ఇక్కడికి పంపించారు. 2007వ ససంవత్సరంలో ఈ దంపతులే మోఖడ లో పరిచర్యకై జవ్హర్ కు వెళ్లడం జరిగింది. 1990 కాలంలోనే శ్రీ తుకారాం యశ్వంత్ గారి ద్వారా పోషేరా గ్రామంలో సువార్త పరిచర్య జరిగింది. అయితే, ఇక్కడ ఎదురైన శ్రమలు, సవాళ్ల కారణంగా వారు నాశిక్ కి వెళ్లి ఆరాధనలు నిర్వహించడం జరిగింది. 2004 నాటికి 8 కుటుంబాల వారు క్రీస్తును అంగీకరించినప్పటికీ వారికి సేవకుని ఆదరణ, పరిచర్య అందలేదు.

మొట్టమొదటి విశ్వాసి బహుధర్మ కడాలి గారిని శ్రీ బసవరాజ్ గారు, వారి ఇంటి వద్దనే కలుస్తూ అక్కడే ఆరాధన నడిపిస్తూ ఉండేవారు. దీన్ని క్రైస్తవ వ్యతిరేకులు ప్రతిఘటిస్తూ ఉండేవారు. 2007 ఆగస్టు నెలలో క్రైస్తవ వ్యతిరేకుల ఫిర్యాదుతో పోలీసులు కూడా ఈ వివాదంలో తలదూర్చారు. అయితే వారు విశ్వాసులని హెచ్చరించి వదిలిపెట్టారు. అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ శ్రీ బసవరాజ్ గారు గృహ దర్శనాలు చేస్తూ రహస్యంగా రాత్రి కూడికలు నిర్వహిస్తూ ఉండేవారు, క్రైస్తవ వ్యతిరేకులు ఆ ఇళ్ల చుట్టూ కాపుకాస్తూ ఉండేవారు. వారు బసవరాజు గారికి హాని తలపెట్టాలనుకునేవారు. అయితే ఆయన తప్పించుకుంటూ ఉండేవారు. ఈ విధంగా రహస్యంగా ఆరాధన కొనసాగుతూ ఉండేవి. ఒకసారి గోవింద్ కవర్ గారి ఇంటి వద్ద జరుగుతున్న ఆరాధనను క్రైస్తవ వ్యతిరేకుల ఫిర్యాదుతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులే బసవరాజ్ గారిని క్షేమంగా ఊరి బయటకు చేర్చారు.

మైనారిటీ కమిషన్ వారి సహాయంతో బసవబసవరాజ్ గారు 20 మంది పోలీసు అధికారుల భద్రత మధ్య రాత్రి కూడిక, బాప్తిస్మం కార్యక్రమాలు నిర్వహించారు. ఆ రోజున పోషేర డ్యాం వద్ద శ్రీ బాహుధర్మ కడాలి గారితో కలిసి 148 మంది విశ్వాసులు బాప్తిస్మాలు పొందారు. చర్చి నిర్మాణం వరకూ శ్రీ కడాలి గారి ఇంటి వద్దనే ఆరాధన కార్యక్రమం కొనసాగిస్తూ ఉండగా, సుమారు 80 మంది హాజరవుతూ ఉండేవారు.

బాహుధర్మ కడలి గారు ఒక పెద్ద తాగుబోతుగా, మాంత్రిక వాదిగా, మత్తుపానీయం సేవించి బూతులు తిడుతూ



ఉండే వ్యక్తిగా ఆ గ్రామంలో పేరుగాంచారు. కొంతకాలానికి ఆయన పిచ్చివాడై, మద్యపానీయం కోసం అందరిని డబ్బులు అడుక్కుంటూ ఉండేవారు. అప్పుడు ఆయనకు వివిధ విధాలుగా దురాత్మల స్వరాలు వినబడుతూ ఉండేది. దానికి భయాందోళనకు గురైన ఆయన తన బట్టల్ని విడచి సంచిలో పడేస్తూ ఉండేవారు. అయినా దురాత్మలు ఆయన వద్దకు తిరిగి వచ్చేవి. తన బంధువులు, మాంత్రికుల వద్ద నుంచి ఆయన సహాయాన్ని కోరినా ఏమాత్రం స్వస్థత లభించలేదు. చిట్టచివరికి ఆయన ఎప్పటినుండో క్రైస్తవులుగా జీవిస్తున్న తమ బంధువుల సహాయాన్ని కోరగా, వారి ప్రార్థనల ద్వారా బాహు ధర్మ కడాలి గారికి దురాత్మలబారి నుండి సంపూర్ణ విడుదల లభించింది.

తులసీరాం కడాలి అనే పోషేర గ్రామస్తునికి విపరీతమైన కడుపు నొప్పి వస్తూ ఉండేది. స్వస్థత కొరకు అతను అనేకమంది మాంత్రికులకు వద్దకు వెళ్లినా అతనికీ స్వస్థత కలగలేదు. అతనితోపాటు అతని కుమారునికి కూడా ఇదే విధమైన వ్యాధి సోకి అతను చనిపోవడం జరిగింది. కొంతకాలం పోషేరా గ్రామాన్ని వదిలి వెళ్లి, తిరిగి వచ్చిన అతనికి మరలా అదే విధమైన కడుపునొప్పి రావడం ప్రారంభమయ్యింది. ఈసారి అతనితో పాటు అతని కుమార్తెకు కూడా కడుపు నొప్పి వచ్చింది. దానితో వారు పాత క్రైస్తవుడైన శ్రీ తుకారాం గారిని ప్రార్థించమని కోరగా, ప్రార్థనలో వారికి ఒక అద్భుతమైన వెలుగు కనిపించి వారు స్వస్థత పొందారు. ఇంత జరిగినప్పటికీ వారు యేసుక్రీస్తును అంగీకరించక తమ పాత అలవాట్లైన మద్యపాన సేవనం, పొగాకు నమలడం వంటి పాపకార్యాలు చేస్తూనే ఉన్నారు.

### వ్యతిరేకత

పోషేర గ్రామంలో విశ్వాసుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో, వ్యతిరేకత తీవ్రతరం అవుతూ వచ్చింది. క్రైస్తవ వ్యతిరేక శక్తులు మరియు విశ్వాసుల బంధువులూ క్రైస్తవ విశ్వాసులు, ఆరాధనలకు హాజరవుతుండగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తూ ఉండేవారు. విశ్వాసుల్ని వారి బైబిళ్ళు, పాటలు పుస్తకాలతో సహా పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లేవాళ్లు, అక్కడ క్రైస్తవ్యాన్ని కొనసాగించమని బలవంతంగా సంతకాలు తీసుకుంటూ ఉండేవారు. ఆ తర్వాత అక్కడ దగ్గరలోని మారుతి గుళ్లో ఉండే పూజారి చేత హైందవమతంలోకి తిరిగి మార్చేవారు. ఆ తరుణంలో పోషేరలో ఆరాధన ఆగిపోయింది మరియు భయంతో విశ్వాసులు రహస్య క్రైస్తవులైపోయారు.

2007 జూలై లో మోఖడ ఫీల్డ్ బాధితులను శ్రీ బసవరాజు గారు, వారి భార్య సన్మాత గారికి ఇవ్వడం జరిగింది. అక్కడ రెబదాసు గారు, శ్రీ బసవరాజు గారికి బాప్తిస్మం పుస్తకంలో ఉన్న స్వాముంజి మోతిరామ్ ముఖానే అనే గ్రామస్తులు పేర్లు చూపించడం జరిగింది. శ్రీ బసవరాజు గారు అతని వెతుక్కుంటూ పోషేర గ్రామానికి వెళ్లి అక్కడ సీతాబాయి అనే రహస్య క్రైస్తవ బహుదర్మ కడలి గారిని కలిసి క్రైస్తవుల గురించి విచారించారు. మొదట్లో ఎంతో భయపడిన ఆమె బసవరాజు గారి చేతిలో ఉన్న బైబిల్ ని చూసి కొంత ధైర్యం తెచ్చుకుని ఆయన్ని పలకరించారు. అప్పుడు ఆమె తామంతా ఎంతో భయంతో జీవిస్తున్నామని చెప్పగా శ్రీ బసవరాజు గారు ఆమె భర్త ఫోన్ నెంబర్ తీసుకుని తిరిగి వచ్చారు.

### సంఘ ఎదుగుదల



యేసుక్రీస్తుని అంగీకరించి మద్యపానం, పొగాకును వదిలివేసిన కట్కారి ప్రజలు జీవితాలలో ఆర్థిక,సామాజిక ఎదుగుదల ప్రారంభమైంది. వారికి చక్కగా పిల్లలు కలిగారు, ఆదాయం పెరిగింది, వ్యవసాయంలో అధిక దిగుబడులు రావడం ప్రారంభించాయి. మొట్టమొదటి విశ్వాసి బాహుధర్మ కడాలి గారు 2011లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలిచి,18 గ్రామాలకు సర్పంచ్ అయ్యారు. అప్పటివరకు చర్చిల నిర్మాణానికి వ్యతిరేకంగా ఉన్న ఆంక్షలు ఆయన ఇచ్చిన ఎన్ఓసి ద్వారా తొలగిపోయాయి. ఆయన నాయకత్వంలో, క్రైస్తవ వ్యతిరేకులను అణచివేయడంతో కట్కారీ ప్రజలు ఎంతో ధైర్యంగా క్రైస్తవ జీవితం జీవించడం ప్రారంభించారు.

రామ్ అర్జున్ వాగ్ అనే ఒక క్రైస్తవ వ్యతిరేకి, విశ్వాసులను ఎంతో హింసించేవాడు. అతని భార్యకి దురాత్మ ప్రభావం

కారణంగా ఏదో ఒక గడ్డ లాంటిది గొంతు నుండి ఒళ్లంతా తిరుగుతూ ఉన్నట్లు అయ్యి ఊపిరాడకపోయేది. మొదట్లో అతను వైద్యుల్ని సంప్రదించగా వారికి ఎటువంటి ఉపయోగం కలగలేదు. మనస్సులో ఎంతో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ, అతను తన భార్య కొరకు ప్రార్థించమని క్రైస్తవుల వద్దకు వెళ్లారు. అప్పుడు జరిగిన ఆసుపత్రి చికిత్సా సమయంలో ఆమెకు ఒక అద్భుతమైన వెలుగు కనపడి స్వస్థత కలిగింది. సమయం గడిచేకొద్దీ అతను కూడా ఒక బలమైన విశ్వాసిగా మారి, బాప్తిస్మం తీసుకున్నాడు. గతంలో అతను తిరిగిన క్రైస్తవ వ్యతిరేక బృంద సభ్యులు ఎంతో బలవంతం చేసినా అతను వారి మాట వినక క్రీస్తులో స్థిరపడ్డాడు. మద్యపాన బానిసైన అతని తండ్రి కి క్యాన్సర్ సోకినప్పుడు కూడా వారు మాంత్రికులు వద్దకు వెళ్లగా వారికి ఎటువంటి స్వస్థతా కలగలేదు. ఒకరోజు అతని తల్లిదండ్రులు కూడా ఆరాధనకు హాజరవ్వగా, శ్రీ బసవరాజు గారు, మిషనరీలు మరియు విశ్వాసుల ప్రార్ధనతో రాంఅర్జున్ వాగ్ తండ్రికి కూడా స్వస్థత లభించింది. ఈ స్వస్థతల ద్వారా అతని తల్లిదండ్రులు, సహోదరుల కుటుంబాలు, మాంత్రికుడైన అతని మామ, తాగుబోతులైన అతని బావమరుదులు కూడా క్రీస్తు నందు విశ్వాసం ఉంచి బాప్తిస్మాలు తీసుకున్నారు. హల్లెలూయ!

చర్చి స్థలం, చర్చి నిర్మాణం

కట్కారి ప్రజా సమూహానికి చెందిన పోషేర విశ్వాసులందరికీ తమ గ్రామంలోనే ఒక చర్చి కావాలనే కోరిక ఉండేది. అందుకై వారు రెండుపూటలు అన్న పానీయాలు మాని 40 రోజులు పాటు ప్రార్థించారు. దేవుడు వారి ప్రార్థనలకు ఒక ద్వారాన్ని తెరిచారు. చర్చి నిర్మాణంకై వారు శ్రీ దుత్త ఆలే, అతని సహోదరుని వద్ద నుండి రూ. 25000లకు 20వేల చదరపు అడుగుల స్థలాన్ని కొనడం జరిగింది. అక్కడ వారు సెయింట్ జాన్ చర్చ్ పేరిట ఒక మందిరాన్ని నిర్మించుకున్నారు. పోషేర పక్కా చర్చి మందిర శంకుస్థాపన 2012 సెప్టెంబర్ లో జరిగింది. ఈ చర్చి నిర్మాణానికి కోయంబత్తూర్ కు చెందిన నెల్సన్ రాజకుమార్ గారు దాతృత్వం వహించారు. ఈ చర్చి నిర్మాణ సమయంలో ఎటువంటి వ్యతిరేకతలూ ఎదురవ్వలేదు. కట్కారి ప్రజాసమూహం అంతటిలో మొట్టమొదటి చర్చి ఇదే. చర్చి నిర్మాణానికి దాతృత్వం వహించిన శ్రీ నెల్సన్ రాజ్ కుమార్ గారు, మొట్టమొదటి విశ్వాసి, సర్పంచ్ శ్రీ బాహుధర్మ గారి ద్వారానే చర్చి ప్రతిష్ఠాపన కార్యక్రమం చేయమని కోరారు. దానితో ఈ మందిర ప్రతిష్ఠాపనా కార్యక్రమం 2013 జూన్ 22వ తారీఖున శ్రీ బాహుధర్మ గారి చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ కనకరాజు గారి నేతృత్వంలోని కోయంబత్తూర్ ప్రార్థన బృందం వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మిషనరీలైన శ్రీ. శంకర్ గారు, శ్రీ. శ్రీనివాస్ గారు, శ్రీ. హేమంత్ కుమార్ గార్లు తమ కుటుంబాలతో సహా వచ్చి దేవుని మహిమపరిచారు. 2013 ఏప్రిల్ నెలలో శ్రీ పి జయచంద్రన్, శ్రీ క్రిస్టఫర్ గార్ల నేతృత్వంలో ముంబై నుండి వచ్చిన ప్రార్థనా బృందం వారు ఒక బావిని త్రవ్వడానికి సహాయ సహకారాలు అందించారు. కేవలం 35 అడుగులు త్రవ్వగానే ధారపాతంగా నీరు ఉబికి వచ్చింది. పోషేర చర్చి పక్కనే, 2015 డిసెంబరులో నాయకత్వం శిక్షణ శిబిరం కోసం ఒక గదిని కూడా నిర్మించడం జరిగింది.

## సంఘ కార్యక్రమాలు, ఇతర వివరాలు

ఆదివారం ఆరాధన జరుగుతున్న సమయంలోనే, చిన్నారుల కొరకు ప్రతి ఆదివారం సండే స్కూల్ నిర్వహించబడుతుంది. మన మిషనరీ గారి భార్య శ్రీమతి సన్మాత, కుమారి రేఖ, కుమారి సురేఖ, కుమారి స్వప్న లు క్రమం తప్పకుండా సండే స్కూల్ నిర్వహిస్తారు. విశ్వాసులు ప్రతీ సంవత్సర 7, 8 సార్లు ఔట్రీచ్ పరిచర్యకు వెళ్తారు. వారందరూ కరపత్రాలు పంచుతూ, రోగగ్రస్త బంధుమిత్రుల కోసం ప్రార్థనలు చేస్తారు, ఆరాధనా బృందాలు ఏర్పాటు చేస్తారు. అయితే, తలెత్తుతున్న హింసలు, జీవనోపాధి వలసల కారణంగా అన్ని గ్రామాల్లోనూ క్రమంగా ఆరాధనలు నిర్వహించబడటం లేదు. కేవలం 4 గ్రామాల్లో మాత్రమే ఆరాధనలు క్రమం తప్పకుండా నిర్వహించబడుతున్నాయి. పోషేర గ్రామంలో విశ్వాసులు ద్వారా 40 నుండి 50 మంది యేసుక్రీస్తుని అంగీకరించారు. ప్రతీ బుధవారం సాయంత్రం 6 నుండి 9 గంటల వరకు ఉపవాస ప్రార్థనలు నిర్వహించబడతాయి.

## ప్రార్థనాంశాలు

- ఇంకా మద్యపాన బానిసత్వం నుండి విడుదల పొందని కొంతమంది విశ్వాసుల కొరకు
- కడు బీదలైన కొంతమంది విశ్వాసులు, జీవనోపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి పోతున్నారు. వారికి, దేవుడు పోషేర గ్రామంలో సొంత వ్యవసాయ భూములను అనుగ్రహించి ఆశీర్వదించుటకు
- పోషేర విశ్వాసుల పిల్లలందరికి మంచి విద్యాభ్యాసం లభించుటకు. ఈ గ్రామంలో కేవలం 10 శాతం మంది పిల్లలు మాత్రమే విద్యాభ్యాసం చేస్తున్నారు. వలసల వలన వాళ్ళు పాఠశాలలకు వెళ్లడం లేదు.
- సినిమాలు చూస్తూ కాలాన్ని వ్యర్థపరుస్తున్న విశ్వాసుల కొరకు




**పుట్టిన రోజు**

రాబర్ట్ రాజలింగం, డౌజోపావ్ గైటె, చుంగ్లేన్‌లల్ సింగ్సట్, శ్రీమతి మెలొడి డింసోన్‌టింగ్ వైపై, సియాన్‌లుంగ్‌తాంగ్ జౌ టి.

# జమ్మూ

## రాంఘర్

### జాన్ ఎజంగ్ & లిబెని ఎజంగ్

గతంలో సువార్తను వ్యతిరేకించే కరోలి గ్రామస్తులు ఇప్పుడు ప్రార్థనా సమావేశం నిర్వహించడానికి ఆహ్వానం పంపారు. ప్రభువు అందించిన అవకాశాల ద్వారా చాలా మంది కొన్ని గ్రామాలలో ప్రకటించిన సువార్తను విన్నారు. గీత మరియు సునీత నిరంతర ప్రార్థన ఫలితంగా గర్భం దాల్చారు. సునీల్ మంచి ఉద్యోగం సంపాదించగలిగాడు.

గురువుల ఆశీర్వాదం పొందడానికి ఇతర రాష్ట్రాల వ్రచ్చే పజలు సత్యాన్ని తెలుసుకోవడానికి ప్రభువువైపు నడిపించాలని. క్రైస్తవ మిషనరీల ను లక్ష్యంగా చేసుకుని గ్రామాల నుండి బల వంతంగా వెళ్లగొట్టడానికి ప్రయత్నించే కొన్ని మతపరమైన మతోన్మాద సమూహాల పశ్చాత్తాపం కోసం. స్థానికుల్లో కొందరు చర్చిని మదర్సాగా వర్గీకరించి, మన తోటి విశ్వాసులను ఆరాధన సేవను విడిచిపెట్టమని ప్రలోభ పెడుతున్న వారి కొరకు. మన విశ్వాసులు అన్ని పరిస్థితులలోనూ తమ విశ్వాసాన్ని మరియు సాక్ష్యపు జీవితాలను కొనసాగించాలని.

## నౌషేరా

### సాయిక్ సుబానీ & ఎమి బ్యాక్యా

దేవరాజ్, అజయ్ కుమార్ మరియు రోహన్‌లాల్ కొత్తగా చర్చికి హాజరుకావడం ప్రారంభించారు. తన కుటుంబం నుండి విడిపోయిన సంజీవ్ ఇప్పుడు రాజీపడి కలిసి జీవిస్తున్నాడు. తన కుటుంబసభ్యుల హృదయపూర్వక ప్రార్థనల కారణంగా, మద్యానికి బానిసై తన కుటుంబాన్ని నిరంతరం వేధిస్తున్న కాలారాం ఇప్పుడు పశ్చాత్తాపపడి మారాడు. దేవుని దయతో అతను ఇప్పుడు పచన్ గ్రామంలో ఒక దుకాణాన్ని ప్రారంభించాడు.

మూగ మరియు సరిగ్గా వినలేని 18 ఏళ్ల పచన్‌కు స్వస్థత కొరకు. కిడ్నీలో వ్యాధితో బాధపడుతున్న సోరెన్‌లాల్ స్వస్థత కొరకు. ప్రమాదవశాత్తు తన టెర్రస్ నుండి పడిపోయిన రాధి త్వరగా కోల ుకోవాలని. తమ విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన అమిత్, అనిత మరియు సాక్షి పశ్చాత్తాపంతో ప్రభువు వైపు తిరిగి రావాలని. మద్యానికి బానిసై తన కుటుంబాన్ని పేదరికంలోకి నెట్టిన శేఖర్ మక్రి పశ్చాత్తాపపడి తన కుటుంబాన్ని పోషించాలని.




ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి ఆలివ్ జెన్నిఫర్ నతానియేల్ ఎడ్వర్డ్,

వి. సెంథిల్ మురుగన్

## రియాసి

### అయ్యనార్ డేవిడ్ & మన్‌ప్రీత్ కౌర్

క్యాన్సర్‌కు రొమ్ము తొలగింపు శస్త్రచికిత్స నుండి కోలుకుంటున్న మా మిషనరీ తల్లి ఎస్తేర్ ఆరోగ్యం కోలుకుంటున్నందుకు. మా మిషనరీ వస్తువులన్నింటినీ ఈ కొత్త ఫీల్డ్ రియాసికి సురక్షితంగా తీసుకురావడానికి దేవుడు మాకు సహాయం చేశాడు. మా మిషనరీ కుటుంబం రియాసి ఫీల్డ్‌లో అద్దెకు తీసుకుని ఉండటానికి ప్రభువు ఒక మంచి ఇంటిని కూడా అందించాడు. సలాల్ మరియు తల్వారా గ్రామంలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది మరియు విన్నవారు సానుకూలంగా స్పందిస్తున్నారు. డన్సాల్ గ్రామానికి చెందిన జీతు మిషనరీని తన ఇంట్లో ప్రార్థన చేయమని ఆహ్వానించాడు.

మా మిషనరీ మన్‌ప్రీత్ కౌర్‌ను తరచుగా వేధించే మైగ్రేన్ తలనొప్పి నుండి స్వస్థత కొరకు. ఈ ప్రాంతలో నివసించే మెజారిటీ గుర్జార్ ప్రజా సమూహం సువార్త పట్ల హృదయపూర్వక అవగాహన కలిగి ఉండి, యేసుక్రీస్తుపై విశ్వాసం వైపు నడిపించబడాలని. సలాల్, తల్వారా, వరదారి మరియు జోతిపుర గ్రామాలలో ప్రకటించబడిన సువార్త ఫలాలను ఇవ్వడానికి మరియు ఈ గ్రామాలలో ఆరాధన సమూహాలను స్థాపించడానికి. సువార్త పట్ల ఉత్సాహం మరియు ఆసక్తిని చూపించే తున్సాల్ గ్రామ ప్రజల ప్రార్థనలను ప్రభువు వినాలని.

## హిమాచల్

## రాంపూర్

### డా జపావో గైట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

జీప్ పరిచర్య ద్వారా మేము సువార్తను పంచుకోగలిగాము. పూజ తండ్రి అకస్మాత్తుగా కుప్పకూలి మూర్ఛపోయి, తన అవయవాలను కదపలేకపోయినప్పుడు, విశ్వాసంతో ప్రార్థనలు చేయగా ప్రభువు అతనికి అద్భుతమైన స్వస్థతను అందించాడు. రేఖ కుటుంబం రాత్రి 2 గంటలకు రక్తం వాంతి చేసుకుంటున్న తన బిడ్డ కోసం కలిసి ప్రార్థించినప్పుడు ప్రభువు వారి ప్రార్థనలకు సమాధానం ఇచ్చి స్వస్థతను అందించాడు.

నిర్మంత్ గ్రామంలో చర్చి ఆరాధన జరిగే ప్రక్కనే ఉన్న భూమిలో మరొక మతానికి చెందిన ప్రత్యర్థి ఆరాధన ప్రారంభించబడింది. సేవ సమయంలో, ప్రత్యర్థి బృందం సేవకు అంతరాయం కలిగించే ఉద్దేశ్యంతో లౌడ్ స్పీకర్లలో పాటలు ప్లే చేస్తున్నందున ప్రభువు ఈ అడ్డంకిని ఆపునట్లు ప్రార్థించండి. విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన అమన్-బర్మా కుటుంబం పశ్చాత్తాపంతో ప్రభువు వైపు తిరిగి రావాలని. ఆదివారం ఆరాధన సేవకు హాజరు కావడానికి ఆసక్తి చూపని టెక్లాక్ సమాజం ప్రభువుతో వారి ఆధ్యాత్మిక సంబంధంలో పునరుజ్జీవింపబడాలని.




### పుట్టిన రోజు

శ్రీమతి మరియమ్మల్ పాల్ సాలొమోన్, ఆర్. ఐజక్, శ్రీమతి బ్యూలా మురళీధరన్, శ్రీమతి జయ సౌందరి జె బరాజ్ శామ్యూల్, రబీంద్ర ముర్ము, దౌడ్ టుడు

## రోహ్రు

### జాన్సన్ శంకర్ & జెబరాణి

అకస్మాత్తుగా మూర్ఛపోయి నోటిలో నురగలు కారుతున్న రుషి అనే చిన్న అమ్మాయిని వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొంది దేవుని దయతో కోలుకుంది. పది సంవత్సరాల క్రితం అన్యాయంగా ఉద్యోగం కోల్పోయినందుకు పరిహారం అందించాలని కోర్టును ఆశ్రయించిన స్థానిక సువార్తికుడి తల్లికి తగిన పరిహారం అందించాలనే అద్భుతమైన కోర్టు తీర్పును బట్టి. పాలు ఇవ్వడం మానేసిన ఆవు కోసం అంజలి ప్రార్థనకు జవాబుగా ఆ ఆవు మళ్ళీ పాలు ఇవ్వడం ప్రారంభించింది. రీటాను చర్చికి వెళ్లకుండా ఆపిన ఆమె భర్త ఇప్పుడు ఆమెను అడ్డుకోవడం లేదు.

ఆకాంక్ష, కల్పన, విమల మరియు ముస్కాన్ విశ్వాసంలో అభివృద్ధి చెందడానికి. ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలు రాసిన అర్పిత్, వందన, వంశిక, పారుల్ మరియు సంజన మంచి మార్కులు సాధించడానికి. కాలేయంలో రాళ్లతో పోరాడుతున్న నిమ్ దేవి స్వస్థత పొందడానికి. విశ్వాసులు లెంటెన్ ప్రార్థన సమావేశాలలో ఆసక్తిగా పాల్గొనడానికి.

## రీకాంగ్పియో

### ఎ. శంకర్ & రూత్ మేరీ

దురాత్మప్రభావం నుండి సీమాన్ మరియు రాజ్ కుమార్ విడుదలను బట్టి. ఉపవాస ప్రార్థనలకు ప్రతిస్పందనగా అనిత భర్త గుండె జబ్బు నుండి స్వస్థత పొందాడు. నిర్వహించిన సువార్త ఔట్రీచ్ సమావేశాలలో చాలామంది మొదటిసారిగా యేసుక్రీస్తు శుభవార్తను విన్నారు. చాలామంది ఎల్డర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం మరియు ఉమెన్స్ మీట్‌లో పాల్గొన్నారు.

ఆరాధన సేవలలో క్రమం తప్పకుండా పాల్గొనే రూప మరియు ఆమె భర్త పూనం, సీమ, ఆశా, అశ్విన్, అవంతిక, కర్మాంగ్, మారిస్మాన్, రాజి మరియు అజయ్ తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి భయపడుతున్నందున ప్రభువు వారిని బలపరచునట్లు. టిబి కారణంగా కాలేయ వ్యాధితో బాధపడుతున్న ఇమాన్‌సింగ్ మామగారు స్వస్థత పొందాలని. విశ్వాసంలో వెనక్కి తగ్గిన వారు పశ్చాత్తాపపడి ప్రభువు వైపు తిరిగి చర్చికి రావాలని. ప్రభుత్వ పరీక్షలు రాసిన మన విశ్వాసుల పిల్లల భవిష్యత్తును ప్రభువు ఆశీర్వదించాలని.




***పుట్టిన రోజు***

శ్రీమతి గ్రేసి స్టాన్లీ జార్జి, శ్రీమతి గౌరమ్మ, శ్వేత అమరేంథిరన్, శ్రీమతి అన్నరోసిలిన్ ఐజక్ ఏబెల్

# పంజాబ్

## బటిండా

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుతబతి

సువార్త మొదటిసారిగా కొన్ని గ్రామాలలో ప్రకటించబడింది. జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది. సండే స్కూల్ టీచర్స్ ట్రైనింగ్ నిర్వహించడానికి ప్రభువు మాకు అవకాశం ఇచ్చాడు. ఆసుపత్రిలో చేరి మూత్రపిండాల శస్త్రచికిత్స చేయించుకున్న రాజాసింగ్ కోలుకున్నాడు మరియు పనికి వెళ్ళగలగుతున్నాడు.

జరగబోయే బహిరంగ విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమం కోసం. జీసస్ ఫిల్మ్ ప్రదర్శనలు ప్రభావవంతంగా ఉండునట్లు. పరిచర్య పట్ల మక్కువ కలిగి నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికుల కోసం. క్రమం తప్పకుండా చర్చికి హాజరయ్యే అర్దీప్, ఆకాష్ మరియు రీనా తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి. యువత మరియు మహిళల సమావేశం నిర్వహించబడి ఫలాలను ఇవ్వడానికి.

## మాన్సా

### దేబ్బృత్త బిశ్వాస్ & మన్నా సింగ్

విబిఎస్ మరియు సండే స్కూల్ టీచర్స్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. జెనర్ గ్రామానికి చెందిన గురుదీప్ తన సొంత ఇల్లు నిర్మించుకుని అక్కడకు వెళ్లడానికి దేవుడు సహాయం చేశాడు. క్యాన్సర్‌తో బాధపడుతున్న సకారియా గ్రామానికి చెందిన రెమి చేసిన ప్రార్థనలకు ప్రతిస్పందనగా, అతను క్రమంగా స్వస్థత పొందాడు.

గోగాగిర్, జెనర్ మరియు జెయా ప్రాంతాలలో ప్లాన్ చేయబడిన సత్సంగ్ కార్యక్రమం సజావుగా జరగాలని. జోయ్యా గ్రామానికి చెందిన అన్మోల్ తరచుగా స్పృహ కోల్పోయి పడిపోతుండగా స్వస్థత కోసం. మద్యానికి బానిసైన బల్దేవ్ తరచుగా గ్రామంలోని అందరితో గొడవలు పడుతుండగా, అతడు ఈ చెడు అలవాటును వదులుకునేట్లు. కొన్ని ప్రాంతాలలో ప్లాన్ చేయబడిన జీసస్ ఫిల్మ్ ప్రదర్శన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రసారం చేయబడాలని మరియు తద్వారా అనేకుల రక్షణ కొరకు.

## అహ్మాద్‌గర్ మండి

### కృపా రక్షణ & షకేనా

దుల్వాన్, జామ్వాల్, నాన్కట్ మరియు కేరా గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. వివిధ శారీరక వ్యాధులతో బాధపడుతున్న ధరందార్ హృదయపూర్వకంగా ప్రార్థించి రక్త పరీక్షలకు వెళ్ళగా, చాలా మంచి ఫలితాలను ఇచ్చింది. నాలుగు కుటుంబాలు కొత్తగా ఆరాధన సేవకు హాజరు కావడం ప్రారంభించాయి. విశ్వాసి రవి వివాహం అతని గ్రామంలో ప్రభువు మహిమార్థం జరిగింది.

గర్భవతులుగా ఉన్న అంజు మరియు రాజ్యలు రోగిరా గ్రామంలోని చర్చికి రావడం ప్రారంభించగా, ప్రభువు వారికి సుఖప్రసవం అనుగ్రహించునట్లు. 10వ తరగతి బోర్డు పరీక్షలు రాసిన ఆసు, కరణ్, నందిని మరియు సందీప్ మంచి మార్కులు సాధించడానికి. 12వ తరగతి బోర్డులు రాసిన నికితా మరియు అజయ్ విజయం సాధించడానికి. భయం మరియు సామాజిక ఒత్తిళ్ల కారణంగా ఇతరులు తప్పుదారి పట్టించడం వల్ల తమ క్రైస్తవ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి భయపడే విశ్వాసుల కోసం, వారి విశ్వాసానికి ఉన్న ఈ అడ్డంకులన్నింటినీ అధిగమించడానికి.




**పుట్టిన రోజు**

రామకృష్ణ అగ్గిబడ, బాలాజి నేతలం, అమరేంథిరన్, శ్రీమతి జెబ గ్రేస్ డేవిడ్, శ్రీమతి రుక్మణి హెమ్రోమ్

# ఉత్తరాఖండ్

## కిచ్చా

### కార్తికేయ &జయంతి

అనారోగ్యంతో చాలా బలహీనంగా ఉన్న లక్ష్విందర్ అనే విశ్వాసి క్రమంగా బలపడుతున్నాడు మరియు ప్రార్థనలకు ప్రతిస్పందనగా కోలుకుంటున్నాడు. టామ్ గ్రామంలో ఆదివారం చర్చి సేవ జరగడానికి. ప్రభువు విశ్వాసులను పొలంలో మంచి పంటతో ఆశీర్వదించాడు. చాలా రోజుల తర్వాత, ప్రభువు తన కృపతో మన విశ్వాసులు పొలం దున్నడానికి ట్రాక్టర్లను ఉపయోగించుకునేలా చేశాడు.

పక్షవాతంతో బాధపడుతున్న సిమ్రాన్‌కు ప్రభువు పూర్తి స్వస్థత ఇవ్వాలని. శాంతిపురం గ్రామంలో సువార్త ప్రకటన కోసం ద్వారాలు తెరువబడునట్లు. ఆదివారం ఆరాధన సేవలలో అనేకుల వచ్చునట్లు. ఆకాష్ క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించునట్లు. సుక్వీందర్ పిల్లలతో ఆశీర్వదించబడాలని. హింసల మధ్య మన విశ్వాసులందరూ తమ విశ్వాసంలో స్థిరంగా ఉండాలని. అన్ని సామాజిక అడ్డంకులు, క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకించే సమూహాలు మరియు కొన్ని గురుద్వారాల ద్వారా వున్న వ్యతిరేకతలను విశ్వాసులు ధైర్యంగా ఎదుర్కొనేటట్లు. ప్రజలు స్వేచ్ఛగా మరియు సత్యంతో ప్రభువును తెలుసుకోవాలని. పాల్ సురేష్ తన శరీరంలో వాపు నుండి స్వస్థత పొందాలని.

## దినేష్‌పూర్

### శివ కుమార్ & సుశీల

నోటి క్యాన్సర్‌తో పోరాడుతున్న కేదా గ్రామానికి చెందిన రాంగవి, విశ్వాసంతో చేసిన ప్రార్థనల ద్వారా అద్భుతమైన స్వస్థతను పొందింది మరియు గ్రామ ప్రజల ముందు తనను స్వస్థపరిచిన దేవుని గురించి ధైర్యంగా సాక్ష్యమిచ్చింది. కమలేష్‌కు కాలేయం నుండి రాళ్లను తొలగించడానికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. ప్రార్థనల ద్వారా జ్యోతి కాలులోని పెద్ద కురుపు తగ్గడం ప్రారంభమైంది. 5 గ్రామాల్లో ఫాలోఅప్ నిర్వహించబడుతోంది. సువార్తను కొద్దిమందితో పంచుకున్నారు.

సువార్త వినడానికి మరియు ప్రార్థన సమావేశానికి హాజరయ్యే కొద్దిమంది ఆధ్యాత్మిక వృద్ధి కోసం. గొంతులో సమస్యతో బాధపడుతున్న 12 ఏళ్ల ఆయుష్ స్వస్థత కోసం. జ్యోతికి తగిన జీవిత భాగస్వామి కోసం. విశ్వాసులు పొగాకు సేవించడం మరియు మద్యపాన వ్యసనం అలవాటును విడిచిపెట్టునట్లు.




### పుట్టిన రోజు

సుదర్శన్ థామస్ జయరాజ్, ఫ్రాంక్లిన్ ఎం.వై.
పథం.ఎ.ఎస్, శ్రీమతి సుర్జాకాంతి ఉదీప్తకుమార్ బాగ్,
గొడిసెల ప్రవీణ్

## మల్ధన్‌చూర్

### శిశు పాల్ & అనిత

6 మంది వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. బరం గ్రామంలో కొత్తగా రాత్రి ప్రార్థనా సమావేశం ప్రారంభించబడింది. దురాత్మ ప్రభావం నుండి సరస్వతి, అనిహాన్ మరియు దీపిక విముక్తి పొందారు. మోహన్ నగర్‌లో కొత్తగా ప్రార్థనా సమావేశం ప్రారంభించబడింది.

రాబోయే మహిళా సమావేశం ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా జరగాలని. బహన్‌పూర్ మరియు నారాయణ్‌పూర్ చర్చిలలో బహిరంగ విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమం కోసం. మన కొత్త విశ్వాసులైన ధారి, బరోడా మరియు పిర్మర్గి యొక్క ఆధ్యాత్మిక వృద్ధి కోసం. కాళిదాస్, కంధు, రంజిత్ మరియు సందీప్‌లు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడంలో ధైర్యంగా ఉండటానికి.

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & సుమిత్ర బెన్

తన స్నేహితురాలి ప్రార్థనల ద్వారా సువార్త విన్న ఒక అమ్మాయి ఇప్పుడు తన జీవితంలో యేసును మొదటి స్థానంలో ఉంచి, తన జీవితంలో విజయం సాధిస్తోంది. చాలా మంది కొత్త విశ్వాసులు చర్చికి వస్తున్నారు. రుక్కా గతంలో కోల్పోయిన తన పూర్వీకుల ఆస్తిని తిరిగి పొందేలా దేవుడు ఆమెకు సహాయం చేశాడు. మూర్ఛ వ్యాధి కారణంగా పని చేయలేకపోతున్న కుల్వాంద్, అతని ప్రార్థనలకు ప్రతిస్పందనగా క్రమంగా కోలుకుంటున్నాడు.

అకస్మాత్తుగా చూపు కోల్పోయిన బాలు తిరిగి చూపు పొందడానికి. కాలేయ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న కుమార్ పాల్ కోలుకోవడానికి. ఇంటి పై నుంచి జారిపడి గాయపడిన అంజలి కోలుకోవడానికి. క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నప్పటికి తమ స్థానిక మతపరమైన ఆచారాలకు ఆకర్షితులవుతున్న వారు విశ్వాసంలో స్థిరంగా నిలిచియుండునట్లు.

## మీ వెలుగు ప్రకాశిస్తుంది !

లాల్‌పూర్ అనే చిన్న గ్రామంలో తీవ్ర హింసను ఎదుర్కొంటున్న ఇద్దరు విశ్వాసులను స్థానికంగా ప్రభువును ఆరాధించడానికి అనుమతించలేదు, కాబట్టి వారు పొరుగు గ్రామానికి వెళ్ళేవారు. విశ్వాసులలో ఒకరైన కుమారి దేవి మరణించినప్పుడు, పొరుగు గ్రామానికి చెందిన విశ్వాసులు ఆమెకు క్రైస్తవ పద్ధతిలో సమాధిని నిర్వహించారు. విశ్వాసుల ప్రేమ మరియు ఐక్యతను చూసిన లాల్‌పూర్‌లోని రెండు కుటుంబాలు ప్రభువును అంగీకరించాయి. హల్లెలూయా !




**పుట్టిన రోజు**

పవన్ కుమార్

# హర్యానా

## రతియా

### కార్తికేయన్ & జయంతి

దయ్యం పట్టి మానసికంగా ప్రభావితమైన సత్పాల్‌ను ఇతర ప్రార్థనా స్థలాలకు తీసుకెళ్ళిన లాభం లేనందున వారు అతన్ని చర్చికి తీసుకువచ్చినప్పుడు విశ్వాసులు అతని కోసం తీవ్రంగా ప్రార్థించగా దురాత్మ ప్రభావం మరియు మద్యపాన వ్యసనం రెండింటి నుండి విముక్తి పొందాడు మరియు అతని కుటుంబం కూడా వారి పాత మార్గాలను విడిచిపెట్టింది. మణి కామెర్ల నుండి స్వస్థత పొందాడు. పరంజీత్ ప్రార్థన ద్వారా గర్భాశయంలోని తిత్తి నయమైంది. పుష్పకు ప్రార్థన ద్వారా దురాత్మ నుండి విముక్తి లభించింది.

అంజలి రాణి, ప్రేమ, గుకుమి భాయ్ మరియు భోలి కిడ్నీలో రాళ్ల సమస్య నుండి స్వస్థత కొరకు. సోనీ, సుర్జావన్, గిగున్ మరియు బాలా మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. మీనా మరియు సుమన్ థైరాయిడ్ సమస్య నుండి కోలుకోవాలి. బాపి మరియు ఓమి యూరిక్ యాసిడ్ సమస్య నుండి మరియు రావణిత్ కేలార్ ఊపిరితిత్తులలో నీరు చేరడం నుండి స్వస్థత కొరకు.

## తోషం

### అజయ్ బర్డే

4 సంవత్సరాలకు పైగా క్యాన్సర్‌తో బాధపడుతున్న బాస్ గ్రామానికి చెందిన బవన్ చర్చికి వెళ్లి ప్రార్థన చేయడం ప్రారంభించినప్పుడు క్రమంగా కోలుకుంటున్నాడు. జిట్టో మరియు ధునియా క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. ఈ ఫీల్డ్‌లోని విశ్వాసులు దేవుని మహిమ కోసం పరిచర్యలో చురుకుగా పాల్గొంటున్నారు. సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన నేహా మరియు జోగిందర్‌లకు ప్రభువు ఒక మగబిడ్డతో దీవించారు. కనక్ గ్రామానికి చెందిన సన్నీకి క్రైస్తవ జీవిత భాగస్వామిని ప్రభువు అనుగ్రహించారు.

క్రీస్తు యేసును విశ్వాసంతో విశ్వసించే కొత్తవారు, క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధపడుట్లు. బిజో, ముఖేష్, భవన్ మరియు సత్సంగ్ కార్యక్రమానికి కొత్తగా వచ్చిన వారి బలహీనతల నుండి విముక్తి కోసం. ఈ మిషన్ ఫీల్డ్ యొక్క కార్మికులను ప్రభువు గొప్పగా ఉపయోగించుకోవడం కోసం. బాలవాస్ గ్రామానికి చెందిన సుమిత్రకు సుఖప్రసవం కొరకు. మద్యం మత్తులో నిరంతరం తన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్న మన కొత్త విశ్వాసి లక్ష్మి సోదరుడు తన చర్యలకు పశ్చాత్తాపపడటం కోసం. ప్రభువు ఈ కుటుంబాన్ని ఆశీర్వదించునట్లు.




### పుట్టిన రోజు

ఎస్. ఇమ్మానుయేల్ రంజిత్‌సింగ్, జె. సాలొమోన్ జె బరాజ్, శ్రీమతి బిన్ని జ్ఞానం జాన్ దినేష్, శ్రీమతి అనియ జోసిఫిన్ వెంకటేశన్, శ్రీమతి రేణు అరుణ్ ఘంట, శ్రీమతి శారా మాల్టో మార్కస్

# రాజస్థాన్

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

విశ్వాసుల ఆధ్యాత్మిక వృద్ధి కోసం మాన్సా ప్రాంతంలో వన్ డే రిట్రీట్ జరిగింది. బిజలి గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు క్రీస్తును అంగీకరించి చర్చికి హాజరవుతున్నాయి. నాల ుక మరియు ముక్కు ద్వారా రక్తస్రావం అవుతున్న లక్ష్మాకు స్వస్థత లభించింది. హంస, రాధ మరియు కమల సాతాను బంధనాల నుండి విముక్తి పొందారు.

కొత్త తాలూకాల్లో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు. సాతాను ప్రభావంతో తన కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న మహేంద్ర విముక్తి కోసం, అతని కుటుంబంతో శాంతియుతంగా రాజీపడటానికి. గర్భస్రావమై రక్తస్రావమవుతున్న ఆశా కోసం, ఆమె ఆరోగ్యాన్ని తిరిగి పొందటానికి. గ్రామ మాంత్రికుడిచే ఆకర్షించబడిన సుశీల్, జలన్, రాజి మరియు శివ దురాత్మ ప్రభావం నుండి విడుదల పొందునట్లు.

## ఖజువాలా

### వి. కుమార్ & పాట్రిసియా

12 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. రోగుల కోసం వారి ఇళ్లలోనే ప్రార్థనలు జరిగాయి. వ్యక్తిగతంగా పరిచర్యలో ఆసక్తిగా పాల్గొనేవారిని బట్టి మరియు వారు ఇళ్లను సందర్శించి ప్రార్థనస్తూ నివాసితులకు సువార్తను పంచుకుంటున్నారు. చాలా సంవత్సరాలుగా అనారోగ్యంతో మంచం పట్టిన పోలో కౌర్ ప్రార్థన సమావేశానికి హాజరు కావడం ప్రారంభించిన తర్వాత ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది.

డిపార్ట్‌మెంట్ ఉచ్చులో చిక్కుకున్న బస్‌దేవ్ సింగ్ ప్రభువు సహాయంతో తనను తాను రక్షించుకోగలగడం కోసం. గీత దురాత్మ ప్రభావం నుండి విముక్తి కొరకు. సందీప్ మంచి ఉద్యోగం పొందడానికి, మనీషాకు తగిన క్రైస్తవ జీవిత భాగస్వామి కొరకు. మణిలాల్ కుటుంబం సామరస్యంగా మరియు శాంతితో జీవించడానికి. జరగబోయే పిల్లలు, యువత మరియు మహిళల సమావేశం విజయవంతంగా నిర్వహించబడాలి.

## నిర్ధారణ కాని ఇన్ఫెక్షన్ యొక్క వైద్యం !

కాంతిబాయి చాలా సంవత్సరాలుగా నిర్ధారణ కాని అనారోగ్యంతో బాధపడుతున్నారు. విస్తృతమైన పరీక్షలు చేసినప్పటికీ, అతను బలహీనంగా మారాడు మరియు పాలు మాత్రమే త్రాగగలిగాడు. ఒక క్రైస్తవ సమావేశానికి హాజరై ప్రార్థన చేయబడిన తర్వాత, అతని ఆరోగ్యం బాగా మెరుగుపడింది. అతని కుటుంబం మొత్తం యేసుక్రీస్తును అంగీకరించి ఆరాధన సేవలకు హాజరు కావడం ప్రారంభించింది.




ఉపవాస
ప్రార్థన దినం

***పుట్టిన రోజు***

గోల్డెన్ జె. ఇన్బరాజ్

## శ్రీ గంగానగర్

### బోదర్ అమృత్ & సువేరా మార్తా

ఆసుపత్రిలో చేరి, మరణానికి దగ్గరై క్లిష్ట పరిస్థితిలో ఉన్న నీలం విశ్వాసంతో చేసిన ప్రార్థనల ద్వారా కోలుకుంది. సుక్షె మరియు జస్పాల్ కుటుంబాలు నిరుద్యోగులుగా ఉన్న వారి కోసం ప్రార్థించినప్పుడు, ప్రభువు వారికి మంచి పనిని అందించాడు. గతంలో మూసివేయబడిన గజసింగ్‌పూర్‌లో ఆరాధన సేవను తిరిగి ప్రారంభించడానికి దేవుడు సహాయం చేశాడు.

రాత్రి సమావేశాలు నిర్వహించడానికి ఉన్న అడ్డంకులను అధిగమించడానికి. విశ్వాసుల నిరుద్యోగ యవ్వన పిల్లలు ప్రార్థనల ద్వారా మంచి ఉద్యోగం పొందగలగడానికి. వివాహానికి సిద్ధమైన యువతులు మంచి క్రైస్తవ జీవిత భాగస్వాములను కనుగొనగలగడానికి. సెక్టార్ 9 మరియు మోడా గ్రామాలలో సువార్తను ప్రకటించడానికి ఉన్న అడ్డంకులను అధిగమించడానికి మరియు ఆరాధన సమూహాలను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి.

## ఢిల్లీ

## పట్పర్గంజ్

### జాన్ డేవిడ్సన్ సెల్వరాజ్ & ఎస్తేర్

త్రిలోక్‌పురికి చెందిన విశ్వాసి సావిత్రి స్త్రీ జననేంద్రియ సమస్యతో బాధపడుతున్నప్పటికీ, గ్రామస్తుల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంది, ప్రభువుపై ఆమెకున్న అచంచలమైన విశ్వాసం కారణంగా స్వస్థత పొందింది. కొత్త ప్రాంతంలో సువార్తకు తెరవబడిన ద్వారాలను బట్టి. ఆదివారం తరగతి పరిచర్యలలో ఉత్సాహంగా పాల్గొనే యువతను బట్టి.

కరిష్మా మరియు దయానంద్ కుటుంబాలు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవాలి. షాలు మరియు నీలం దురాత్మబారి నుండి విముక్తి పొందాలి. ఆర్ముగం మరియు రాయల్ విల్సన్ మద్యపానం నుండి మరియు జాతిన్ ధినేష్ మరియు రాయల్ విల్సన్ ఆన్‌లైన్ జూదం అలవాటు నుండి విముక్తి పొందునట్లు. అజయ్ మరియు నిక్కీ కిడ్నీ సమస్య నుండి స్వస్థత కొరకు.

## ఉత్తర ప్రదేశ్

## భర్తన

### రాజన్ & జెబమలర్, అజిత్ పాండియన్

మన విశ్వాసి మనీషా ఇంట్లో కుక్కర్ పేలిన సంఘటనలో ప్రభువు ఆమె ప్రాణాలను కాపాడారు. సాధారణ ప్రసవం అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నప్పుడు చర్చి సభ్యులు సోనీ కోసం ప్రార్థించగా ప్రభువు ఆమెకు సాధారణ ప్రసవం ద్వారా బిడ్డను అనుగ్రహించాడు. ప్రార్థన ద్వారా బబ్లీ కడుపులోని తిత్తి నుండి నయమైంది. 11 మంది మహిళలు, 9 మంది యువత మరియు కొంతమంది పిల్లలు వయోజన అక్షరాస్యత కార్యక్రమం ద్వారా ఉత్సాహంగా నేర్చుకుంటున్నారు. ఉమేష్ 1వ అంతస్తు నుండి పడిపోయినప్పుడు దేవుని హస్తం అతన్ని ఆదుకుంది.

మన స్థానిక సువార్తికుడు శ్యామ్ సుందర్‌పై కేసు కొట్టివేయబడునట్లు. విజయ్ కుమార్, జైకరణ్ మరియు చర్చి పెద్ద తులసీరాంపై కేసు త్వరగా ముగిసిపోయి వారు తమ పత్రాలను త్వరగా పొందాలని. బిధున ఉపకేంద్రంలోని మన విశ్వాసులను బెదిరించే మత ఛాందసవాదులు దేవుని ప్రేమతో తాకబడాలని. మహిళా శిబిరం ఆశీర్వదకరంగా జరుగునట్లు.




***పుట్టిన రోజు***

జి. అబ్రహాం, శ్రీమతి జయంతి ఫ్రాన్సిస్

## హాసేరన్

### సురేష్ మాల్టో & ప్రేమలత

దేవుని కృపతో ఒక కొత్త గ్రామంలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది. చర్చికి హాజరు కావద్దని సంఘ నాయకుడు ఇచ్చిన హెచ్చరికను అధిగమించి, జోగి ప్రజా బృందం అతని ఆదేశాన్ని ధిక్కరించి, ఆరాధన సేవకు హాజరు కావడానికి ఆసక్తిని చూపుతుంది. ప్రమాదం నుండి పెద్దగా గాయం కాకుండా తప్పించుకున్న అజిత్ సింగ్ పై దేవుని రక్షణ ను బట్టి. ఒకప్పుడు విడిపోయిన రాంకుమార్ కుటుంబం ఇప్పుడు ఒకరితో ఒకరు రాజీ పడ్డారు.

క్రైస్తవ విశ్వాసం పట్ల తీవ్ర ద్వేషాన్ని ప్రదర్శించే జోగి జాతి సంఘ నాయకుడి హృదయాన్ని ప్రభువు తాకాలని. తన భార్యను క్రైస్తవ విశ్వాసాన్ని విడిచిపెట్టమని తరచుగా ఇబ్బందిపెడుతున్న కీర్తి భర్త పశ్చాత్తాపం కోసం. జ్వరం కారణంగా చూపు కోల్పోయిన మాన్సింగ్ తిరిగి చూపును పొందాలని. అనురాజ్ మరియు పూనం దుష్టాత్మ ఆధీనం నుండి విముక్తి పొందాలని.

## ఘటంపూర్

### జాంగ్‌ఖోలం తౌతాంగ్ & హౌజెల్

క్రైస్తవ విశ్వాసంపై తీవ్రమైన హింస ఉన్నప్పటికీ, కొంత మంది వ్యక్తులు ధైర్యంగా క్రీస్తు నిజమైన రక్షకుడు అని ఒప్పుకున్నారు. అను వివాహం ప్రభువు నామాన్ని మహిమపరుస్తూ జరిగింది. ఆశిష్ మరియు అభిషేక్ క్రైస్తవ బాలికలతో నిశ్చితార్థం చేసుకోవడానికి దేవుడు అనుమతించాడు. విశ్వాసం కోసం ఉన్న వ్యతిరేకత మధ్య కూడా, ఆటంకం లేకుండా నిర్వహించబడే ఆదివారం ఆరాధన సేవలు మరియు గృహ ప్రార్థన సమావేశాలను బట్టి. .

తమ పూర్వ మిషనరీ ఫీల్డ్ నుండి బదిలీ చేయబడి, కొత్త ఫీల్డ్‌లో బాధ్యతలు స్వీకరించిన రాజీవ్ మరియు రవీందర్ కోసం. పరిచర్య ఫలవంతంగా మరియు ఉత్పాదకంగా ఉండాలని. సాతాను శక్తుల బానిసత్వంలో ఉన్న శంకర్ మరియు సీతారాం కుటుంబాల విముక్తి కోసం. గ్రామంలోని అవిశ్వాసులు కొత్త విశ్వాసుల స్నేహాన్ని అంగీకరించి వారితో సాధారణంగా సంబంధం కలిగి ఉండటానికి. క్రీస్తు యేసు నామంలో అన్ని విభేదాలు బంధించబడాలని ప్రార్థించండి.

## విశ్వాస ప్రార్థన !

ఆంధ్రప్రదేశ్‌లోని దామలచెరువు ఫీల్డ్‌లోని చిట్టి నాయనచెరువుపల్లి గ్రామానికి చెందిన జకారి యా మరియు ఎలిజబెత్‌లకు చెందిన ఆవు విషపూరితమైన మూలికలను తినగా దాని కడుపు ఉబ్బి, తినడం మరియు త్రాగడం మానేసింది. ఆవు బతకదని చెప్పి పశువైద్యుడు తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. అయితే, ఆవు కోసం ప్రార్థన చేసిన తర్వాత, నూనె పూయడం ద్వారా, అది అద్భుతంగా కోలుకుని మళ్ళీ తినడం ప్రారంభించింది. హల్లెలూయా!




### *పుట్టిన రోజు*

శ్రీమతి బెరిల్ శిరోమణి ఎగలైవన్, పీటర్ ప్రభహరన్

# మధ్యప్రదేశ్

## దబ్రా

### సతీకాంత్ పరిచా & సాగరిక ప్రధాన్

రీనా మాంత్రికుల వద్దకు వెళ్ళినా, ఆ తర్వాత ప్రభువును అంగీకరించిన తర్వాత దేవుడు ఆమెను ఆమె కుటుంబ సమస్యలు మరియు వ్యాధుల నుండి విడిపించాడు. రీనా ప్రసవ సమయంలో దాదాపు చనిపోయే స్థితిలో ఉన్నప్పుడు దేవుడు ఆమె ప్రాణాన్ని కాపాడాడు. ఈ అద్భుతాలన్నింటి తర్వాత రీనా మరియు ఆమె కుటుంబం తమ పాత మార్గాలను త్యజించారు. అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న గణపతి ప్రార్థన మరియు చికిత్స ద్వారా తన జ్ఞాపకశక్తిని తిరిగి పొందాడు. రౌనక్ మరియు శైలేంద్రలకు జరిగిన ప్రమాదంలో కాలిన గాయాల కారణంగా నడవలేని స్థితి నుండి ప్రభువు స్వస్థపరిచాడు.

విజయ్ మరియు బోయిజంతి 23 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నందున వారికి పిల్లలు పుట్టాలని. సిఎంసి హాస్పటల్‌లో సికిల్ సెల్ అనీమియాకు చికిత్స పొందుతున్న మా మిషనరీ కుమార్తెను దేవుడు స్వస్థపరచాలని. బాబుసింగ్ కుటుంబం వారి ఆధ్యాత్మిక జీవితంలో ఎదగాలని. రాబోయే అన్ని కార్యక్రమాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరగాలి.

## చిరియా

### మహేంద్రన్ & పుష్పం

నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ద్వారా ప్రయోజనం పొందిన 270 మంది. రెండు ప్రదేశాలలో నిర్వహించిన 2 రోజుల ఉపవాస ప్రార్థనలకు వంద మందికి పైగా విశ్వాసులు హాజరై, భారంతో దేశం కోసం ప్రార్థించారు. 7 సంవత్సరాల క్రితం చెట్టుపై నుండి పడి అపస్మారక స్థితిలో ఉన్న మన్సారం కొరకు విశ్వాసులు ప్రార్థించినప్పుడు తిరిగి స్పృహ పొందాడు. పాప సెట్నా బెన్ ప్రమాదవశాత్తు మంటల్లో పడిపోయినప్పుడు దేవుడు ఆమెకు ఇచ్చిన అద్భుతమైన రక్షణను బట్టి. ప్రసవ సమయంలో లక్ష్మణిని ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నప్పుడు దేవుడు ఆమెకు ఇచ్చిన సురక్షితమైన ప్రసవాన్ని బట్టి. సునిభాయ్ దురాత్మబారి నుండి విముక్తి పొందింది. సేవంత తన కుటుంబ జీవితంలో కొంతకాలం పాటు కష్టాలు ఎదుర్కొన్నటిప్పటికీ తన భర్తతో ప్రార్థన ద్వారా ప్రశాంతంగా జీవించగలుగుతుంది.

రోహిత్‌ను కుష్టు వ్యాధి నుండి, నడవలేని మరియు మాట్లాడలేని 4 సంవత్సరాల చిన్నారిని, టిబి నుండి సునీల్‌ను, ప్రసవం తర్వాత మంచం పట్టిన సెమాంఘాట్‌కు చెందిన రీటాను, పక్షవాతం నుండి బిల్‌గేట్‌కు చెందిన జెరోమ్‌ను, తుంటి క్రింద కదలలేని రోహిత్‌ను దేవుడు స్వస్థపరచాలని. మాల్‌గాన్ మరియు జుమ్ఖి గ్రామాల్లో నిలిపివేయబడిన ఆదివారం సేవ తిరిగి ప్రారంభించాలని.




**పుట్టిన రోజు**

సుచిత్ర లిమ్మా

## గుణ

### టి. సతీష్ & షర్మిల

సికోరా గ్రామానికి చెందిన ఆకాష్ చాలా రోజుల ుగా నడవలేకపోతుఉన్నందున విశ్వాసులు అతని కోసం తీవ్రంగా ప్రార్థించినప్పుడు అతను నడవగలిగాడు. 12వ తరగతిలో చెడు స్నేహం కారణంగా మద్యానికి బానిసైన మా విశ్వాసి కొడుకుకు దేవుడు ఇచ్చిన విముక్తి మరియు కొత్త జీవితంను బట్టి . అంబ్రోయ్ గ్రామానికి చెందిన లంబభాయి ప్రాణాంతక వ్యాధి నుండి స్వస్థత పొందాడు. స్థానిక సువార్తికని కుమారుడు దీపక్ తీవ్రమైన కడుపు నొప్పి నుండి స్వస్థత పొందాడు మరియు తన చదువును కొనసాగించగలిగాడు.

అనేక సంవత్సరాలుగా దుష్టాత్మ ప్రభావంలో ఉన్న మోసిబేటి విడుదల కోసం. సుక్నిభాయి కడుపు మంట మరియు నొప్పి నుండి స్వస్థత కోసం. మిషనరీ షర్మిలను మూర్ఛ నుండి దేవుడు స్వస్థపరచాలని. మరో రెండు కొత్త ఫీల్డ్‌లను ప్రారంభించడానికి తీసుకున్న ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించాలి. కామికి, ఆమె గర్భంలోని శిశువుకు సరైన చికిత్స లేకపోవడం వల్ల ఆమె తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది, ఆమె స్వస్థత కోసం.

## అస్సాం

## గోగాముఖ్ (ధఖువకనా)

### డెన్సింగ్ ఆర్ & కవిత

గ్రామ పంచాయతీ సర్పంచ్ నుండి వ్యతిరేకతను ఎదుర్కోవడానికి మరియు దానిని అధిగమించడానికి దేవుడు మన మిషనరీలకు ఇచ్చిన కృపను బట్టి. పుయినుకుట్టికి తాను బాధపడుతున్న కాలు నొప్పి నుండి స్వస్థత చేకూర్చినందుకు. చాలా తరచుగా ఇంటి నుండి పారిపోయిన పీటిడోలీకి ప్రార్థన ద్వారా విముక్తి లభించింది. దినిగిరి కౌన్, అంజలి కౌన్, డింగ్రి కౌన్ మరియు పతిరామ్సుక్ గ్రామాలలో సువార్తకు తెరిచిన తలుపులను బట్టి. తప్పిపోయిన ప్రజలలో పంట పండుగ బాగా జరుపుకున్నారు. మా మిషనరీ కుమార్తె లిసా మిరాకిల్ కు మంచి ఆరోగ్యాన్ని బట్టి.

పక్షవాతం మరియు తీవ్రమైన మోకాలి నొప్పి నుండి ధీర్గమన్ స్వస్థత పొందాలని. సువార్తలో ఆసక్తి చూపే సుమోయి పాంకింగ్, అహెూమా, దుర్పోటి, త్రాసింగ్ కమాన్ మరియు జెరినా డోపాన్ ప్రభువుపై తమ విశ్వాసాన్ని త్వరలో ఒప్పుకోవాలని. ఊపిరితిత్తుల సమస్య కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న మాలతి నాథే స్వస్థత పొందాలని. హతియమోరా, హాథిరామ్ మరియు కోసుతుకి నుండి వచ్చిన విశ్వాసులు ఆదివారం సేవలకు ఎటువంటి అడ్డంకులు లేకుండా హాజరై విశ్వాసంలో ఎదగాలని. ఏప్రిల్ 15న చిన్న ఆపరేషన్ చేయించుకోబోయే లిసా మిరాకిల్ స్వస్థత కొరకు.




### పుట్టిన రోజు

శ్రీమతి లిడియా సుదర్శన్ థామస్, శ్రీమతి అహోని హుతోయ్ అచుమి, ఎస్. క్రిస్టియన్ ప్రకాష్, శ్రీమతి జెబ మలర్ రాజన్

## లఖింపూర్

### అరోన్సింగ్ నార్జారీ & రీనా

మన విశ్వాసి దుబా శంకరాంగ్ పని నుండి తిరిగి వస్తున్నప్పుడు జీపు నుండి పడిపోయిన సంఘటనలో ప్రభువు అద్భుతమైన రక్షణను బట్టి. లఖింపూర్‌లో ఉన్న చర్చితో పాటు శిక్షణా కేంద్రం నిర్మాణాన్ని ప్రారంభించగలుగుతున్నందుకు. గత నెలలో ప్రణాళిక చేయబడిన పరిచర్య అంతా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగింది.

దేవునికి మహిమ తెచ్చే అన్ని చర్చి మరియు మిషన్ సంబంధిత కార్యకలాపాలలో మా స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొనాలని. ఈ ఆర్థిక సంవత్సరం చివరిలో ఫీల్డ్‌లోని అన్ని ఆర్థిక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మా స్థానిక సువార్తికుడిపై ఆయన కృప కోసం. మన విశ్వాసి నరేన్ షిండేను తన స్వదేశీ విశ్వాసానికి తిరిగి రావాలని బలవంతం చేసే కుటుంబ సభ్యుల హృదయాలను ప్రభువు తాకాలని. నరేన్ తన క్రైస్తవ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి మరియు ప్రభువు తనను రక్షించాలని.

# బీహార్

## చతాపూర్

### పవార్ దినేష్ భరుడే & చిలాబాయి, రవి & సుధ

16 మంది వ్యక్తులు తమ పాత పాపపు జీవితాన్ని త్యజించి క్రీస్తులో కొత్త జీవితాన్ని స్వీకరించారు. అనేక గ్రామాలలో సువార్త ప్రచారం జరిగింది. మస్కాన్ మరియు ఉరియారక్క గ్రామాలలో సువార్త పట్ల ఉన్న తీవ్ర వ్యతిరేకత బాగా తగ్గింది. లాల్పూర్ గ్రామానికి చెందిన సుగుకర్ క్రైస్తవ పద్ధతిలో అంత్యక్రియలు సజావుగా జరగడానికి పొరుగు గ్రామానికి చెందిన విశ్వాసులు సహాయం చేశారు.

ప్రార్థన సమావేశానికి హాజరుకావడాన్ని వ్యతిరేకిస్తున్న సంతోష్ మరియు కుష్బు తండ్రి పశ్చాత్తాపం కోసం. తన జీవితంలో క్రీస్తును అంగీకరించినందుకు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న సాగన్ సాధను ప్రభువు బలపరచడం కోసం. హరిరక్క గ్రామంలో క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకిస్తున్న మోహన్ మండల్ పశ్చాత్తాపం కోసం. గత 50 సంవత్సరాలుగా నివసిస్తున్న భూమి నుండి బహిష్కరించబడాలని ఆదేశించబడిన లాల్పూర్‌కు చెందిన హిర్లా సదాపై దేవుని న్యాయం జరగడం కోసం.




### పుట్టిన రోజు

శ్రీమతి హెప్సిబా జాకబ్ ప్రదీప్ కుమార్,
శ్రీమతి కన్మణి పరిమళం రాజాసింగ్

# జార్ఖండ్

## రాజమహల్ కమ్యూనిటీ కళాశాల

### స్టాలిన్ జీవా & సెల్వ రాణి

మిషనరీలకు మరియు విద్యార్థులకు వివిధ విషపూరిత పాములు మరియు కీటకాల నుండి ప్రభువు ఇచ్చిన రక్షణను బట్టి. మా 12వ తరగతి విద్యార్థులు తమ బోర్డు పరీక్షలు బాగా రాయడానికి ప్రభువు సహాయం చేసాడు. మా క్యాంపస్‌లో మిషనరీలు, స్థానిక సువార్తికులు మరియు స్వచ్ఛంద సేవకులకు ఇచ్చిన వివిధ రకాల శిక్షణలను బట్టి.

చాలామంది కంప్యూటర్, నర్సింగ్, టైలరింగ్, డ్రైవింగ్, వెల్డింగ్ మరియు ఎలక్ట్రికల్స్ కోర్సులలో చేరి ప్రయోజనం పొందాలని. నర్సింగ్ మరియు కంప్యూటర్స్‌ను బోధించడానికి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులను పొందాలని. కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ప్లేస్‌మెంట్‌లు లభించి ప్రభువులో ఎదగాలని. విద్యార్థులకు డ్రైవింగ్ నేర్పించడానికి ఒక వాహనం కొనుగోలు చేయాలి. మిషనరీ రాణి స్టాలిన్‌ను రుమటాయిడ్ ఆర్థరైటిస్ నుండి దేవుడు స్వస్థపరచాలని. కమ్యూనిటీ కళాశాల స్పాన్సర్ చేసిన మిషనరీ సురేష్ మాల్టోను దేవుడు ఉపయోగించుకోవాలని.

## జామ

### మున్నా మోహిందీయార్ & సుమితాదాస్

దేవుని కృప ద్వారా ముగ్గురు వ్యక్తులు తమ పాత పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, కొన్ని గ్రామాలలో సువార్తను పంచుకున్నారు. విశ్వాసులందరికీ ఆధ్యాత్మిక సమావేశం నిర్వహించబడగా అది ఒక ఆశీర్వాదకరమైంది.

పెద్దలు చర్చిని ఆధ్యాత్మికంగా నిర్వహించాలని. వర్షాకాలం తర్వాత పని కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళే విశ్వాసులు తమ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని. కొత్త విశ్వాసులు సమాజం పట్ల భయాన్ని అధిగమించి, క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా బహిరంగంగా ప్రకటించాలని. పరిచర్యకు అడ్డంకిగా ఉన్న లుకిరాం అనే మాంత్రికుడు పశ్చాత్తాపపడి ప్రభువును అంగీకరించునట్లు.

# క్రీస్తులో నూతన జీవితం!

ఇగత్‌పురి ఫీల్డ్‌లోని వహర్ బడా గ్రామానికి చెందిన కృష్ణన్ మరియు కుసుంబు దంపతులు ఒకప్పుడు తమ పొరుగువారి నుండి దూరంగా ఉన్నారు, చిన్న విషయాలకే నిరంతరం మాటలతో వాదించేవారు. అయితే, వారు క్రీస్తు సువార్తను స్వీకరించిన తర్వాత, ప్రభువు వారి హృదయాలను తాకుతూ మాట్లాడాడు, తన ప్రేమను వారి పొరుగువారితో పంచుకోవాలని వారిని కోరాడు. కుసుంబు ప్రార్థించాడు మరియు దేవుని సహాయంతో, వారి మధ్య ఉన్న చేదును వదిలించుకున్నాడు. అతను పొరుగువారితో దయతో మాట్లాడటం ప్రారంభించాడు. పొరుగువారు , వారి విరోధులు, మార్పును చూసి ఆశ్చర్యపోయారు మరియు క్రీస్తు ప్రేమ గురించి తెలుసుకోవడం ప్రారంభించారు. ఇప్పుడు, రెండు కుటుంబాలు శాంతితో జీవిస్తున్నాయి మరియు దేవుని నామం మహిమపరచబడింది. హల్లెలూయా!




### పుట్టిన రోజు

బసుదేవ్ మాల్టో, శ్రీమతి జెబ తెబెరల్ వేదమాణిక్యం, సూరజ్ ముఖి

## భగయ్యు

### పి. జెబకుమార్ & పాన్‌లత

కమ్యూనిటీ హాలులో నిర్వహించిన స్థానిక సువార్తికుల సమావేశంలో పాల్గొన్న రాజ్‌మహల్ ఫీల్డ్‌లోని స్థానిక సువార్తికులందరూ ఆశీర్వదించబడ్డారు. ఒకచోట జీసస్ ఫిల్మ్ ప్రదర్శించడానికి దేవుడు తెరిచిన తలుపులు మరియు కొత్త మిషన్ ఫీల్డ్ స్థాపించబడినందుకు. బాదాలా గ్రామంలో క్రైస్తవ విశ్వాస ప్రజలకు చాలా ఇబ్బంది కలిగించిన సావపతియకు అకస్మాత్తుగా పక్షవాతం రాగా చర్చికి తీసుకువచ్చి ఆమె కొరకు ప్రార్థించినప్పుడు ప్రభువు ఆమెకు అద్భుతమైన స్వస్థతను ఇచ్చాడు మరియు ఈ రోజు ఆమె తన కుటుంబంతో కలిసి ఆరాధన సేవకు హాజరవుతోంది. మసూరియా గ్రామానికి చెందిన విశ్వాసి శివదర్శన్ మరణించినప్పుడు, అతని కుటుంబ సభ్యులు అతని మృతదేహాన్ని ఖననం చేయడాన్ని వ్యతిరేకించారు. కానీ స్థానిక పోలీసుల సహాయంతో, అతని మృతదేహాన్ని క్రైస్తవ పద్ధతిలో ఖననం చేశారు.

మన మిషనరీ కాలులో పగులు, వెన్నునొప్పి, మూత్రపిండాలు మరియు కంటి వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నందున్న ప్రభువు స్వస్థత కొరకు. తలలో క్యాన్సర్ కణితితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 2 సంవత్సరాల పాప ఎస్తేర్ మించ్ దైవిక స్వస్థత పొందడానికి. తమ క్రైస్తవ విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలుకు సిద్ధమవుతున్న వారిని ఆపడానికి ప్రయత్నించే బజరంగి పశ్చాత్తాపం కోసం. ప్రభువును తెలుసుకోవడానికి మరియు ఆయనను తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి చర్చికి కొత్తగా వచ్చే వారి కోసం.

## ఎల్.టి.ఐ. కడువ

### సుందర్ దురై & మెల్బిన్ రెజిని

రాబోయే విబిఎస్ 2025 సీజన్ కోసం కొత్త పాటల రికార్డింగ్‌ను పూర్తి చేయగల్గినందుకు. నెలవారీ ప్రార్థన సమావేశంలో విశ్వాసులు ఉత్సాహంగా చేరి ఈ దేశం యొక్క రక్షణ కోసం ప్రార్థించారు. కుస్మా గ్రామంలో కొత్తగా నిర్మించిన చర్చి దేవుని మహిమ కోసం ప్రతిష్ట చేయబడింది. సంతల్ క్రైస్తవ సమావేశంలో అనేక మంది పాల్గొని ఆశీర్వదించబడ్డారు. ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కోసం గత నెలలో జరిగిన వివిధ శిక్షణా సమావేశాలకు నమ్మకంగా హాజరైన వారందరికీ ప్రభువు దయతో సహాయం చేశాడు.

బాగ్‌వంత్ చర్చి యొక్క ఫ్లోరింగ్ పని విజయవంతంగా పూర్తి కావాలని. మాంత్రికులు మరియు గ్రామ పెద్దల రక్షణ కోసం. నిరక్షరాస్యులైన ప్రజలకు మరియు సువార్త వినేవారికి, లేఖనాలను అర్థం చేసుకోవడానికి మరియు ప్రభువు మార్గం వైపు నడిపించబడటానికి ఆడియో బైబిల్‌ల అవసరత కోసం. విబిఎస్ పాఠ్య ప్రణాళిక పుస్తకాల ముద్రణ విజయవంతంగా చేపట్టబడాలని. ఈ లెంట్ సీజన్‌లో మన విశ్వాసులు ప్రభువుతో లోతైన సంబంధంలో ఎదగాలని. యేసుక్రీస్తును విశ్వసించే వారు ఎటువంటి అడ్డంకులు లేకుండా బహిరంగంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకోవాలి. కుడి కాలులో గాయంతో పోరాడుతున్న మన విశ్వాసి సుబాన్ ముర్ము వైద్యం పొందాలని.




### పుట్టిన రోజు

ఎం. కింగ్లే ఐజక్ జాన్సన్, శ్రీమతి అమృత కుమార్ పాల్,
జె. శ్రీనివాసన్, ఆర్. దేన్‌సింగ్,
అస్తబన్ ఆదిత్య కుమార్ లిమ్మా

## మసాలియా

### తోట్చుయియో షిమ్రా ఎస్. & జెరినా

రెండు విశ్వాసుల శిబిరాలను నిర్వహించడానికి మాకు అవకాశం ఇచ్చినందుకు, చిన్న ప్రార్థనా మందిర నాయకులు సమావేశమయ్యారు మరియు చర్చి పెద్దల శిబిరం సజావుగా సాగింది. పంజాబ్ ప్రాంతంలో 4 నెలలకు పైగా తప్పిపోయిన పిధనాథ్ టుడు ప్రార్థనలకు ప్రతిస్పందనగా సురక్షితంగా కనుగొనబడ్డాడు. మా కొత్త విశ్వాసి కామోస్ కిస్కు కాలు వాపు నుండి స్వస్థత కలిగింది. పడిపోయి నడవలేని స్థితిలో ఉన్న స్థానిక సువార్తికుడు మోతీలాల్ ప్రభువు నుండి స్వస్థత పొందాడు. టిబితో బాధపడుతున్న విశ్వాసి కురేయ హెంబ్రోమ్ చికిత్స మరియు ప్రభువు యొక్క స్వస్థత శక్తి ద్వారా క్రమంగా కోలుకుంటున్నాడు.

మన కొత్త విశ్వాసులు దేవుని వాక్యంలో లోతుగా పాతుకుపోవడానికి. సువార్తపై ఆసక్తి చూపే కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. మానసిక నిరాశ నుండి బాబుసోల్ టుడు స్వస్థత కోసం, మూత్రపిండాల వ్యాధి నుండి కోలాబి హెంబ్రోమ్, చెడు అలవాట్ల బానిసత్వంలో ఉన్న విశ్వాసులు విముక్తి పొందటానికి. సత్తాబహార్ చర్చిలో ప్రభువు ఆధ్యాత్మిక పునరుజ్జీవం కొరకు. సిట్టల్ గ్రామానికి చెందిన మహారాణి మరియు సోనా మారండి దురాత్మ ప్రభావం నుండి విముక్తి కోసం. వారి కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి.

# ఒడిస్సా

## జగన్నాథ్‌పూర్

### బసుదేయో మాల్టో & బసంతి మాల్టో

కొన్ని గ్రామాలలో బహిరంగంగా సువార్త ప్రకటించబడింది. దేవుని సహాయంతో కుండిజోరా మరియు మురుబొట్ట గ్రామాలలో కొత్త విశ్వాసుల శిక్షణ సమావేశం నిర్వహించబడింది. కరకేష్టినా చర్చిలో 7 రోజులు మరియు ధుర్సాయి మరియు పైహాటు చర్చిలలో 2 రోజులు ఉపవాస ప్రార్థన సమావేశం నిర్వహించబడింది. బరాజమడ గ్రామంలోని చర్చికి ఆనుకొని శిక్షణా కేంద్రం ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్మించబడుతోంది. పిర్వార్ ప్రజల సమూహం సువార్త వినడానికి ఆసక్తిని ప్రదర్శిస్తోంది.

మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న సుఖ్‌లాల్ లగురి స్వస్థత పొందాలని. పరజంపాని గ్రామానికి చెందిన మీరు జెరాయ్ మరియు మజ్కాన్ గ్రామానికి చెందిన మీరు హెబురు గర్భం దాల్చి పిల్లలతో దీవించబడాలని. పక్షవాతంతో బాధపడుతున్న లిసిముడి గ్రామానికి చెందిన గురుబైర్ లగురి స్వస్థత పొందాలని. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న బండ్‌పెడ గ్రామానికి చెందిన 8 ఏళ్ల ముదిరాం లగురి స్వస్థత పొందాలని. ఏప్రిల్ 24-26 తేదీలలో జరగనున్న ప్రాంతీయ స్థాయి మహిళా మేళా ఆశీర్వాదంగా ఉండాలని.




### పుట్టిన రోజు

ప్రభాకర సారథి, పి. బాబు,
శ్రీమతి ఎం. మేరి ఝాన్సీ రాణి బెన్నర్

## ధల్భూమ్ఘర్

### ప్రమోద్ కుమార్ & జశోదాబెన్

జావ్నా సోరెన్ విషపూరిత పాము కాటు నుండి అద్భుతమైన రక్షణ పొందారు. స్థానిక సువార్తి కుడి తల్లి అంత్యక్రియలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగాయి. మా స్వచ్ఛంద సేవకుడు బిస్ సోరెన్ కుటుంబానికి దేవుడనుగ్రహించిన బిడ్డను బట్టి. మా విద్యార్థి పుదురాం హన్స్డా వీధి కుక్క కాటుకు గురైనప్పుడు అతనికి తక్షణ చికిత్స అందించినందుకు. 10వ మరియు 12వ తరగతి బోర్డు పరీక్షలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాస్తున్న మా విద్యార్థులు.

మోకాలి నొప్పి నుండి మాగి ముర్ము మరియు రక్తపోటు నుండి గయా హన్స్డా స్వస్థత కోసం. ప్రభువు పరిచర్యలో నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికులను ప్రభువు లేవనెత్తడం కోసం. మన విశ్వాసుల జీవితాల్లో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కోసం. విశ్వాసులు ప్రభువుకు సాక్షిగా సత్యవంతులుగా ఉండటానికి, సువార్తను ప్రకటించడానికి ఉత్సాహంగా ఉండటానికి.

## దెంకనల్

### అశోక్ నాయక్ & సురభి నాయక్

చేతబడి చేసిన జయరాం గుయాన్ భార్య అకస్మాత్తుగా మరణ అంచున ఉన్నప్పుడు, విశ్వాసుల ప్రార్థనలకు ప్రతిస్పందనగా ప్రభువు ఆమె ప్రాణాన్ని కాపాడారు. నేడు జయరాం మరియు అతని భార్య తమ పాత జీవితాన్ని త్యజించారు. గతంలో తీవ్రంగా ప్రార్థించిన తర్వాత నడవలేని బిర్సింగ్ కుర్తి ఇప్పుడు నడవగల గుతున్నాడు. కొన్ని గ్రామాలలో సువార్త కొత్తగా ప్రకటించబడింది.

మీనా, జీలి, జలేశ్వర్, కుతుపారి, బెనిట్ట మరియు సీత శరీరంలోని వివిధ వ్యాధుల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారి పూర్తి స్వస్థత కోసం. విశ్వాసులు వారి ఆధ్యాత్మిక పెరుగుదలలో మరియు ప్రభువు జ్ఞానంలో అభివృద్ధి చెందడానికి. వివిధ గ్రామాలలో సువార్త విన్న వారి హృదయాలలో ప్రభువు పని చేయుటకు మరియు వారు విశ్వాసంలో ఎదుగునట్లు.

## దేవుడు విజయాన్ని ప్రసాదిస్తాడు !

రంగ్ధా గ్రామంలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడినప్పుడు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో అధికారులు పరిచర్యను నిలిపివేశారు. మరుసటి రోజు, ప్రదర్శిస్తే మిషనరీలను కొట్టడం లేదా చంపడం జరుగుతుందని గ్రామస్తులు విశ్వాసులను హెచ్చరించారు. విశ్వాసులు పోలీసులకు ఈ విషయాన్ని నివేదించారు మరియు మీ అందరి హృదయపూర్వక ప్రార్థనలతో, దేవుడు జోక్యం చేసుకుని, ఆదివారం సేవ ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగడానికి అనుమతించాడు. రంగ్ధాలో పునరుజ్జీవనం కోసం మరియు అక్కడ విశ్వాసులు వారి విశ్వాసంలో దృఢంగా నిలబడునట్లు ప్రార్థిద్దాం.




***పుట్టిన రోజు***

జె. రూబెన్ శామ్యూల్, శ్రీమతి లిస్సి బబచన్, శ్రీమతి ప్రిసిల్లా రమేష్ వేల్‌రాజ్, శ్రీమతి గీతాంజలి నాయక్, జాన్ డేవిడ్‌సన్ సెల్వరాజ్

## కియోంఝర్

### ప్రత్యూష్ నాయక్ & మారిథాయ్ లియోనా

గుట్టుంగ గ్రామానికి చెందిన కలోసన ముండా సాతాను దాడిలో ఉన్నప్పుడు, ఆమెను బెస్రా చర్చికి తీసుకురాగా, విశ్వాసులు అతని కోసం ప్రార్థించినప్పుడు, ప్రభువు అతన్ని దుష్టాత్మ స్వాధీనం నుండి విడిపించాడు. కూని కుమార్తె హర్షిణి ఉపవాస ప్రార్థనకు క్రమం తప్పకుండా హాజరవుతుండగా విశ్వాసులు ఆమె కోసం ప్రార్థించగా ఆమె దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందింది. దుష్టాత్మ స్వాధీనంలో ఉన్న రష్మిత గోపే విముక్తి పొందింది. క్రైస్తవ విశ్వాసం కోసం పొరుగువారి నుండి హింసలు ఉన్నప్పటికీ, ఇప్పటికీ ప్రభువును పట్టుకున్న జీను మరియు ఆమె తల్లి విశ్వాసాన్ని ప్రభువు బలపరిచాడు. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న చర్చి పెద్ద బుధ్రామ్ వైద్యం పొందడానికి.

హండిపోంగాలో చర్చి నిర్మాణం విజయవంతంగా పూర్తి కావడానికి. బెంబోరి చర్చిలో బోర్‌వెల్ తవ్వడానికి. జోగ్డాలా, ఉచబలి, సేన మెట్టా, కాషియా, పురునాదే, కురుడా, నువాగన్, సి బ్లాక్, కడక్ మోరా మరియు బి బ్లాక్ గ్రామాలలో సువార్త కోసం ప్రభువు తలుపులు తెరుచునట్లు. స్థానిక సువార్తికులైన జమ్మల్ మరియు రసిగాలను ప్రభువు శక్తివంతంగా ఉపయోగించుకోవడానికి. జోంగా మెడలోని కురుపు నుండి, మిల్లిని త్రియా కడుపులోని కణితి నుండి, మచు ముండా కాలు లోని కురుపుల నుండి, పార్వతి కోయిబి నిరంతర జ్వరం నుండి, జింగి తుంటి నొప్పి నుండి మరియు సుపిరా గగారాయ్ కొరకు.

## ప్రభువును ఎవరు మహిమపరుస్తారో వారిని ఆయన హెచ్చిస్తాడు

ఖల్వా ప్రాంతంలోని మేదరాని గ్రామానికి చెందిన సాగన్ షోలాంగి అనే విశ్వాసి ఇల్లు కట్టుకుని తన పిల్లలకు పెళ్లిళ్లు చేయడానికి చాలా కష్టపడుతున్నాడు. ప్రభువును అంగీకరించని అతని సోదరులు అతను అశక్తుడిగా ఉండటం చూసి సంతోషించారు. అయితే, దేవుడు సాగన్ ప్రార్థనలు విన్నాడు మరియు అతన్ని సమృద్ధిగా ఆశీర్వదించాడు. అతను విజయవంతంగా ఒక పెద్ద ఇంటిని నిర్మించి తన పిల్లలకు వివాహాలు ఏర్పాటు చేశాడు. దానికి ప్రతిస్పందనగా, అతని సోదరులు వివాహాలను ఆపడానికి ప్రయత్నించారు, కానీ దేవుని దయతో వివాహాలు సజావుగా జరిగాయి. దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ, సాగన్ తన ఇంట్లో రెండు రోజుల ఉపవాసం మరియు ప్రార్థనను పాటించి, ఒక మేకను కానుకగా అర్పించాడు. దేవునికే మహిమ!




***పుట్టిన రోజు***

ఐ. మైనీరాజ్, శ్రీమతి స్వర్ణలత సంజీబ్ ఆండ్రప్

## జిహ్లాంజక్సాని

### అబ్రహం & ఆలిస్ షీబా

రాము యొక్క కుమారుడు చెట్టు మీద నుండి పడినప్పుడు ప్రభువు అతనిని కాపాడారు. మన విశ్వాసుల ఇళ్ల పక్కన చెరువు నిర్మాణం జరగనుంది. విశ్వాసుల సహాయంతో కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మన విశ్వాసి డోగర్ దియు చేసిన ప్రార్థనలకు ప్రతిస్పందనగా, ప్రభువు చాలా మంది ప్రజల అనారోగ్యాలను స్వస్థపరిచాడు. ఇల్లిగడ గ్రామ చర్చి పెద్ద తన సొంత ఇల్లు నిర్మించుకుని అక్కడికి వెళ్లడానికి దేవుడు సహాయం చేశాడు. దేవుని దయతో సక్రాజర్పూర్ ప్రాంతంలో మిషన్ పని కొత్తగా ప్రారంభించబడింది.

కోక్సో, దుయిబానా మరియు సోనాబోషి గ్రామాలలో కొత్త ఆరాధన సమూహాలను స్థాపించడానికి తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించాలని. జైపూర్ మరియు బుక్రిబి ప్రాంతాలలో చర్చి పెద్దలు మరియు యువత శిక్షణా కార్యక్రమాలు సజావుగా జరగాలని. మన చర్చి పెద్ద సిరంబారికి సొరంగం బోరింగ్ పనులలో పని లభించాలని. సక్రదాపూర్ ప్రాంతంలో పరిచర్యలో ధూయా సొంబియా కుటుంబాన్ని ప్రభువు శక్తివంతంగా ఉపయోగించుకోవాలని. బుక్రిబి ప్రాంతంలో పరిచర్య చేయడానికి నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికులు దొరకాలని. రక్త వాంతి నుండి పార్వతి, కంటి వ్యాధి నుండి సలోని హెంబ్రోమ్‌ను, పిత్తాశయ వ్యాధి నుండి నంది హెంబ్రోమ్‌ను స్వస్థపరచాలని. పిల్లలు, యువత మరియు తల్లిదండ్రులు ప్రభువుకు విధేయులుగా ఉండి క్రీస్తు కోసం సాక్ష్యంగా జీవించాలని.

## అంగుల్

### శంకర్. పి & టి. జెలిన్

మా బాలికల హాస్టల్ విద్యార్థిని సునీత హెంబ్రోమ్, చదువు తర్వాత దేవుని దయతో జెపిఆర్ ఆసుపత్రిలో విజయవంతంగా ఉద్యోగం సంపాదించినందుకు. జైదంధ్పూర్, ఫ్రిమానీ మరియు మోహన్‌బోషి గ్రామాలలో స్థాపించబడిన కొత్త ఆరాధన సమూహాలు. బోంధా చరిచ్లో నిర్వహించిన కుటుంబ శిబిరంలో 32 కుటుంబాలు పాల్గొని దేవుని దయ ద్వారా ఆధ్యాత్మిక జీవితంలో ఎదగడం నేర్చుకున్నాయి. ప్రార్థనలకు ప్రతిస్పందనగా ఛాతీ నొప్పి నుండి సరోజిని హెంబ్రోమ్ మరియు కడుపు వ్యాధి నుండి బార్సా పాల్ముచి పొందిన స్వస్థత. సాతాను దాడికి గురైన 3 సంవత్సరాల శిశువు ప్రభువు నుండి విడుదల పొందాడు.

తల్సర్ బ్లాక్ మరియు పల్లహర బ్లాక్‌లో నివసిస్తున్న వేహా ప్రజా సమూహంలో సర్వే సక్రమంగా పూర్తి కావాలని. బోర్డు పరీక్షలు రాసిన మన విశ్వాసుల పిల్లలు మంచి మార్కులు సాధించాలని. తమ గ్రామంలో క్రైస్తవ విశ్వాసం కోసం జరిగిన హింసల కారణంగా విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన విశ్వాసులు ప్రభువు వైపు తిరిగి తమ విశ్వాసాన్ని తిరిగి పొందాలని. మన చర్చి పెద్దలు పికాస్ కోయ్‌బాయి, రాన్ సొంబియా, రూబా బిరులి, జితాన్, హెమ్రోమ్ మరియు చందిరా తిరియా మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని మరియు మిషన్ పనిలో శక్తివంతంగా ఉపయోగించబడాలని. గత 60 సంవత్సరాలుగా ఎన్‌టిపిసి భూమిలో నివసిస్తున్న 165 కుటుంబాలకు ప్రభుత్వం నోటీసు ఇచ్చింది, వీరిలో 9 విశ్వాసుల కుటుంబాలు. ప్రభువు వారికి న్యాయం మరియు దయ చూపించాలని ప్రార్థించండి.




**పుట్టిన రోజు**

శ్రీమతి శాంత వినయరాజ్, జహర్ సాయి పన్నా

## తెల్కోయ్

### సుకిన్లాల్ & జయరాణి

సోంబరి ముండా ఛాతీ నొప్పి నుండి పొందిన స్వస్థత. బొమ్మాబోసి మరియు పంగేర్సని గ్రామాలలో విజయవంతంగా కొనసాగుతున్న చర్చి నిర్మాణ పనులు. మన విశ్వాసులు, స్థానిక సువార్తికులు, చర్చి పెద్దలు అన్ని రకాల ప్రమాదాలు మరియు మతపరమైన హింసల నుండి ప్రభువు రక్షణను బట్టి.

జితన్ ముండా తాను అనుభవిస్తున్న నిరాశ నుండి స్వస్థత పొందాలని. అరుణ్ ముండా మరియు అరోమా ముండా మూర్ఛ నుండి స్వస్థత పొందాలని. నడవలేని గగరాయ్ కాళ్ళను ప్రభువు బలోపేతం చేయాలని. క్రైస్తవ పరిచర్యను వ్యతిరేకించే జయపూర్తి, తురా ముండా, బర్సా ముండా, సత్రు ముండా, బాను సిగన్, సుక్కదేవ్ కిసాన్ మరియు రామ కిసాన్ మన ప్రభువు ప్రేమకు హత్తుకుని పశ్చాత్తాపపడాలని. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న జంబి ముండా మరియు మణిగా ముండా పూర్తి స్వస్థత కోసం. వేహా మరియు జెవాంగ్ ప్రజా సమూహం మధ్య ప్రభువు ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని తెచ్చునట్లు.

## గుజరాత్

## ఆహ్వా

### విఘ్నేశ్వరన్ &ఏంజెలిన్ ఎం

దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందిన లహన్స్‌బాస్ గ్రామానికి చెందిన కౌసల్యకు, గత 18 సంవత్సరాలుగా అనారోగ్యంతో ఉన్న రవీంద్రకు నడవడానికి వీలు కల్పించినందుకు మరియు మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న సయ్యద్‌బాయికి దేవుని దయతో స్వస్థత లభించినందుకు. తులసీరాం కడుపులోని కణితిని శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు.

గొంతులో కణితితో బాధపడుతున్న ఆనంద్ మరియు కంటి శస్త్రచికిత్స తర్వాత తలనొప్పితో బాధపడుతున్న సంధుబాయి స్వస్థత కోసం. వనిత, సారా మరియు హేరా సాతాను బానిసత్వం నుండి విముక్తి కోసం. క్రీస్తును అంగీకరించిన పార్కంధియ గ్రామంలోని ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు గ్రామస్తులు కలిగించిన సమస్యలు తొలగిపోవునట్లు. తాను ప్రయాణించిన జీపు ప్రమాదానికి గురైనప్పుడు కాలికి గాయమైన విలాస్బాయి కోలుకోవాలని.

## విజయనగరం

### విజయ కుమార్ & సుశీల

తెలియని జ్వరం నుండి స్వస్థత పొందిన కాంథీబాయి. క్యాన్సర్ నుండి స్వస్థత పొందిన గంగు. కాంతాబెన్‌కు ప్రభువు ఒక మగబిడ్డను అనుగ్రహించారు. ప్రసన్న, సోనియా బాయి, జేవీబాయి మరియు రీనా చర్చికి రావడం ప్రారంభించారు.

చర్చికి కొత్తగా వచ్చిన వారందరూ విశ్వాసంలో ఎదగాలని మరియు చివరికి క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకునేలా నడిపించబడాలి. రాబోయే నెలలో ప్రణాళిక చేయబడిన అన్ని పరిచర్యలు ఫలవంతంగా ఉండాలని మరియు దేవుని మహిమ కోసం నిర్వహించబడాలని.




***పుట్టిన రోజు***

ఆర్. అరుల్ మోని, పి. త్యాగరాజన్,
ఎం. అరవిద్ కుమార్

## సూరత్

### మాధవ రాయ్ (రిటైర్డ్) & జెబతంగం

రైల్వే క్రాసింగ్ వద్ద వేచి ఉన్న నికెల్ కారును వేగంగా వచ్చిన లారీ ఢీకొన్నప్పుడు కారు ధ్వంసమైనప్పటికీ, ప్రభువు అతని ప్రాణాలను తీవ్ర గాయాల నుండి కాపాడాడు. దేవుని దయవల్ల విశ్వాసంతో చేసిన ప్రార్థనలకు ప్రతిస్పందనగా, ఉమేశ్వరి ప్రసవ సమయంలో కొన్ని క్లిష్టమైన క్షణాలలో కూడా సురక్షితంగా ప్రసవం జరిగింది. నడుచుకుంటూ రోడ్డుపై వెళ్తూ స్పృహ కోల్పోయిన మమతకు చికిత్స తర్వాత స్పృహలోకి తిరిగి వచ్చింది.

ఈ పెద్ద నగరమైన సూరత్‌లో, వారి తల్లిదండ్రుల అడుగుజాడలను అనుసరిస్తూ, వారి పెద్ద పిల్లలు కూడా చర్చి ఆరాధన సేవకు హాజరు కావడానికి ప్రాముఖ్యత ఇవ్వరు, బదులుగా పనికి వెళ్లాలని ఎంచుకుంటారు. వారికి ఆధ్యాత్మిక దాహం తీర్చబడునట్లు. స్త్రీ జననేంద్రియ సమస్యలతో బాధపడుతున్న పూజ, హెన్నా, కవిత మరియు విద్యా స్వస్థత పొందాలని. చాలా సంవత్సరాలుగా పిల్లల కోసం ప్రార్థిస్తున్న నిషా తన ప్రార్థనలకు సమాధానం పొందాలని.

## సెలంబ

### యువనేష్ టి & ఝాన్సీ రాణి

గతంలో మూసి ఉన్న లక్ష్మికేడ గ్రామ చర్చిని తెరచి శుభ్రం చేసి ఆరాధన సేవను నిర్వహించడానికి ప్రభువు సహాయం చేశారు. మిషన్ ఫీల్డ్‌లోని వివిధ గ్రామాల నుండి సుమారు 250 మంది మహిళలు ప్రాంతీయ స్థాయి మహిళా ప్రత్యేక సమావేశంలో పాల్గొని ఆశీర్వదించబడ్డారు. ఉద్యోగం లేకుండా ఇబ్బందిపడుతున్న మితల్ బాయికి, దేవుని సహాయంతో మంచి ఉద్యోగం లభించింది. ఆరోగ్య సమస్యల కారణంగా ఉద్యోగం కోసం కష్టపడిన ఈశ్వర్ బాయి చివరకు తగిన మంచి ఉద్యోగాన్ని పొందగలిగారు.

అన్ని అడ్డంకులను అధిగమించి, భయం లేకుండా యేసు తమ జీవితాలకు ప్రభువు అని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్న వ్యక్తుల కోసం. సావ్లల్ కడువపాక, సిక్కల్వాడ మరియు కడుమల్ గ్రామాలలో ప్రార్థన సమూహాలు ఏర్పడటానికి. చర్చి నిర్మాణానికి అనువైన భూమి కోసం మరియు సువాలి, ఉల్వా మరియు జర్కం గ్రామాలలో చర్చి నిర్మాణం కోసం స్థానిక అధికారుల నుండి అభ్యంతర రహిత ధృవీకరణ పత్రం పొందటానికి.




### పుట్టిన రోజు

డేవిడ్ నికోల్సన్, శ్రీమతి జెబ రోజ్ విజయన్, శ్రీమతి బిదు కాంతి శ్రీధర్ మోపిదేని, శ్రీమతి హత్నేకిం లెత్‌ఖోలున్ బైటె

## ధరంపూర్

### కుమరన్ జి & జెలిన్ జెయ ప్రాత

విషపూరిత పాము కాటు కారణంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న తేజస్, చర్చి సభ్యుడి ప్రార్థనల ఫలితంగా కోలుకున్నాడు. క్యాన్సర్‌తో పోరాడుతున్న అమృత్ బాయి తన ప్రాణాల కోసం తీవ్రంగా ప్రార్థించగా దాని వ్యాప్తి తీవ్రత ఇప్పుడు తగ్గింది. చాలా రాత్రులు నిద్రలేమితో బాధపడుతున్న జకృతి బెన్ ఇప్పుడు స్వస్థత పొంది మంచి నిద్రను పొందుతోంది.

చర్చి సభ్యులుగా మారిన వ్యక్తులు చివరి వరకు తమ నిబద్ధతలో దృఢంగా ఉండాలని. గుండె వాపు కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న 5 ఏళ్ల ప్యూష్ స్వస్థత పొందాలని. ఇన్ఫెక్షన్ కారణంగా మూత్ర విసర్జనలో ఇబ్బంది పడుతున్న విరాలిబాయి కోసం. రెండుసార్లు గర్భస్రావం జరిగి నిరాశతో, కుటుంబ సమస్యలతో పోరాడుతున్న జంగిబెన్ కోసం దైవిక ఓదార్పు కోసం. ఆమె సురక్షితంగా గర్భం దాల్చాలని ప్రార్థించండి. కాలేయ శస్త్రచికిత్స తర్వాత నొప్పితో బాధపడుతున్న లీనాబెన్ కొరకు.

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

తమ పాత పాపపు జీవితాన్ని త్యజించి, క్రీస్తును మరియు క్రీస్తులో నూతన జీవితాన్ని అంగీకరించిన వ్యక్తులను బట్టి. అనారోగ్యంతో బాధపడుతున్న ఉమర్‌గాంధ్, ఉపవాసం ఉండటం ద్వారా తన భార్య చేసిన ప్రార్థనలకు ప్రతిస్పందనగా స్వస్థతను పొందాడు. మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న కైసిబెన్ ప్రార్థన చేసినప్పుడు స్వస్థత పొందాడు మరియు రాళ్లు సహజంగానే బయటకు వచ్చాయి. స్త్రీ జననేంద్రియ సమస్యలతో బాధపడుతున్న సమీనా బెన్, తన కుటుంబం నుండి వచ్చిన అన్ని వ్యతిరేకతలను అధిగమించి, చర్చికి వచ్చి ప్రార్థన చేయడానికి ఉత్సాహంగా ఉంది, అద్భుతమైన స్వస్థతను పొందింది.

రీటా బెన్, సిల్లు బెన్ మరియు సిట్టల్ బెన్ దుష్టశక్తుల ఆక్రమణ నుండి విముక్తి పొందాలని. రుమ్లాబెన్ ఇంటిపై సాతాను బానిసత్వం ఉన్నందున, ఆమె కుటుంబ సభ్యులు చాలా మంది సాతాను దాడుల కారణంగా తరచుగా అనారోగ్యానికి గురవుతారు. యేసు నామంలో సాతాను శక్తి బంధించబడాలని ప్రార్థించండి. కడు పేదరికంలో పోరాడుతున్న విర్బారి గ్రామానికి చెందిన రీటా బెన్ ప్రార్థనల ద్వారా విముక్తి మరియు పరిష్కారం పొందాలని. రాబోయే స్త్రీలు, పిల్లలు మరియు యువత సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించడానికి.




ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు

బి. జెబర్సన్

## ఝులోద్

### కుమార్ పాల్ & అమృత

ప్రాంతీయ స్థాయి ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొన్న వారికి. జబల్పూర్‌కు చెందిన రాకేష్ తన జీవనం కోసం ఆటో కొనడానికి ప్రభువు సహాయం చేశాడు. కుంధి గ్రామానికి చెందిన ఆశాకు సురక్షితమైన ప్రసవం జరిగింది. కడియా చర్చిలో చర్చి పెద్దల శిక్షణ నిర్వహించబడింది మరియు ఈ రెండు రోజుల కార్యక్రమంలో చాలా మంది పెద్దలు పాల్గొన్నారు.

సిక్లి గ్రామంలో క్రైస్తవ పనిని వ్యతిరేకిస్తున్న సోమాబాయి మరియు కవిత హృదయాలు దేవుని ప్రేమతో తాకబడాలని. శరీరంలో ఒక వైపు స్ట్రోక్‌తో బాధపడుతున్న మదన్ బాయి స్వస్థత కోసం. రుణం చెల్లించకపోవడంతో మూసివేయబడిన నారన్ బాయి ఇల్లు తన రుణం తీర్చుకోవడానికి మరియు ప్రశాంతంగా జీవించడానికి ఒక మార్గాన్ని కనుగొనాలని ప్రార్థించండి.

# దాద్రా నగర్ హవేలి

## ఖాన్వెల్

### అరుల్ అసీర్ & సుగుణ ఎల్

మా మిషన్ ఫీల్డ్‌లోని అనేక గ్రామాల కోసం నిర్వహించిన ఉమ్మడి మహిళా సమావేశంలో దాదాపు 150 మంది మహిళలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. మదుగం గ్రామానికి చెందిన సుగాని మూత్రనాళంలో వాపు కారణంగా ఉపశమనం పొందలేకపోయాడు, అతని ప్రార్థనల కారణంగా స్వస్థత పొందాడు. గర్భాశయంలో కణితి ఉన్న నిదా బెన్ శస్త్రచికిత్స చేయించుకుని, బాగా కోలుకుంది.

నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న రమేష్ స్వస్థత కోసం. స్త్రీ జననేంద్రియ సమస్యతో బాధపడుతున్న 14 ఏళ్ల గీత స్వస్థత కోసం. నాడీ బలహీనత కారణంగా ఏ పని చేయలేకపోతున్న దేవబెన్ వైద్యం కోసం. మూలవ్యాధి నుండి మంజులా దేవికి మరియు అల్సర్ నుండి సంగీతకు వైద్యం కోసం.

## దేవా, మా రక్షకుడా!

ఎట్టపల్లి జిల్లాలోని పోలి పల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రగత్తె వైద్యుడు మంగుచోర్, యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు. ఒక రాత్రి, గ్రామస్తులు మరియు అతని బంధువులు అతనిని ఎదుర్కొని, ఆయన తమ బాధలకు కారణమని ఆరోపించారు. వారు అతనిని బెదిరిస్తూ, "నువ్వు ఇప్పుడు క్రీస్తును అంగీకరించినందున సంతోషంగా జీవిస్తున్నావు, కానీ మా కుటుంబం నీ మంత్రవిద్య వల్ల బాధపడుతోంది. నువ్వు ఈ గ్రామాన్ని వదిలి వెళ్ళాలి" అని అన్నారు. మంగుచోర్ సహాయం కోసం పోలీసులను ఆశ్రయించాడు, మరియు అధికారులు జోక్యం చేసుకుని, గ్రామస్తులను మరియు అతని బంధువులను ఇకపై ఏదైనా ఇబ్బంది జరిగితే చట్టపరమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఫలితంగా, మంగుచోర్ వ్యతిరేకత లేకుండా శాంతియుతంగా జీవించగలుగుతున్నాడు. హల్లెలూయా!




**పుట్టిన రోజు**

శ్రీమతి సూసన్ థామస్ మాథ్యూ, సౌ ఘునియా

# మహారాష్ట్ర

## బోరాడి

### ఓంప్రకాష్ & సప్న

కోడిడ చర్చిలో నిర్వహించిన వైద్య శిబిరానికి హాజరైన 189 మంది. కురత్‌పన్నీ, కోడిడ, ఉమెర్దా, కెనోరి, బోరాడి, సమరియా, సక్రిపాద మరియు పుడగివిహీర్ గ్రామాలలో ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించిన ఉపవాస ప్రార్థనలు. 73 మంది విశ్వాసుల శిబిరానికి, 103 మంది మహిళలు మహిళా శిబిరానికి హాజరై ప్రయోజనం పొందారు. ప్రణాళిక ప్రకారం యువత శిబిరం, పిల్లల శిబిరం, భజన్ మరియు రాత్రి సమావేశాలను నిర్వహించడానికి దేవుడు ఇచ్చిన కృపకు.

శరీరమంతా పుండ్లతో బాధపడుతున్న పర్సిపాడ గ్రామానికి చెందిన అనిష్ నయం కావాలని, రక్తహీనత నుండి సమీనా భాయ్ మరియు జోషా భాయ్‌కు స్వస్థత కొరకు. అకస్మాత్తుగా వినికిడి మరియు మాట కోల్పోయిన ప్రేమ్ మరియు అర్జున్ కొరకు. మూత్రపిండాల సమస్యలు ఉన్న ఆశిషా భాయ్ మరియు రామా భాయ్ లకు నయం కావాలని. దబాసియా గ్రామానికి చెందిన మీనా భాయ్ మరియు పుడకివీర్ గ్రామానికి చెందిన దీపక్ లకు మానసిక అనారోగ్యం నుండి, కెనరీ గ్రామానికి చెందిన రావ్‌సింగ్ భాయ్ లకు పక్షవాతం నుండి నయం కావాలని. జాక్‌షిష్ భాయ్ మరియు బైదాస్ లకు మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని.

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & రాజ్య లక్ష్మి

శైవాన్ గ్రామానికి చెందిన కక్కడ్ దేవల్ సింగ్గా ప్రాణాన్ని ఒక తీవ్రమైన ప్రమాదం నుండి ప్రభువు కాపాడాడు,ఆ ప్రమాదంలో అతని కాలు విరిగి పోయింది. చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికుల సమావేశాలు మంచిగా జరిగాయి. గత నెలలో రాత్రి సమావేశాలు, మహిళా శిబిరం, సండే స్కూల్ మరియు బైబిల్ తరగతులు ఎటువంటి అంతరాయం లేకుండా జరిగాయి.

రెండు కొత్త గ్రామాలలో జరిగే బహిరంగ పరిచర్య ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగాలని. కొత్త విశ్వాసులు వారి ఆధ్యాత్మిక జీవితంలో ఎదిగి సాక్షులుగా జీవించాలని. రాబోయే రోజుల్లో ప్రణాళిక ప్రకారం అన్ని సమావేశాలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగాలని.




***పుట్టిన రోజు***

బి. బెంజమిన్, ప్రదీప్ ముషహరి, శ్రీమతి జెబ జ్యోతి పాల్‌రాజ్, శ్రీమతి మధుకళ రామేశ్వర్ నిర్మల్, శ్రీమతి ఎమి బక్స్యా సుభాని

## ఎటపల్లి

### అరవింద్ వసావే & ఎజు అరవింద్

నీలేష్ నరోటి మరియు సూరజ్ కుమాను ప్రమాదం నుండి కాపాడినందుకు. అబంపల్లి గ్రామానికి చెందిన బేబీ భాయ్ రేణుకు తీవ్రమైన తలనొప్పి నుండి దేవుడు ఉపశమనం కలిగించాడు. కాలు విరిగి నడవలేని స్థితిలో ఉన్న మార్గల్ గ్రామానికి చెందిన మడివెట్టకు ప్రార్థన ద్వారా బాగా నడవడానికి మరియు ద్విచక్ర వాహనం నడపడానికి ప్రభువు కృప చూపారు. ట్రాక్టర్ ప్రమాదంలో చిక్కుకున్న ఉదేరా గ్రామానికి చెందిన జోయిడి వాడేను రక్షించినందుకు.

తెలియని వ్యాధితో బాధపడుతున్న కోలి గ్రామానికి చెందిన వైశాలి భాయ్‌ను దేవుడు స్వస్థపరచాలని. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న బండేవాహి గ్రామానికి చెందిన మకురు తలంటేకు మరియు ప్రమాదం కారణంగా నడవలేని స్థితిలో ఉన్న రాజేష్ వాడేకు దేవుడు ఉపశమనం ప్రసాదించాలని. రాబోయే ప్రాంతీయ మేళాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని. మద్యపానానికి బానిసలైన యువత విముక్తి పొందాలని. చర్చి ఆరాధనకు హాజరయ్యే కొత్త పరిచయస్తులు యేసుక్రీస్తును విశ్వసించి ఆయనను అంగీకరించాలని.

## అక్కల్కువా

### జగ్మోహన్ సింగ్ & స్వాతి శర్మ

ప్రార్థన ద్వారా రక్షణకు సుఖప్రసవం జరిగినందుకు. దేవుడు జబ్బర్ ఆమ్లి మరియు పునర్ వాసల్ ఆరాధన సమూహాలను పునరుద్ధరించాడు. రాజు దాదాను అనారోగ్యం నుండి దేవుడు స్వస్థపరిచాడు. నాలుగు గ్రామాల్లో రాత్రంతా ప్రార్థనలు జరిగాయి, 7 గ్రామాల్లో ఉపవాస ప్రార్థనలు జరిగాయి. ఏడు ప్రదేశాలలో మహిళలు గుమిగూడారు మరియు 11 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. అన్ని గ్రామాలలో చర్చి సేవలు ఎటువంటి ఆటంకాలు లేకుండా జరుగుతున్నాయి.

కాళ్ళలో నరాల సమస్యతో బాధపడుతున్న వాలంటీర్ ఉషాబెన్ స్వస్థత కొరకు. పాదంలోంచి రక్తం కారుతున్న ప్రతాప్ కొరకు. రోహిత్, పియూష్, ధీరజ్, ఉషా బెన్ మరియు ఇతరుల అవసరాలను మరియు వారి ఇంటి నిర్మాణ పనులకు అవసరాలను తీర్చునట్లు. క్రీస్తును ఒప్పుకోవడానికి విశ్వాసులు ఎదుర్కొంటున్న అడ్డంకులు తొలగిపోవాలని. ఆదివారం సండేస్కూల్‌ను నిర్వహించడానికి అంకితభావంతో ఉన్న ఉపాధ్యాయులను దేవుడు ఇవ్వాలని. స్థానిక సువార్తికులు సునీల్ భాయ్ మరియు ఉషా బెన్ లను దేవుడు శక్తివంతంగా ఉపయోగించుకోవాలని ప్రార్థిద్దాం.




**పుట్టిన రోజు**

శ్రీమతి కనకనేవం చెల్లదురై, ఇ. పాల్ అగస్టీన్, సి. శివకుమార్, ఐ. బెన్నిసన్ ఎబినేజర్, శ్రీమతి గాయత్రి జెబర్సన్

## సరస్మల్ హోం

### సుచిత్ర లిమ్మా

మహిళల సమావేశం 23 ప్రదేశాలలో నిర్వహించబడింది. హోం లోని పిల్లల కోసం విబిఎస్ నిర్వహించబడింది. పరిచర్య కోసం సిద్ధపడుతున్న 15 మంది విద్యార్థులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వబడింది.

గత 4 సంవత్సరాలుగా పిల్లల కోసం ఎదురు చూస్తున్న కమలి ప్రార్థనలకు ప్రభువు సమాధానం ఇవ్వాలని. తన విశ్వాసం నుండి వెనక్కి తగ్గి చర్చికి వెళ్లడం మానేసిన వినోద్ తిరిగి ప్రభువుతో సహవాసంలోకి రావాలని. దేవ్లీ బెన్ మూర్ఛ వ్యాధి నుండి స్వస్థత పొందాలని.

## పెయింట్

### అలెక్స్ ప్రభు & ప్రియాహెబ్జీ

క్రైస్తవ విశ్వాసానికి తీవ్ర వ్యతిరేకత ఉన్న గ్రామంలో మొదటిసారిగా జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడగా చాలా మంది చూసారు. కల్పన మూత్ర విసర్జన అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు, ఆమె ప్రార్థించింది మరియు ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. కవిసా జీవనోపాధికి ఆధారమైె పాలు పితికే గేదె ఒక రోజు అదృశ్యమైనప్పుడు, ఉపవాసం ఉండి ఆమె ప్రార్థించగా 4 రోజుల తర్వాత తప్పిపోయిన గేదెను కనుగొనడానికి ప్రభువు ఆమెకు సహాయం చేశాడు.

అకస్మాత్తుగా స్పృహ కోల్పోయే రాముబాయి వైద్యం పొందడానికి. శరీరంపై వచ్చిన పుండ్ల నుండి అలిషా స్వస్థత కొరకు. గర్భాశయంలో వాపు కారణంగా ఇబ్బంది పడుతున్న కుసుంబెన్ కోసం. శరీరమంతా పుండ్లు పగిలిపోవడం వల్ల మమత సరిగ్గా నిద్రపోలేక పోతున్న పరిస్థితి నుండి స్వస్థత కొరకు.

## మోల్గి

### రూబెన్ టుడు & రుక్మణి హెంబ్రోమ్

గత 5 సంవత్సరాలుగా ఊపిరి సరిగా తీసుకోలేని పరిస్థితితో బాధపడుతూ, అనేక చికిత్సలు చేయించుకున్న ప్రతిఫలం లేని పరిస్థితిలో ప్రార్థన కోసం చర్చికి వచ్చిన తర్వాత తుకిరిబాయి కోలుకున్నాడు. మట్టియాబారి మరియు మక్కుర్గంట్ గ్రామాలలో జరిగిన రాత్రి ఆధ్యాత్మిక సమావేశాలకు చాలా మంది క్రైస్తవేతరులు హాజరై సువార్తను విన్నారు. అటవీ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న రమేష్, అడవి ఎలుగుబంటితో జరిగిన దాడి నుండి అద్భుతంగా రక్షించబడ్డాడు.

సుబాన్ మరియు చంద్ర కుటుంబాలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. సువార్త పని కోసం సర్వే నిర్వహించిన పట్బారా, అసాలి, పదముండ్ మరియు మణివార గ్రామాలలో ఆరాధన సమూహాలను స్థాపించునట్లు.




***పుట్టిన రోజు***

ఎస్. అసిర్ థామస్ త్యాగరాజ్, శ్రీమతి జ్యోతిమణి

మనోజ్, శ్రీమతి ఇదిగినల మౌనిక గొడిసెల

## కప్రద

### బిదుష్‌కుమార్ నాయక్ & ప్రీతిబాల

విషపూరిత సర్పం నుండి మన విశ్వాసి రాండుబెన్‌కు దైవిక రక్షణను బట్టి. ప్రసవానంతర సమస్యల వల్ల ఆసుపత్రిలో చేరిన మంజుల మరియు ఆమె బిడ్డకు పూర్తి స్వస్థతను బట్టి. నడవలేని స్థితిలో ఉన్న యూస్బాయి ఇప్పుడు ప్రార్థనల ద్వారా నడవగలుగుతున్నారు. దిక్సాల్ గ్రామానికి చెందిన వందన నిరాశ నుండి విముక్తి పొందింది. ప్రార్థనల ద్వారా ఒక సంవత్సరం పాటు మంచం పట్టిన ముర్ంపట్టి గ్రామానికి చెందిన అజయ్ అనే యువకుడు ఇప్పుడు క్రమంగా నడవడం ప్రారంభించాడు. సంత్కున్ చర్చికి చెందిన దేవ్జీబాయి దేవుని దయతో మూడుసార్లు ప్రమాదాల నుండి అద్భుతమైన రక్షణ పొందారు.

ప్రమాదంలో తమ ఏకైక బిడ్డను కోల్పోయిన వడోలి చర్చి పెద్ద లక్ష్మణ్ మరియు హట్టి చర్చి పెద్ద సీతారాంలకు దైవిక ఓదార్పు కోసం. గర్భస్రావం అయిన సునీతకు దైవిక ఓదార్పు కోసం. ప్రేగులలో వాపుతో బాధపడుతున్న అరవింద్ కోసం, విహీర్వాడ గ్రామానికి చెందిన అజయ్ ఆరోగ్యం కొరకు, సోందర్వాడ గ్రామానికి చెందిన రాందాస్ అనారోగ్యం నుండి స్వస్థత కొరకు.

## కర్ణాటక

## ముందర్గి

### సామ్యూల్ బెబొర్తా

కొంతమంది వ్యక్తులు తమ పాత పాపపు జీవితాన్ని విడిచిపెట్టి క్రీస్తుయేసులో కొత్త జీవితాన్ని అంగీకరించారు. దేవుని కృప హావేరి జిల్లాలో సువార్తను ప్రకటించడానికి వీలు కల్పించింది. దుర్ముగి ప్రజా సమూహంలో సువార్తకు మంచి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. ఉద్యోగం కోసం చర్చిలో రత్న మరియు ప్రవీణ్ చేసిన హృదయపూర్వక ప్రార్థనలకు జవాబుగా మంచి ఉద్యోగాలను ప్రభువు అనుగ్రహించాడు. పంజుమా అజీ ప్రభుత్వ పథకం కింద ఒక ఇల్లు పొందుకోగలిగాడు.

సువార్త విన్న దుర్ముగి మరియు గుర్బార్ ప్రజా సమూహంలో గొప్ప ఉజ్జీవం రావడానికి మరియు వారి మధ్య ఒక ఆరాధన సమూహం స్థాపించబడటానికి. ఆదివారం సమిష్టిగా ప్రభువును ఆరాధించడం యొక్క ప్రాముఖ్యతను విశ్వాసులు అర్థం చేసుకోవడానికి మరియు ప్రభువుతో సహవాసం కలిగి ఉండటానికి. స్థానిక సువార్తికుడు సంతోష్‌పై మోపబడిన తప్పుడు కేసు న్యాయపరమైన ముగింపుకు రావడానికి మరియు అతనికి న్యాయం జరగడానికి. జీసస్ ఫిల్మ్ స్క్రీనింగ్‌లో ఉపయోగించిన పరికరాలు పాడవకుండునట్లు మరియు ఫిల్మ్ చూసే వారి హృదయాలను పరిశుద్ధాత్మ ఒప్పించడానికి.




## నిడగుండి

### మంజ్యా నాయక్ & రత్న

శంకర్ దేవుని మహిమ కోసం తన నర్సింగ్ కోర్సులో విజయవంతంగా ఉత్తీర్ణుడయ్యాడు. శరీరమంతా వుండ్ల వడిన నుబాష్ ప్రార్థించినప్పుడు స్వస్థత పొందాడు. పారుబాయి భూమి సమస్య చివరకు పరిష్కారమైంది. దేవుని కృప వల్ల జిల్లా స్థాయిలో నిర్వహించిన హర్డిల్స్ రేసులో అజ్జిత్ మొదటి స్థానంలో నిలిచాడు.

ముత్తాన, నంద, సంతోష్ మరియు ప్రేమలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. తల్లిదండ్రులకు అవిధేయుడైన కాశీరాం పశ్చాత్తాపపడాలని. పోలీసు నియామకాలకు అర్హత పరీక్ష రాసిన రాహుల్ విజయం సాధించాలని. లుకేమియాతో బాధపడుతున్న శిల్ప అనే చిన్న అమ్మాయికి తరచుగా రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి నుండి స్వస్థత కొరకు.

## షిగ్గావన్

### నరేంద్ర కుమార్

కొంతమంది వ్యక్తులు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. 35 ఏళ్ల రీటా వివాహం కోసం ఆమె తల్లిదండ్రుల ప్రార్థనను ఆలంకించిన ప్రభువు తగిన క్రైస్తవ జీవిత భాగస్వామిని అనుగ్రహించాడు. చిత్రకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయినప్పుడు, ఆమె ఉపవాసం ఉండి ప్రార్థన చేసి, రక్త పరీక్ష కోసం ఆసుపత్రికి వెళ్ళగా అద్భుతరీతిగా ఆమె పరీక్షలు ప్రతికూలంగా మారాయి. ప్రకాష్ మూర్ఛ వ్యాధి బారినపడి మూర్ఛపోయి ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు, దేవుని కృప అతన్ని తాకి స్వస్థపరిచింది మరియు అతను కోలుకున్నాడు.

మా మిషన్ ఫీల్డ్‌లో మా మొదటి విశ్వాసియైన గంగమ్మ పక్షవాతం నుండి పూర్తిగా కోలుకోవాలని. తీవ్రమైన బాల్య మధుమేహంతో బాధపడుతున్న 9 ఏళ్ల శ్రుతి కోసం మరియు వైద్యులు కూడా ఆమెకు చికిత్స చేయలేకపోవడం మరియు ఆమె చక్కెర స్థాయిలను తగ్గించడం సాధ్యంకానటువంటి పరిస్థితులల్లో ప్రభువు ఆ చిన్నారిని తాకి స్వస్థపరచాలని. మూర్ఛ నుండి గిరిజ, మూత్రపిండాల వ్యాధి నుండి మాల్యా, ఊపిరి తీసుకోవడంలో సమస్య నుండి సంతోష్ స్వస్థత కోసం.

## మన జీవముగల దేవుడు!

బోరెచోండ్ గ్రామానికి చెందిన నరేష్ వాన్సాయ్ అనే రైతు స్ట్రోక్ వచ్చి మంచం పట్టాడు. ఖరీదైన ఆచారాలు మరియు ఆసుపత్రి చికిత్స చేయించుకున్నప్పటికీ, అతని పరిస్థితి మరింత దిగజారింది. విశ్వాసుల సలహాను అనుసరించి, అతన్ని చర్చికి తీసుకువచ్చారు. విశ్వాసులు అతని కోసం తీవ్రంగా ప్రార్థించగా నరేష్ నోరు తెరిచాడు మరియు అతను ఆహారం తిన్నాడు. కాలక్రమేణా, అతను లేచి కూర్చోవడం ప్రారంభించాడు. అతని ఆరోగ్యం మెరుగుపడింది మరియు అతని కుటుంబం మరియు బంధువులందరూ క్రీస్తుపై విశ్వాసం ఉంచారు. హల్లెలూయా !




### *పుట్టిన రోజు*

శ్రీమతి షీబా జి. చంద్ర శ్రీనివాసన్,
శ్రీమతి సెల్వ మెరిన మనష్షే డానియేల్

# ఆంధ్రప్రదేశ్

## పలమనేరు

### పాల్ కుప్పుసామి & శైలా కె

బసవరాజకందరిక గ్రామంలో జరిగే ప్రార్థన సమావేశానికి చాలామంది వస్తున్నారు. ప్రమాదంలో గాయపడి మంచం పట్టిన గంగరాజ్ కుటుంబ సభ్యుల ప్రార్థనల ఫలితంగా ఇప్పుడు నడవగలుగుతున్నాడు. శరీరంలో అనేక వ్యాధులతో బాధపడుతున్న సుబ్రమణి క్రమం తప్పకుండా చర్చికి వచ్చి ప్రభువును ప్రార్థించేవాడు. అతని రక్త పరీక్ష సానుకూల ఫలితాలను ఇచ్చింది. 15 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య నిర్వహిస్తున్నారు మరియు చాలామంది వచ్చి ప్రార్థనలు చేయించుకుంటున్నారు.

వెంకటరమణ మరియు సరస్వతి కుటుంబం చర్చి ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరవుతున్నప్పటికీ, బహిరంగంగా విశ్వాస ఒప్పుకోలుకు సిద్ధపడుతునట్లు. కాలు విరిగిన కొత్త విశ్వాసి సుబ్రమణి త్వరగా కోలుకునేటట్లు. కడు పేదరికంలో ఉన్న కుమారి కుటుంబానికి ప్రభువు తన దయతో జీవనోపాధి మార్గాలు తెరవాలని. మద్యం మత్తులో తన కుటుంబ సభ్యులను శారీరకంగా హింసించే గంగాధర్ పశ్చాత్తాపం కోసం.

## సదుం

### అనిల్ మహలి & దిగుమర్తి ప్రశాంతి

మార్కా తన పాపపు జీవితాన్ని త్యజించినప్పుడు అతని శరీరంలోని దీర్ఘకాలికంగా ఉన్న బలహీనత క్రమంగా తగ్గడం ప్రారంభమైంది. అప్పుల్లో మునిగి పోయిన చంద్రమ్మ ప్రభువును ప్రార్థించినప్పుడు, ప్రభువు ఆమెపై దయ చూపి, ఆమె రుణాల ను మాఫీ చేయమని బ్యాంకుకు మార్గనిర్దేశం చేశాడు. రామాపురం చర్చి యొక్క కాంపౌండ్ వాల్ మరియు తలుపు నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. అవ్వాసియపా గ్రామంలో చర్చి పెద్దల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

పక్షవాతం బారిన పడి కదలలేని పరిస్థితిలో ఉన్న జానకిరాం కోసం. మద్యపానం, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలతో బాధపడుతున్న విశ్వాసుల కోసం. రాబోయే షెడ్యూల్ చేయబడిన శిక్షణా శిబిరాలు మరియు మహిళా సమావేశాలు మంచిగా జరుగునట్లు.




ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

ఎ. యేసుబాబు

## దామలచెరువు

### జాన్ డేవిడ్ రాజ్ (రిటైర్డ్) & ఎబినేజర్ జ్ఞానశేఖరి

విశ్వాసులైన ఏంజెల్ అశ్విని మరియు సుష్మితను ప్రమాదం నుండి అద్భుతంగా ప్రభువు రక్షించాడు. శేషపురం గ్రామానికి చెందిన కాంతమ్మ ప్రార్థన ద్వారా దురాత్మబారి నుండి విముక్తి పొందింది. చాలా కాలంగా పెళ్ళి కాని లావణ్య అనే వితంతువు ఏకైక కుమార్తె వివాహం జరిగింది. కొత్తూర్ గ్రామంలో పెప్సీకి తక్కువ బరువుతో జన్మించిన మగబిడ్డ కోసం మేము ప్రార్థించగా బరువు పెరగడానికి ప్రభువు సహాయం చేశారు.

మిట్టూరు గ్రామానికి చెందిన గణేష్ కు రెండు మెదడు శస్త్రచికిత్సలు జరిగాయి. దీని కారణంగా, అతని ఒక చేయి మరియు ఒక కాలు పక్షవాతానికి గురయ్యాయి, దేవుడు అతన్ని అద్భుతంగా స్వస్థపరచునట్లు. పూతలపట్టు గ్రామానికి చెందిన రహస్య విశ్వాసియైన ఎస్తేర్ లావణ్య తన కొడుకు మరియు కుమార్తెను విశ్వాసంలో పెంచుతోంది, రక్షింపబడని ఆమె భర్త జానకిరాం వల్ల కలిగే ఇబ్బందుల కొరకు మరియు అతని రక్షణ కొరకు.

# తమిళనాడు

## చెంగం

### కె.ఎస్. జాషువా

నరసపట్టి గ్రామ చర్చిలో ఆధ్యాత్మిక పునరుజ్జీవన సమావేశం జరిగింది. కురతువట్టి చర్చి పెద్దల కోసం సోల్ విన్నర్స్ శిక్షణ శిబిరం నిర్వహించబడింది. కందకపట్టి గ్రామంలో సువార్త ప్రకటించబడింది. తిరువన్నమలై ప్రాంతంలోని స్థానిక సువార్తికుల కోసం కుటుంబ సమావేశం నిర్వహించబడింది.

ప్రతి విశ్వాసి ఇంట్లో లెంటెన్ ప్రార్థన సమావేశాలు జరగాలని. ప్రతి చర్చిలో ఉపవాస ప్రార్థన సమావేశాలు జరగాలని.

## ఎలంపిళ్లై

### సెల్వకుమార్ & జయ హెలెన్ రోజ్

బైబిలు అధ్యయనం మరియు రాత్రి ప్రార్థనలు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరుగుతున్నాయి. ఎంబిబిఎస్ చదువుతున్న క్రిస్టినా మొదటి సంవత్సరం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించింది. కార్తీక్ ఒక నాణెం మింగినప్పుడు, అతని తల్లిదండ్రులు ప్రార్థన చేయగా ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణెం బయటకు వచ్చింది.

ఆదివారం ఆరాధనలకు క్రమం తప్పకుండా హాజరయ్యే నీల, అలగమ్మ మరియు మరియమ్మ సమస్యలను అధిగమించి ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి. చెడు నడవడికి గురైన అలగమ్మ కొడుకు కొరకు మరియు అతడు ఇంటికి తిరిగి రావడానికి. ఇస్సాక్ సరైన జీవిత భాగస్వామిని పొందడానికి. మోనిషా పిల్లలతో ఆశీర్వదించబడడానికి.

**402**
**మిషనరీ ఆల్బం**



# శంభూనాథ్ నాయక్ & రాజేశ్వరి ప్రధాన్ కుటుంబం

శ్రీ శంభూనాథ్ నాయక్ గారు ఒడిస్సా రాష్ట్ర అంగుల్ జిల్లా పదమకిట్టాల గ్రామంలో నివసించే శ్రీ సుబాల్ నాయక్ - శ్రీమతి దర్బని నాయక్ దంపతులకు పెద్ద కుమారునిగా జన్మించారు. ఈయనకు ఇద్దరు సహోదరులు, ఇద్దరు సహోదరిలు ఉన్నారు. శంభునాథ్ పెరిగి పెద్దవాడవుతున్న తరుణంలో, వీరి గ్రామంలో జరిగిన ఒక సువార్త పరిచర్య ద్వారా యేసుక్రీస్తు గురించి తెల ుసుకోవడమూ, ఆయన్ని తన సొంత రక్షకునిగా అంగీకరించడమూ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల నుండి, వారి గ్రామస్తుల నుండి ఆయనకు ఎన్నో ప్రతిఘటనలు ఎదురయ్యాయి. వారి తండ్రిగారైతే, నిన్ను ఇంటి నుండి, ఊరు నుండి వెలివేస్తాం అని కూడా హెచ్చరించారు. అయితే శంభునాథ్ గారి ఎడతెగని ప్రార్థనల కారణంగా ఆయన ఎదుర్కొన్న సవాళ్లు, ప్రతిఘటనలు మెల్లగా సద్దుమణిగాయి.

ఉన్నత విద్య లో దేవుని నడిపింపు కోసం శంభూనాథ్ ప్రార్థించినప్పుడు, తనను సేవించాలనే పిలుపుని దేవుడు ఆయనకు ఇచ్చారు. దానితో ఆయన బిలీవర్స్ చర్చ్ ఆఫ్ ఇండియా (బిసిఐ) వారి వద్ద 2 సంవత్సరాల బైబిలు శిక్షణ తీసుకుని, వారి వద్దనే కొన్ని సంవత్సరాలు పరిచర్య చేశారు. ఒడిస్సా రాష్ట్ర కటక్ లోని ఒక చిల్డ్రన్ హోం లో శంభునాథ్ గారు పని చేస్తున్న సమయంలో ఎఫ్ఎంపిబి కి చెందిన సహో. అనిల్ కుమార్ బిసోయి గారు అక్కడి చిన్నారులకు బైబిల్ తరగతులు నిర్వహించడానికి వచ్చేవారు. వారి ద్వారా ఎఫ్ఎంపిబి పరిచర్య గురించి తెలుసుకున్న శంభూనాథ్ గారు, తనని తాను సంపూర్ణకాల పరిచారకునిగా దైవ పరిచర్య కు సమర్పించుకున్నారు.

సహో. రాజేశ్వరి ప్రధాన్ గారు ఒడిస్సా రాష్ట్ర గజపతి జిల్లా సరంగో గ్రామంలో నివసించే రెవ. సరభూ ప్రధాన్ - శ్రీమతి రేణుక ప్రధాన్ దంపతులకు 1982 జూన్ 10వ తారీఖున జన్మించారు. రాజేశ్వరికి 6 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, దురదృష్టవశాత్తు ఆమె తండ్రి గారు ఒక రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. దానితో, ఆమె తల్లి గారు రాజేశ్వరిని, ఆమె సహోదరుడినీ చిల్డ్రన్ హోమ్ కు పంపి చదివించసాగారు. ఆ హోం లో ఉన్న సమయంలో రాజేశ్వరి ఎంతో ఒంటరితనాన్ని అనుభవిస్తూ తీవ్రమైన ఒత్తిడికి గురవుతూ వచ్చింది. అయితే ఆ సమయంలో విబిఎస్ కార్యక్రమంలో దేవుడు - "నిన్ను విడువను, నిన్ను ఎన్నడు ఎడబాయను" అని హెబ్రీ 13:5 వాక్యం ద్వారా ఆమెతో మాట్లాడారు. ఈ వాక్యంపై ఆధారపడుతూ ఆమె క్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. అలాగే, ఎంతో నిబద్ధతతో హోం లో పరిచర్య చేస్తున్న ఉపాధ్యాయుల సేవ కూడా క్రీస్తు పరిచర్య చేయడానికి ఆమెకు ప్రేరణగా నిలిచింది. పాఠశాల విద్య ముగిసిన తర్వాత ఆమె వేదాంత విద్య-యైన బిటిహెచ్ ని అభ్యసించడానికి బైబిల్ కళాశాలలో చేరారు.

సహో శంభునాథ్ - రాజేశ్వరి లను దేవుడు 2009 జూన్ 13 వ తారీఖున వివాహ బంధంతో జత చేశారు. దంపతులుగా వీరు 2009 జూన్ 16వ తారీఖున ఎఫ్ఎంపిబిలో చేరారు. సేలంలో ఉన్న బేతేలు బైబిల్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణానంతరం, గుజరాత్ రాష్ట్రంలో ఉన్న వసావా ప్రజా సమూహం మధ్య 6 నెలల పరిచర్యకై వీరిని పంపడం జరిగింది. 2011 నుండి ఉత్తర గుజరాత్ లోని దేడియాపద, మల్సోమోత్, వాగ్ నగర్, మన్సా వంటి పట్టణాలలో పరిచర్య చేశారు. ప్రస్తుతం శ్రిమలి, ప్రజాపతి, పర్మారా ప్రజా సమూహాల మధ్య దైవ పరిచర్య చేస్తున్నారు.

దేవుడు ఈ దంపతులను ముగ్గురు బిడ్డలతో ఆశీర్వదించారు. 2010 జూలై 26న జన్మించిన పెద్ద కుమార్తె జాయ్సా కత్సి-య ఇప్పుడు 9వ తరగతి చదువుతోంది. 2013 ఆగస్టు 12న జన్మించిన వీరి చిన్న కుమార్తె జెస్సీక ఇప్పుడు 6వ తరగతి చదువుతోంది. 2017 నవంబర్ 15న జన్మించిన వీరు కుమారుడు జాషువా సామ్ డెహ్రాడూన్ లో ఉన్న గ్రేస్ అకాడమీ నందు 4వ తరగతి చదువుతున్నాడు.

ఎంతో నిబద్ధతతో దైవ పరిచయం చేస్తున్న ఈ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.

## 403 మిషనరీ ఆల్బం



# బసుడియో మాల్టో & బాసంతి కుటుంబం

సహో బసుడియో మాల్టో గారు, జార్ఖండ్ రాష్ట్ర సాహిబ్‌గంజ్ జిల్లాలోని టోక్బస్కో పహార్ గ్రామంలో నివసించే (లేటు) శ్రీ ధర్మపహాడియా - (లేటు) శ్రీ దేవి పహాడి దంపతులకు 1987 ఏప్రిల్ 15వ తారీఖున పెద్ద కుమారునిగా జన్మించారు. వీరికి ఇద్దరు సహోదరిలు, ఒక సహోదరుడు కూడా ఉన్నారు.

బసుడియో గారి తండ్రిగారు, నిరక్షరాస్యుడైనప్పటికీ, వారి గ్రామంలో ఎంతో ప్రభావశీలియైన వ్యక్తి. ఆయన తన పిల్లలను విద్యావంతులుగా చేయాలనే ఉద్దేశ్యంతో తన పెద్ద కుమారుడిని జార్ఖండ్ రాష్ట్ర సాహిబ్ గంజ్ జిల్లాలోని బంఝిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల - హాస్టల్‌లో చేర్పించారు. ఆ గ్రామమంతటిలో పదవ తరగతి ఉత్తీర్ణుడైన మొట్టమొదటి వ్యక్తి, సహోదరుడు బసుడియో మాల్టో గారే. ఎఫ్ఎంపిబి వారి పరిచర్య ద్వారా బసుడియో గారు యేసుక్రీస్తుని తన సొంత రక్షకుని అంగీకరించారు. యాకోబు 2:26 ద్వారా దైవ పిలుపును అందుకుని మహారాష్ట్రలోని యావత్మాల్లో ఉన్న యావత్మాల్ కాలేజ్ ఫర్ లీడర్షిప్ నందు శిక్షణ పొందారు. ఆ శిక్షణా సమయంలో, 2 తిమోతి 4:12 ద్వారా దేవుడు తన పిలుపును స్థిరపరిచారు.

2000 సంవత్సరంలో, మాల్టో ప్రజా సమూహం మధ్య ఫిల్మ్ పరిచర్య చేస్తున్న ఇండియా క్యాంపస్ క్రూసేడ్ ఫర్ క్రైస్ట్ వారి పరిచర్యలో బసుడియో గారు చేరడం జరిగింది. ఆ తర్వాత ఆయన జార్ఖండ్‌లోని బర్వ్హా లో ఉన్న విటిసి-ఎఫ్ఎంపిబి నందు సాంకేతిక శిక్షణ తీసుకోవడం జరిగింది. ఆ తరువాత 2001 వ సంవత్సరంలో ఆయన అదే శిక్షణా కేంద్రంలో అధ్యాపకునిగా చేరడం జరిగింది. +2 పూర్తి చేసిన తర్వాత, రాంచీలో ఉన్న ప్రమోషనల్ కార్యాలయం నందు స్వచ్ఛంద పరిచారకులుగా చేరారు, ఆ తరువాత చెన్నైలో బిటిహెచ్ విద్యాభ్యాసం కై వెళ్లడం జరిగింది. 2008 లో, బిటిహెచ్ విద్యాభ్యాసానంతరం ఆయన జార్ఖండ్ రాష్ట్ర దుమ్కాలో ఉన్న ఎఫ్ఎంపిబి ప్రాంతీయ కార్యాలయంలో పరిచర్య చేశారు.

సహో బాసంతి మాల్టో గారు, జార్ఖండ్ రాష్ట్ర పకుర్ జిల్లా సిమాల్‌కుండి లో నివసించే శ్రీ మైఖేల్ మాల్టో - ( లేటు) శ్రీమతి సరోజినీ మాల్టో అనే క్రైస్తవ దంపతులకు పెద్ద కుమార్తెగా 1986 నవంబర్ 19న జన్మించారు. ఈమెకు ఒక చెల్లెలు కూడా ఉన్నారు. వీరి తాతగారు సిఎన్ఐ చర్చి కేటచిస్ట్ గా పరిచర్య చేసేవారు. క్రైస్తవ భయభక్తులతో నిండియున్న కుటుంబంలో జన్మించిన బసంతి గారు బీహార్ రాష్ట్ర జమాల్పూర్ లో నిర్వహించబడిన ఒక ప్రార్థనా కూడికలో యోహాను 3:16 ద్వారా యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. అప్పుడు ఆమె తన జీవితాన్ని క్రీస్తు పరిచర్యకు సమర్పించుకున్నప్పటికీ, బాలిక కావడంతో ఆ కుటుంబం వారు ఆమెను పరిచర్యకై పంపడానికి నిరాకరించారు. ఆ తరువాత ఆమె ప్రభుత్వ అధ్యాపక శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసి, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా చేరడం జరిగింది.

2009 మే 21వ తారీఖున దేవుడు, బసుడియో మాల్టో- బసంతి మాల్టో గార్లను వివాహ బంధంలో జతపరిచారు. దంపతులుగా సంపూర్ణకాల పరిచర్యకై తీర్మానించుకున్న వీరు, 2009 జూన్ 16వ తారీఖున మిషనరీ దంపతులుగా ఎఫ్ఎంపిలో తమ పరిచర్యను ముందుకు కొనసాగించారు. దానితో వీరిని మిషనరీ శిక్షణకై ఉత్తర్‌ప్రదేశ్ లో ఉన్న ఝూన్సీకి పంపడం జరిగింది. 2010 డిసెంబర్ 1వ తారీఖున వీరు పథనిర్దేశక మిషనరీలుగా ఒడిస్సా రాష్ట్ర కియోంజర్ జిల్లాలోని అంగుల్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించే జువాంగ్ ప్రజా సమూహం మధ్య తమ పరిచర్యను ప్రారంభించారు. 2022 జూన్ 16 నుండి ఇప్పటి వరకు వీరు, జార్ఖండ్ రాష్ట్రంలోని జగన్నాధపూర్ మిషన్ ఫీల్డ్‌లో నివసించే హో ప్రజా సమూహం మధ్య దైవ పరిచర్య చేస్తున్నారు.

2012 జనవరి 23 వ తారీఖున, దేవుడు వీరిని బ్లెస్సన్ మాల్టో అనే కుమారునితో ఆశీర్వదించారు. ఇప్పుడు ఆ బాబు, ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో ఉన్న గ్రేస్ అకాడమీ నందు 6వ తరగతి చదువుతున్నాడు.

ఎంతో నిబద్ధత పరిచర్య చేస్తున్న ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుంటూ ఉండగలరు.

Go into all the world and preach the gospel to all creation

## friends missionary prayer band

*To Tend the Olive Shoots - The Second Generation Believers*

# Wanted

## TEACHERS, MEDICAL PROFESSIONALS

# WE ARE HIRING

### PASSIONATE AND QUALIFIED

Teachers / Nurses / X-Ray Technicians
Pharmacist / Anesthesiologist / Pediatrician

### SCHOOL AT JHARKHAND (PANDENI):

Mathematics / Science / History / PET

### SCHOOL AT GUJARAT (JHAWDA):

Mathematics / Physics / Biology / Chemistry

### HOSPITAL AT JHARKHAND:

Nurses / X-ray Technician / Pharmacist

## WHY JOIN US?

- It is an opportunity to serve our Lord through your profession for a few years in your life time.
- This is an investment for the Lord's Kingdom's sake in the life of young believers.
- An opportunity to transform a community by giving them good Education or Medical service.

## WHO CAN APPLY

- Candidates with good communication skills in English.
- A person with the good knowledge of the subject can apply
- Candidates with a Missionary heart who are willing to stay on campus

*Join our Team as we are involved in shaping the future of the children from the marginalized society!*
*If you have a heart for souls and a commitment to shaping a community apply today!*

**Send your resume To the HRD: hrd@fmpb.org**

FOR FURTHER CONTACT: FMPB, 29, HIGH SCHOOL ROAD, AMBATTUR, CHENNAI - 53. PH.: 044 26570404 / 26573353




***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***